


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 17 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 355
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, అశ్వయుజ మాసం బహుళ పక్షం ఏకాదశి మ.1.08 వరకు, మఖ సా.4.42 వరకు, వర్జ్యం ఉ.6.13 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.04 వరకు తిరిగి మ.12.14 నుంచి 1.01 వరకు

## స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్

ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, యువత ఎంతో చైతన్యవంతులు. ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది.

# లక్ష్యం సాకారం

- గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది
- ఆత్మనిర్భర్ భారత్‌కు సరికొత్త శక్తిగా ఏపీ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
- నారా లోకేష్ సారధ్యంలో పండుగలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం
- కర్నూలులో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ
- ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని

వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రొత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్ధకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ యువత ఎంతో చైతన్య కలిగిన వారని... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో వెళ్తోందని... కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు.






6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ముగ్గురు పిల్లలున్నా
# పోటీకి అర్హులే

- రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం
- వానా కాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలి

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే.. పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించి చట్టాన్ని మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.




7 లో

## సుప్రీంలో తెలంగాణ సర్కార్‌కు
# బిగ్ షాక్



2 లో

- ఇప్పటికే జీవో నెంబర్ 9పై స్టే విధించిన హైకోర్టు
- ఎత్తేయాలని స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు
- అంగీకరించని అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం
- హైకోర్టు విచారణపై ప్రభావం చూపుతుందన్నసుప్రీం కోర్టు

## జ్ఞానం, వినయంతోనే సమాజ
# సేవకులుగా మారాలి

పియు స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




2 లో

యూనివర్సిటీలో సంపాదించిన జ్ఞానం, ధైర్యం, వినయం, అంకితభావంతో ప్రపంచంలోకి అడుగుపెట్టాలి, తద్వార సమాజ సేవకులుగా మారాలని రాష్ట్ర గవర్నర్, పాలమూరు యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ కోరారు. గ్రాడ్యుయేటర్లను సమాజం గొప్ప అంచనాలతో చూస్తుందని, మీరు మానవాళికి సేవ చేయడానికి మీరు ఎంచుకున్న రంగాలలో రాణించాలని ఆయన కోరారు. గురువారం ఆయన పాలమూరు యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

## అంతా ఇంతే!




మీ ఆనందం వెనక ఈయన ఉన్నారేమో సార్ !

## లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు




5 లో

- 340 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 105 పాయింట్ల లాభంతో 25,400 దాటిన నిఫ్టీ
- దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి రూ. 4,650 కోట్ల భారీ కొనుగోళ్లు
- భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందంపై సానుకూల సంకేతాలు

## బీసీ రిజర్వేషన్ల అంశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
# అనుకూలంగా మారాలి

- ఇప్పుడు కాకుంటే..ఇంకెప్పుడు
- దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7దశాబ్దాలు గడిచినా..వాటా ఇవ్వరా..?
- బడుగు, బలహీన వర్గాలపై ఎందుకింత కక్ష
- 18న జరిగే బంద్‌తో రాష్ట్రాన్ని స్తంభింపజేస్తాం
- రాష్ట్ర బంద్ ద్వారా గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీల సెగ పుట్టిస్తాం
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ అధ్యక్షతన జరిగిన కారు ర్యాలీలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య
- బీసీ భవన్ నుండి గన్ పార్క్ వరకు భారీ కార్ల ర్యాలీ



2 లో

బీసీ రిజర్వేషన్లు అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా మారాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కోరారు. ఈ వ్యవస్థలు బీసీలకు అనుకూలంగా మారాలని వారిపై ఒత్తిడి తీసుకురావడానికి ఒక పెద్ద ప్రజా ఉద్యమాన్ని అక్టోబర్ 18 న తీసుకురావడం జరిగిందని తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్
# జెండా ఎగరాలి

- బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం
- కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి చేసింది ఏమీలేదు
- ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టడం ఖాయం
- ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నాం
- హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగరాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపుచ్చారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## విపక్ష కూటమిలో సీట్ల
# పంచాయితీ



6 లో

- లాలూకు రాహుల్ గాంధీ ఫోన్!
- సర్దుబాటుపై కొనసాగుతున్న ప్రతిష్టంభన
- కాంగ్రెస్‌కు దాదాపు 50 సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ సిద్ధం
- అయితే తమకు 60 స్థానాలు ఇవ్వాల్సిందేనంటున్న హస్తం నేతలు



"మోసం ఉన్న కాలంలో,
నిజం చెప్పడం ఒక
విప్లవాత్మక చర్య."
- జార్జ్ ఆర్వెల్



"హృదయ సున్నితత్వానికి
సమానమైన ఆకర్షణ
లేదు."
- జేన్ ఆస్టెన్



"తోటి మనిషి కంటే ఉన్నతంగా
ఉండటంలో గొప్పతనం ఏదీ లేదుబీ
నిజమైన గొప్పతనం మీ పూర్వ
స్వభావానికి ఉన్నతంగా ఉండటం."
- ఎర్నెస్ట్ హెమింగ్‌వే

# సుప్రీంలో తెలంగాణ సర్కార్‌కు బిగ్ షాక్

● ఇప్పటికే జీవో నెంబర్ 9పై స్టే విధించిన హైకోర్టు ● ఎత్తేయాలని స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు
● అంగీకరించని అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ● హైకోర్టు విచారణపై ప్రభావం చూపుతుందన్న సుప్రీం కోర్టు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీ రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ షాక్ తగిలింది. జీవో నెంబర్ 9పై హైకోర్టు విధించిన స్టేను ఎత్తేయాలని దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు నిరాకరించింది. గురువారం వాడి వేడి వాదనల అనంతరం.. తమ తీర్పుతో హైకోర్టు విచారణపై ప్రభావం పడొచ్చుని, ఈ దశలో పిటిషన్‌ను స్వీకరించబోమని చెబుతూ ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలే చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 9ని జారీ చేసింది. అయితే తెలంగాణ హైకోర్టు ఆ జీవోపై స్టే విధిస్తూ.. విచారణ ఆరు వారాలకు వాయిదా వేసింది. ఈలోపు రిజర్వేషన్ల పరిమితి మీరకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సూచించింది కూడా. అయితే.. 42 శాతం బీసీ రిజర్వేషన్లను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్‌ను.. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఇవాళ పరిశీలించింది. ఇరువైపులా వాదనలు విన్న తర్వాత.. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలంది. కావాలనుకుంటే ప్రభుత్వం పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. హైకోర్టులో విచారణ యధాతథంగా కొనసాగుతుందని.. అక్కడే తేల్చుకుని రావాలని పిటిషనర్ తరపు లాయర్‌కు స్పష్టం చేసింది.

**వాదనలు ఇలా..**

తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. తెలంగాణ బీసీ బిల్లులకు రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం ఇవ్వలేదు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాయి. శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించాం. డేటా బేస్ ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించుకోవచ్చని ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాం. గవర్నర్ బిల్లు పెండింగ్లో పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఏకాభిప్రాయంతో ఆమోదించిన బిల్లును పెండింగ్ లో పెట్టారు. బిల్లును ఛాలెంజ్ చేయకుండా బిల్లు ద్వారా విడుదల చేసిన జీవోను సవాల్ చేశారు. రిజర్వేషన్లను పెంచుకునే సౌలభ్యం ఇందిరా సహాని జడ్జిమెంట్ లో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు విధించిన ట్రిపుల్ టెస్ట్ కండిషన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది డెడికేటెడ్ కమిషన్ ద్వారా సర్వే జరిపి ఎంపరికల్ డేటా సేకరించింది. కమిషన్ సిఫారసు ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించాం. బీసీ జనాభా డేటా ఆధారంగానే బీసీల రిజర్వేషన్లు పెంచాము. ఇంటింటికి తిరిగి సామాజిక ఆర్థిక కుల సర్వే నిర్వహించాం. సమగ్రంగా , సాంకేతికంగా సర్వే జరిపాం. అన్ని వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరిపాం. ఇండియాలో ఎక్కడ లేని విధంగా ఈ సర్వే నిర్వహించాం. దీనిపైన స్టే ఎలా విధిస్తారు ?. హైకోర్టు మధ్యంతర తీర్పులో ఎలాంటి సహేతుక కారణాలు లేవు. వెంపరికల్ డేటా ద్వారా ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గౌలి కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. బెంచ్ జోక్యం చేసుకుని.. ఎస్టీ ప్రాంతాలలోనే రిజర్వేషన్ల పెంపుకు మినహాయింపులు ఉన్నాయి కదా ? అని ప్రశ్నించింది. ప్రతివాది మాధవరెడ్డి తరపు లాయర్ వాదనలు వినిపిస్తూ.. రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండకూడదని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో స్పష్టం చేసింది. షెడ్యూల్డ్ ఏరియా ,గిరిజన ప్రాంతాలలో మాత్రమే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుమతి ఉంది. జనరల్ ఏరియాలలో రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచడానికి వీలులేదు. తెలంగాణలో అలాంటి షెడ్యూల్ ఏరియాలు లేవు. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెల్లడించింది. మహారాష్ట్ర ,మధ్యప్రదేశ్ లో కూడా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల పెంపును తిరస్కరించింది. 50 శాతానికి మించకుండా ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు సూచించింది. ట్రిపుల్ టెస్ట్ లో కూడా 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండదు అని అన్నారు.

## మీడియా ముందుకెళ్లొద్దు

కొండా సురేఖకు మీనాక్షి ఫోన్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో సమసిపోయేట్లు చూద్దామని ఆమె చెప్పినట్లు సమాచారం.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

● బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం ● కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి చేసింది ఏమీలేదు
● ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టడం ఖాయం ● ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నాం
● హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగరాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపుచ్చారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగరాలి. నవీన్ యాదవ్ ను గెలిపించాలి.. జూబ్లీహిల్స్ ప్రజల అభివృద్ధికే పట్టం కడతారు.
ప్రజాపాలన ప్రభుత్వంలో సంక్షేమ అభివృద్ధి ముందుకు తీసుకుపోతున్నాం. నూతన రేషన్ కార్డులు ఇస్తున్నాం..సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేస్తున్నాం. బూత్ ఇన్చార్జి లు ప్రతి ఇంటింటికీ వెళ్ళి ఓటరును ప్రత్యక్షంగా కలవాలి..ప్రభుత్వ పథకాలను వివరించాలి. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు.. కాంగ్రెస్ ను గెలిపించారు.. జూబ్లీహిల్స్ లో కూడా అభివృద్ధి కి ప్రజలు గెలిపిస్తారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి జరుగుతుంది. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ గెలుస్తుంది అని మాట్లాడాలి. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే..మీరు రాష్ట్ర స్థాయి , దేశ స్థాయి నాయకులు అయిన మన బూత్ లో మెజారిటీ ముఖ్యం.. రహ్మత్ నగర్ లో ఉన్న 84 బూత్ లలో అత్యధిక మెజార్టీ రావాలి. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించాలి. పదేళ్ల లో ఏం చేశారని అడుగుతున్నా. ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు. కిషన్ రెడీ చేసిన అభివృద్ధి ఏంటి. సీఎం రేవంత్,క్యాబినేట్ మొత్తం నవీన్ యాదవ్ వెంట ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక మాదిరి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలిచి తీరుతాం. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ గెలుస్తుందని ప్రచారం చేయాలి..
జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అంశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
# అనుకూలంగా మారాలి

● ఇప్పుడు కాకుంటే..ఇంకెప్పుడు ● దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7దశాబ్దాలు గడిచినా..వాటా ఇవ్వరా..? ● బడుగు, బలహీన వర్గాలపై ఎందుకింత కక్ష ● ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు బీసీలు అడ్డుకున్నారా? ● 18న జరిగే బంద్‌తో రాష్ట్రాన్ని స్తంభింపజేస్తాం ● రాష్ట్ర బంద్ ద్వారా గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీల సెగ పుట్టిస్తాం ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ అధ్యక్షతన జరిగిన కారు ర్యాలీలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య ● బీసీ భవన్ నుండి గన్ పార్క్ వరకు భారీ కార్ల ర్యాలీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ రిజర్వేషన్లు అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా మారాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కోరారు. ఈ వ్యవస్థలు బీసీలకు అనుకూలంగా మారాలని వారిపై ఒత్తిడి తీసుకురావడానికి ఒక పెద్ద ప్రజా ఉద్యమాన్ని అక్టోబర్ 18 న తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ బంద్ కు సబ్బండ వర్గాల నుండి మద్దతు లభిస్తున్నందున విద్యాసంస్థలు పాఠశాలలు కార్పొరేట్ కంపెనీస్ ప్రతి ఒక్కటి సహకరించాలని కోరారు. లేనిపక్షంలో బలవంతంగా బంధు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పై తలపెట్టిన బంద్ కు మద్దతుగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం విద్యానగర్ బీసీ భవన్ నుండి గన్ పార్క్ వరకు భారీ ఎత్తున కార్ల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు అన్ని పార్టీలు ఒకే అంటున్న.. కోర్టులో కేసుల ద్వారా మళ్లీ మొదటికి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధికంగా ఉన్న బీసీ జనాభా అభివృద్ధి చెందాలంటే రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని చెప్పారు. ఇప్పటికే బీసీ విద్యార్థుల పట్ల స్కాలర్ షిప్ లు,లోన్ ల విషయంలో బీసీలను చిన్నచూపు చూడడం జరుగుతుందన్నారు. దీనివలన బీసీలకు సరైన గుర్తింపు రావాలంటే పెద్ద ఎత్తున పోరాటం చేయకపోతే అది సాధ్యం కాదని తెలిపారు.అక్టోబర్ 18న తలపెట్టిన బంద్ రోజున స్కూల్ కాలేజీ, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించి చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా ఈ బంద్ ఉండాలని కోరారు.అన్ని రాజకీయ పార్టీలు ఈ బంద్‌కు మద్దతు తెలిపాయని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలనిపించింది పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవ్వల భరత్ కుమార్, గుజ్జా సత్యం టి రాజ్ కుమార్ రాజు నేత నీల వెంకటేష్ రాజేందర్ అనంతయ్య చెరుకు మణికంఠ ఆశిష్ రాందేవ్ నిఖిల్ అనురాధ పద్మ శివకుమార్ గౌడ్ నరేష్ శివ లీల తదితరులు పాల్గొన్నారు.

# నిన్న మల్లోజుల, నేడు ఆశన్న

● ఆపరేషన్ కగార్ చేపట్టిన కేంద్ర ప్రభుత్వం
● భద్రతా దళాల నిరంతర ఎన్‌కౌంటర్‌లు
● అడవి నుంచి జనం బాట పడుతున్న మావోయిస్టులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో యాభై ఏళ్ల చరిత్ర ఉన్న మావోయిస్టు పార్టీ కేడర్ కకావికలం అవుతోంది. భద్రతా దళాల నిరంతర ఎన్‌కౌంటర్‌లతో మావోయిస్టు పార్టీ కీలక నేతలు ఒక్కొక్కరుగా లొంగిపోతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు ఉరఫ్ అభయ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట సరెండర్ అయ్యారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అగ్రనేత ఆశన్న అలియాస్ తక్కళ్లపల్లి వాసుదేవరావు ఛత్తీస్?గఢ్ కాంకేర్ జిల్లా పోలీసుల ముందు లొంగిపోయారు. దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న జనజీవన స్రవంతిలో కలిశారు. ఆశన్నతో పాటు 130 లొంగిపోయారు. తన 130 మంది సహచరులతో కలిసి భైరామ్‌గఢ్ (బీజాపూర్ జిల్లా)లో ఈరోజు సరెండర్ అయ్యారు. మాడ్ డివిజన్ బృందం మొత్తం ఇంద్రావతి నది అవతల నుండి 70కి పైగా ఆయుధాలతో భైరామ్‌గఢ్‌కు చేరుకున్నారు. మావోయిస్టులు శాంతి చర్చల కోసం ఆరు నెలల పాటు ఎదురు చూశారు. మావోయిస్టులు వ్యతిరేక ఆపరేషన్‌ను నిలిపివేయాలని ఆశన్న ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆశన్నతో పాటు 130 మంది మావోయిస్టులను బీజాపూర్ పోలీసులు బస్సులోతరలించారు. నక్సలైట్లందరూ తమ ఆయుధాలను అప్పగించి సరెండర్ అయ్యారు. తెలంగాణ పోలీసుల ఎదుట మరో మావోయిస్టు నేత బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. సికాస కార్యదర్శిగా కొనసాగిన ప్రభాత్.. తీవ్రమైన అనారోగ్యంతో లొంగిపోయారు. 2027 వరకు మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆయుధాలు వదిలపెట్టాల్సిందేనని, లేదంటే ఎవరినీ వదలమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు హెచ్చరించారు. చెప్పినట్టుగానే భద్రతా దళాలు భారీగా కూంబింగ్‌లు నిర్వహిస్తోంది. వరుస పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు ఆయుధాలు వదిలి ఒక్కొక్కరుగా లొంగిపోతున్నారు. అగ్ర నేతలు కూడా సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానం ముగించి.. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో ఎలాంటి విభేదాలు లేవు

● మాజీ ఓఎస్డీ సుమంత్ విషయం నాకేమీ తెలియదు ● కొండా మురళి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ విషయం తనకేమీ తెలియదని ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. తన కుమార్తె సుస్మిత హైదరాబాద్‌లో ఏం మాట్లాడిందో తెలియదన్నారు. స్మార్ట్ ఫోన్ చూడటం తనకు రాదని చెప్పారు. సిమెంట్ కంపెనీ యాజమాన్యాలను సుమంత్ బెదిరించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఓఎస్డీ బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్దకు సుమంత్ కోసం పోలీసులు రావడం.. మంత్రి కుమార్తె సుస్మిత అడ్డుకోవడం తదితర పరిణామాల నేపథ్యంలో హనుమకొండలో కొండా మురళి మీడియాతో మాట్లాడారు. "నా కుమార్తె, అల్లుడు లండన్‌లో ఉన్నారు.. అక్కడ వ్యాపారం చేస్తున్నారు. నా బిడ్డకు పదవి ఏమీ లేదు.. ఆమె ఏ పార్టీలోనూ లేదు. మంత్రి ఛాంబర్‌కు ఇప్పటివరకు నేను వెళ్లలేదు. భద్రతా కారణాల వల్ల వేర్వేరు కార్లలో నేను, సురేఖ వెళ్తాం. సీఎం రేవంత్‌రెడ్డి నాకు ఎమ్మెల్సీ ఇస్తామన్నారు.. ఇస్తారు. ఆయన సీఎం కావాలని కోరుకున్న వారిలో నేనూ ఒకడిని. సీఎం, మంత్రి పొంగులేటి మా ఇంటికి వచ్చారు.. నన్నెందుకు టార్గెట్ చేస్తారు?" అని కొండా మురళి వ్యాఖ్యానించారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్ల చోరీ పిటిషన్

## హైకోర్టులో ముగిసిన విచారణ





తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ ముగించింది. పిటిషనర్లు చేసిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాది చెప్పినందున ప్రత్యేకంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.
పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని.. ఇలా 1942కు పైగా ఓట్లను గుర్తించినట్లు కోర్టుకు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి సంబంధంలేని 12వేలకు పైగా ఓట్లు జాబితాలో ఉన్నాయన్నారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఎన్నికల కమిషన్ తరఫున దేశాయ్ అవినాశ్ రెడ్డి వాదనలు వినిపించారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని, 365 రోజుల పాటు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ జరుగుతూనే ఉంటుందని వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాను ఈ ఏడాది జులైలో ప్రచురించి అభ్యంతరాలు కోరామని ఆయన కోర్టుకు తెలిపారు. అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పిటిషనర్లు అత్యవసర పిటిషన్ దాఖలు చేశారని, ఎన్నికల కమిషన్ అభ్యంతరాలను పరిశీలిస్తున్న సందర్భంలోనూ దాఖలు చేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని వాదించారు. ఈ నెల 21వ తేదీ వరకు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తామని... ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారిని వివరణ కూడా అడిగినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు పూర్తైన తర్వాత పిటీషన్లపై విచారణ ముగించినట్లు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషనర్ల ఫిర్యాదులను పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ పేర్కొన్నందున ప్రత్యేక ఆదేశాలివ్వాల్సిన అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది.

# మీరు బహిరంగ చర్చకు సిద్ధమా..?

● బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనపై విమర్శలు ● "మేము బహిరంగ చర్చకు సిద్ధం" ● కొప్పుల ఈశ్వర్‌పై విమర్శలు ● కాంగ్రెస్‌లో ఐక్యత ఉందని స్పష్టం ● మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ధర్మపురి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, "మా ప్రభుత్వం రెండేళ్లు కూడా పూర్తవ్వకముందే బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా తమ వాగ్దానాలను అమలు చేయలేదు. 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారు. ఇప్పుడు మా ప్రభుత్వంపై బోగస్ ఆరోపణలు చేయడం తప్ప మరేం చేయడం లేదు" అని అన్నారు.
మేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాం.. మీరు నిజంగా ప్రజల కోసం పనిచేస్తే రండి, ప్రజల ముందే చర్చిద్దాం అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. తనపై విమర్శలు చేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ.. నాకు మంత్రి పదవి వచ్చి మూడు నెలలు మాత్రమే అయ్యింది. అప్పుడే నా మీద విమర్శలు చేస్తున్నారు. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో ప్రజలకే తెలుసు అని తీవ్రంగా విమర్శించారు.
అంతేకాకుండా.. 100 ఏళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌లో చిన్న చిన్న అభిప్రాయ భేదాలు సహజమే. కానీ మేమంతా ఒకటే కుటుంబం. మాకు మా కార్యకర్తలు, ప్రజలే దేవుళు ం వాళ్ల వల్లే మేము ఇక్కడ ఉన్నాం అని పేర్కొన్నారు. అలాగే, "గతంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కేసీఆర్ చేయి పట్టి వేరే చోట కూర్చోమన్నది మరచిపోయారా?" అంటూ హాస్యంగా గుర్తు చేశారు.

# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ - 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ పొడిగించింది. తాజా ప్రకటన ప్రకారం, 2025 అక్టోబర్ 18 వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు, అలాగే పరీక్ష ఫీజును కూడా చెల్లించవచ్చు. ఈ స్కాలర్‌షిప్ కోసం 2025-26 విద్యా సంవత్సరం లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఇప్పటి వరకు దరఖాస్తు చేయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ప్రధానోపాధ్యాయులు అక్టోబర్ 22లోపు విద్యార్థుల ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్‌ల డౌన్‌లోడ్ కాపీలు, ఫీజు రసీదులు, నామినల్ రోల్స్‌ను రెండు కాపీలు చొప్పున సంబంధిత జిల్లా విద్యా అధికారికి సమర్పించాలి. తదుపరి, డీఈఓలు ధ్రువీకరించిన పత్రాలను అక్టోబర్ 24 లోపు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపించాల్సి ఉంటుంది. ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్‌షిప్‌ను ప్రతి సంవత్సరం అందిస్తోంది. ఇందులో ఎంపికైన విద్యార్థులు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సంవత్సరానికి రూ.12,000 చొప్పున ఆర్థిక సహాయం పొందుతారు. పేద విద్యార్థులు 8వ తరగతి తర్వాత చదువు మానేయకుండా ఉండేందుకు, వారిని ప్రోత్సహించి విద్యను కొనసాగించేందుకు ఈ స్కాలర్‌షిప్ స్కీమ్ అమలులో ఉంది.

# వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా?

● చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్‌లా? ● సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారు? ● చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తుల ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి ● సీపీ సజ్జనార్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. "చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారు? చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించుకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దు" అని సజ్జనార్ పేర్కొన్నారు



"హ్యారీ, మన సామర్థ్యాల కంటే మనం నిజంగా ఏమిటో మన ఎంపికలు చూపిస్తాయి."
-జె.కె. రౌలింగ్



"మీరు ఎగరాలనుకుంటే, మిమ్మల్ని బరువుగా ఉంచే వాటిని మీరు వదులుకోవాలి."
-టోనీ మోరిసన్



"ఒక్క ఓటమిని కూడా చివరి ఓటమితో ఎప్పుడూ కంగారు పెట్టకండి."
-ఎఫ్. స్కాట్ ఫిట్జ్‌గెరాల్డ్



# జ్ఞానం, వినయంతోనే సమాజ సేవకులుగా మారాలి




## పియు స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో : యూనివర్సిటీలో సంపాదించిన జ్ఞానం, ధైర్యం, వినయం, అంకితభావంతో ప్రపంచంలోకి అడుగుపెట్టాలి, తద్వారా సమాజ సేవకులుగా మారాలని రాష్ట్ర గవర్నర్, పాలమూరు యూనివర్సిటీ ఛాన్స్‌లర్ జిష్ణు దేవ్ వర్మ కోరారు. గ్రాడ్యుయేట్లను సమాజం గొప్ప అంచనాలతో చూస్తుందని, మీరు మానవాళికి సేవ చేయడానికి మీరు ఎంచుకున్న రంగాలలో రాణించాలని ఆయన కోరారు. గురువారం ఆయన పాలమూరు యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముందుగా పాలమూరు విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియం వద్ద గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయి, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్లు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం లైబ్రరీ ఆడిటోరియంలో నిర్వహించిన నాల్గవ స్నాతకోత్సవానికి గవర్నర్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ఎన్ గ్రూప్స్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి కి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. అలాగే 12 మందికి పీహెచ్ డీ అవార్డులను, 83 మందికి గోల్డ్ మెడల్స్ ఆయన ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్, పాలమూరు విశ్వవిద్యాలయం ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ పాలమూరు విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవం సందర్భంగా ఈరోజు మీ మధ్య ఉండటం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈరోజు కృషి ఫలించిన డాక్టోరల్ స్కాలర్లు, బంగారు పతక విజేతలు మరియు పట్టభద్రులైన విద్యార్థులందరినీ హృదయపూర్వకంగా అభినందించారు. స్నాతకోత్సవం అంటే "సమావేశం" అని అర్థం. ఇది ఒక గంభీరమైన కానీ ఆనందకరమైన వేడుక, ఇది అభ్యాసాన్ని జరుపుకుంటుంది, పట్టుదలను గుర్తిస్తుందనీ, వారి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులను సత్కరిస్తుందని తెలిపారు. తల్లి పేరిట ఒక చెట్టును నాటడం అనేది పర్యావరణ పరిరక్షణ చర్య మాత్రమే కాదు, తరాలు మరియు ప్రకృతి మధ్య బంధానికి లోతైన భావోద్వేగ వ్యక్తీకరణ కూడా. అమితవ్ ఘోష్ శక్తివంతంగా చెప్పినట్లుగా, "వాతావరణ సంక్షోభం సంస్కృతికి, అందువలన ఊహకు కూడా ఒక సంక్షోభం." మన యువత పర్యావరణ మరియు సాంస్కృతిక నాయకత్వం రెండింటికీ విజేతలుగా ఎదగాలి అని తెలిపారు. శివాజీని ధైర్యం మరియు న్యాయంతో తీర్చిదిద్దారు మరియు డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఎల్లప్పుడూ తన శాస్త్రీయ కలను గ్రహించినందుకు తన గురువు శ్రీ ఇయాదురై సోలమన్‌కు ఘనత ఇచ్చారని చెప్పారు. ఈ చిరస్మరణీయ రోజున, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్, రిజిస్ట్రార్, డీన్‌లు, అధ్యాపకులు, సిబ్బంది మరియు అన్నింటికంటే ముఖ్యంగా పట్టభద్రులవుతున్న విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజ్ఞాన దేవాలయం జ్ఞానం మరియు సేవకు నిలయంగా ప్రకాశిస్తూనే ఉండాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ముఖ్య అతిథి యం.యస్.యన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్, వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మీతో ఉండటం నాకు అపారమైన ఆనందాన్ని మరియు లోతైన గౌరవాన్ని ఇస్తుంది. ఒక విశ్వవిద్యాలయం యొక్క విద్యా జీవితంలో అత్యంత పవిత్రమైన సందర్భాలలో ఒకటి స్నాతకోత్సవం ఒకటి. ఇది విద్యార్థుల విజయాలకు మాత్రమే కాకుండా, వారిని మార్గనిర్దేశం చేసి, పెంచి పోషించిన ఉపాధ్యాయులు, మార్గదర్శకులు మరియు కుటుంబాల అవిశ్రాంత అంకిత భావానికి కూడా ఒక వేడుక అని తెలిపారు. విశ్వవిద్యాలయం యొక్క ఇంజనీరింగ్ మరియు లా కాలేజీల స్థాపన, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా బి.ఫార్మసీ ప్రోగ్రామ్ గుర్తింపు, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ ద్వారా ఎం.ఎడ్. ప్రోగ్రామ్ ఆమోదం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లా కోర్సు ల గుర్తింపు, ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ ఆమోదం వంటి ఇటీవలి మైలురాళ్లకు నేను అభినందిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు రిజిస్ట్రార్ రమేష్ బాబు, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, క్రీడల ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి, ఐ.జి. ఎల్.ఎస్.చౌహన్, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, హెచ్ఓడీలు, తదితరులు ఉన్నారు.

### జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు

# ఫెడరేషన్లకు ప్రభుత్వ సహకారం

**క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చే క్రీడా ఫెడరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. 2026 ఉమెన్స్ హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్ టోర్నమెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశాలపై మరియు సౌకర్యాలపై పరిశీలన కోసం వచ్చిన హాకీ ఇండియా ప్రతినిధులు ఈరోజు మంత్రిని అధికారిక నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గారు వారిని సన్మానించి,తెలంగాణలో క్రీడలకు ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను వివరించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ పోటీల నిర్వహణకు తగిన సదుపాయాలు, మౌలిక వసతులు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. "రాష్ట్ర ప్రభుత్వం క్రీడా అభివృద్ధి పట్ల కట్టుబడి ఉంది.జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు జరిగేలా అన్ని విధాల సహకారం అందిస్తాం"అని ఆయన వెల్లడించారు. తదుపరి, హాకీ ఇండియా ప్రతినిధులు గచ్చిబౌలి మరియు జింఖానా హాకీ స్టేడియంలను పరిశీలించారు. గచ్చిబౌలి స్టేడియంలోని సదుపాయాలు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ వేదికను ఉమెన్స్ వరల్డ్ కప్ క్వాలిఫయర్ పోటీలకు అనుకూలంగా గుర్తించారు. ఫిబ్రవరి 28 నుండి మార్చి 15 మధ్య కాలంలో ఈ పోటీలు జరిగే అవకాశముంది.ఇందుకోసం చేపట్టాల్సిన పనులపై హాకీ ఫెడరేషన్ ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సమావేశమై చర్చించారు. వీటిపై నివేదిక సిద్ధం చేసి, ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ వైస్ ఛైర్మన్ %ు మేనేజింగ్ డైరెక్టర్ డా. ఏ. సోనీ బాలాదేవి, హాకీ ఇండియా సెక్రటరీ జనరల్ భోలా నాథ్ సింగ్, కోశాధికారి శేఖర్ జై మనోహరన్, డైరెక్టర్ జనరల్ వి.ఎస్.ఎం. ఆర్.కె. శ్రీవాత్సవ, డైరెక్టర్ బి.ఎన్.భూషణ్ విక్రమ్ పాల్, తెలంగాణ హాకీ అసోసియేషన్ కార్యదర్శి బీమ్ సింగ్, కోశాధికారి కళ్యాణి, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా కథ సుఖాంతం

- సమస్య పరిష్కరిస్తామని పార్టీ పెద్దలు హామీ
- ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ భేటీ



హైదరాబాద్: తాజా పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో మంత్రి కొండా సురేఖ , ఆమె కుమార్తె సుస్మిత చర్చించారు. గత కొన్ని రోజులుగా తనకు సంబంధించి చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరించారు. నిన్న రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న డ్రామాను వారికి వివరించారు. భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. " నా సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. సెటిల్ చేస్తామని పార్టీ పెద్దలు చెప్పారు. మిగిలిన విషయాలు వారే చూసుకుంటారని భరోసాతో వెళ్తున్నా" అని మంత్రి సురేఖ తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని ఇబ్బంది పెడుతున్నారని నేతల వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. డెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలు, వారితో జరిగిన చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలన్నీ వివరించినట్లు తెలుస్తోంది.

# 18న జరిగే రాష్ట్ర బంద్ సెగ ఢిల్లీకి తాకాలి : ఆర్ కృష్ణయ్య

- రాష్ట్ర బంద్ ఆరంభం మాత్రమే : జాజుల శ్రీనివాస్ గౌడ్
- బంద్ ఫర్ జస్టిస్ తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పీఠాలు కదిలిపోవాలి : విజిఆర్ నారగోని
- రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీలకు శ్రీరామరక్ష : డి. రాజారామ్ యాదవ్
- బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ మీడియా సమావేశంలో బీసీ జేఏసీ నేతల పిలుపు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ సెగ ఢిల్లీకి తాకాలని బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్‌లు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్టు రమణ కుమార్ అధ్యక్షతన బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీ జేఏసీ నేతలతో కలిసి వారు హాజరయ్యారు. మొదటగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఈ పోరాటం ఆగదని, బీసీలంతా ఏకమై రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జాజులా శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర బంద్ ముగింపు కాదని.. ఇది ఆరంభం మాత్రమేనని వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించడం బీసీల పట్ల వ్యవస్థలు వ్యతిరేకంగా ఉన్నాయనడానికి నిదర్శనమని బిసి బంద్ ద్వార దేశంలో ప్రకంపన సృష్టిస్తమని ఆయన హెచ్చరించారు. వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని ఆరోపించారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని బీసీ జేఏసీ కో చైర్మన్ డి. రాజారాం యాదవ్ అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. సమగ్ర కులగణన మొదలుకొని.. బిల్లును రాష్ట్రపతికి పంపడం, అది పెండింగ్ లో ఉండగానే ఆర్డినెన్స్ తేవడం, ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉండగానే జీవో 9ని తీసుకురావడం వరకు రేవంత్ రెడ్డి చేసిన తప్పిదాల వల్లే కోర్టులు బీసీ రిజర్వేషన్లను కొట్టేసే పరిస్థితి వచ్చిందని రాజారాం యాదవ్ విమర్శించారు. ఇప్పటికైనా జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ సోదరులకు రాజ్యాంగంలో రక్షణ కల్పించినట్టుగానే.. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీల రిజర్వేషన్లకు రక్షణ కల్పించాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్లు.. రిజర్వేషన్ల అమలును రాష్ట్రాలకే అప్పగించాలని, అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. దీని కోసం భవిష్యత్తులో జరిపే సుదీర్ఘ పోరాటంలో కులాలు, సంఘాలు, పార్టీలకు అతీతంగా ఉద్యమించడానికి అందరూ కలిసి రావాలని రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు మేకల కృష్ణ, కొత్త లక్ష్మణ్ పటేల్, నీలకంఠం ముదిరాజ్, బొమ్మ అమరేందర్, వివిధ కుల సంఘాలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నైరుతి తిరోగమనం.. ఈశాన్యపు ఆగమనం

**తెలుగురాష్ట్రాలలో పలు జిల్లాలకు భారీ వర్ష సూచన**



అమరావతిః ఈశాన్య రుతుపవనాల ప్రభావం ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా తమిళనాడు, కర్ణాటక, కేరళ పాండిచ్చేరిలో ప్రభావం చూపించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దక్షిణ కోస్తా తీరం వెంబడి 35-45కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఏపీలోని ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని సమాచారం.మరోవైపు తెలంగాణ లోని నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతోంది. అలాగే మరి కొన్ని జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి ఉరుములతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. కాగా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల సమయంలో వాగులు, చెరువులు, కాల్వల దగ్గరికి వెళ్లరాదని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# బీసీ రిజర్వేషన్లపై కేంద్రం నాటకం ఆడుతోంది

- సీపీఎం నేతలు జాన్‌వెస్లీ, తమ్మినేని ఆరోపణ
- బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం బీజేపీనే అని విమర్శ
- సీపీఎం నేతలతో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాటకమాడుతున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ , కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రతం

విమర్శించారు. ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు ఇచ్చిందని వారు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్రబంద్‌లో పాల్గంటామనీ, లేదంటే స్వతంత్రంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో బీసీ సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్రవాదులు భాగస్వాములు కావాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని వివరించారు. ఆర్నెల్లైనా ఆమోదించలేదని చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసిందన్నారు. ఆ జీవోపై హైకోర్టు స్టే విధించిందని చెప్పారు. ఆ స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్‌ను తిరస్కరించిందని వివరించారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించుకోవాలంటూ సూచించిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిందనీ, అన్ని రాజకీయ పార్టీల మద్దతునూ కోరిందని చెప్పారు. ఈ బంద్‌కు బీజేపీ కూడా మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందనీ, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైనే ఉందని అన్నారు. కాంగ్రెస్ కూడా బంద్‌కు మద్దతు ఇచ్చిందన్నారు. ఇప్పుడు రాష్ట్రబంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతున్నదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలున్నారని వివరించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని బీజేపీ ప్రజాప్రతినిధులు అడుగుతారా?అని ప్రశ్నించారు. బీసీ జేఏసీ నేతలు ఆలోచించాలనీ, కేంద్రం తీరుకు వ్యతిరేకంగా బంద్ నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం నిర్వహించాలనీ, కేంద్రంపై పోరాడాలని సూచించారు. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అంశంలో సీపీఐ(ఎం) మద్దతునిస్తుందని చెప్పారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వడంతో ప్రజలకు సరైన దిశ ఉండబోదని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరుతూ కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు శుక్రవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమానికి ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 18న బీజేపీకి వ్యతిరేకంగా బంద్ చేపడితే పాల్గంటామనీ, లేదంటే అదేరోజు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలాలు, పట్టణాల్లో ప్రదర్శనలు, ధర్నాలు, బైక్ యాత్రలు నిర్వహిస్తామనీ, కేంద్రం తీరును నిరసిస్తామని అన్నారు. ఇందులో బీసీ సంఘాలు, అభ్యుదయ సంఘాలు, ప్రజాతంత్రవాదులు పాల్గనాలని కోరారు.

బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం బీజేపీ : తమ్మినేని

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకునే రాజకీయ పార్టీని అందరూ గుర్తించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఈ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. ఆ పార్టీకి, ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ జరగాలన్నారు. బీజేపీ ఉన్న వేదికల్లో తాము పాల్గనేది లేదని స్పష్టం చేశారు. తాము స్వతంత్రంగా ఉద్యమాలను చేపడతామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అఖిలపక్షం సహకారంతో ఢల్లీ కేంద్రంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కాగా హైదరాబాదులోని సిపిఎం ఆఫీస్ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులను పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

# 'రెడ్డి' నేతలపై కొండా సుస్మిత సంచలన ఆరోపణలు

**సొంత ప్రభుత్వంలోని నేతలపై తీవ్ర ఆగ్రహం**



హైదరాబాద్ ః తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులపై చేసిన సంచలన ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తన తల్లిని టార్గెట్ చేస్తూ తమ కుటుంబంపై రాజకీయ కుట్ర జరుగుతోందని సుస్మిత తీవ్ర స్థాయిలో విమర్శించారు. లి అర్ధరాత్రి హైడ్రామా: ఓఎస్డీ అరెస్టు యత్నం బుధవారం అర్ధరాత్రి మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. మాజీ ఓఎస్డీ సుమంత్ ను అరెస్టు చేసేందుకు వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మఫ్టీలో వచ్చారు. ఈ సమయంలో అడ్డుకున్న సుస్మిత పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అరెస్ట్ వారెంట్ చూపించకుండా తమ ఇంట్లోకి రావడానికి వీల్లేదని ఆమె ఖరాఖండీగా తేల్చి చెప్పారు. దీంతో పోలీసులు వెనక్కి తగ్గారు. సుమంత్‌ను సిమెంట్ కంపెనీ యాజమాన్యాన్ని బెదిరించారనే ఆరోపణలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు ప్రభుత్వం ఆయన్ను ఓఎస్డీ పదవి నుంచి తొలగించింది. %యాశ్రీంశీ =ఖుం% - లోకేష్ కి నిండు దీవెనలు లి 'రెడ్డి' నేతలపై కుట్ర ఆరోపణలు పోలీసుల చర్య అనంతరం మీడియాకు మాట్లాడిన కొండా సుస్మిత, సొంత ప్రభుత్వంలోని నేతలపై సంచలన ఆరోపణలు గుప్పించారు. 'రేవంత్ రెడ్డి మా అమ్మను చాలా సార్లు అసహనంగా మాట్లాడేవాడు.. మా అమ్మ ఇంటికొచ్చి కన్నీళ్లు పెట్టుకునేది' అంటూ ఆవేదన చెందారు. బీసీ వర్గానికి చెందిన తమ తల్లిని రాజకీయంగా అణగదొక్కేందుకు పార్టీలోని 'రెడ్డి' వర్గం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. "రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి" ఈ కుట్ర వెనుక ఉన్నారని ఆమె స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తమ తల్లిని మంత్రి పదవి నుంచి తీసేయాలని చూస్తున్నారని, సుమంత్ కేసును తమ తల్లిపైకి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "మా తల్లిదండ్రులకు ఏమైనా హాని జరిగితే, పూర్తి బాధ్యత వీళ్లదే. మా నాన్నను, తల్లిని హతమార్చే ప్రయత్నాలు చేస్తున్నారు" అని సుస్మిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే తమ కుటుంబం ప్రశాంతంగా ఉందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో తమపై కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# హ్యామ్ రోడ్లకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం

- హర్షం వ్యక్తం చేసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- వారంలో టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తాం
- వచ్చే 30నెలల్లో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు నిర్మిస్తాం
- దేశానికే రోల్ మోడల్‌గా నిలువనున్న తెలంగాణ రోడ్లు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సహచర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు
- రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆర్ అండ్ బి శాఖ పరిధిలో నిర్మించే హ్యామ్ రోడ్లకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, ఇందుకు హర్షం వ్యక్తం చేస్తున్నానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆర్ అండ్ బి శాఖ పరిదిలో 10,547 కోట్ల వ్యయంతో నిర్మించే 5,566 కి.మీ రోడ్లకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇందులో విస్తరించబడే రోడ్లు మొత్తం 1,791 కి.మీ, వ్యయం %-% 6,152 కోట్లు., సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ 866 కి.మీ కు 2,377 కోట్లు, డబుల్ లేన్ 10మీటర్ల రోడ్లు 779 కి.మీ కు 2,637 కోట్లు, 4లేన్ రోడ్లు 124 కి.మీ కు 735 కోట్లు అని మంత్రి పేర్కొన్నారు. ఇలా బలోపేతం చేసే రోడ్లు మొత్తం 3,775 కి.మీ వ్యయం 4,395 కోట్లు కానందన్నారు. సింగిల్ లేన్ 768 కి.మీ కు 674 కోట్లు, డబుల్ లేన్ 2,618 కి.మీ కు 3031 కోట్లు, డబుల్ లేన్(10 మీటర్ల రోడ్డు) 148 కి.మీ కు 225 కోట్లు, 4లేన్ 221 కి.మీ కు 444 కోట్లు అని మంత్రి వెల్లడించారు. ఆర్ అండ్ బి సర్కిళ్ల వారిగా మొత్తం 32 ప్యాకేజీల్లో పనులు చేపట్టనున్నట్లు,అందులో మొదటి ఫేజ్ లో 10 ప్యాకేజీలు వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనునట్లు చెప్పారు. వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుం దని, వచ్చే 30నెలల్లో ప్యాకేజీల వారిగా అన్ని రోడ్లు పూర్తి చేస్తామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.


**తెలంగాణ ప్రభుత్వం**
పురపాలక సంఘ కార్యాలయము, తుర్కయంజాల్, రంగారెడ్డి జిల్లా
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**
నెం. TKJL/E/16/06Works/2025-26, తేది: 16-10-2025
తుర్కయంజాల్ పురపాలక సంఘము నందు MGF నిధులతో పనులుచేపట్టేటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలవడమైనది. 1. పనుల సంఖ్య: (06). పనుల విలువ: రూ. 30.00 లక్షలు. బిడ్స్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 17-10-2025 మ॥ 3.30 గం॥లకు. బిడ్స్ డౌన్‌లోడింగ్ ఆఖరు తేది: 22-10-2025 మ॥ 3.30 గం॥లకు. బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది: 22-10-2025 మ॥ 4.30 గం॥లకు.
సం/- కమీషనర్, తుర్కయంజాల్ పురపాలక సంఘం
DIPR.RO.No.9334-PP/CL/Advt/1/2025-26 , Dt: 16-10-2025

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, కాప్రా సర్కిల్-1, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నెం.GHMC/KC/E/1/17/2025-26, తేది: 15-10-2025
**పని పేరు:** కాప్రా సర్కిల్ - 1, GHMCలో 3 నంబర్ల నిర్వహణ మరియు అభివృద్ధి పనులు. **మొత్తం అంచనా వ్యయం రూ. లక్షలలో: 40.20 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 16-10-2025 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం:** 23-10-2025 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం:** 23-10-2025 మ॥ 3.00 గం॥లకు. **ప్రైస్ బిడ్స్ తెరచు తేది:** 23-10-2025 మ॥ 3.01 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్ - 1, GHMC, ఇసిఐఎల్, హైదరాబాద్, సెల్ నెం. 9989930401. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్-1, GHMC
DIPR.RO.No.9296-PP/CL/Advt/1/2025-26 , Dt: 16-10-2025

AU SMALL FINANCE BANK
**Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in**
**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**
The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **20 November 2025 between 11:00 AM – 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation
**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**
**ACHAMPET - 25660000720801 | ARMOOR - 25660000120130 | BANSWADA - 25660000032585 25660000043675 | BHUPALPALLY - 25660000063146 25660000760485 | CHOUTUPPAL - 25660000367625 25660000790117 | GHANPUR - 25660000706598 25660000033644 | HANAMKONDA - WARANGAL - 25660000518742 25660000729775 25660000783091 25660000697183 25660000711818 25660000759007 | HUZURABAD - 25660000747460 25660000473775 25660000486260 25660000815973 25660000880398 | JAGTIAL - 25660000955808 25660000629133 25660000823427 25660000729295 | JANGAON - 25660000777613 | KAMAREDDY - 25660000717587 | KARIMNAGAR - 25660000710080 | KORUTLA - 25660000686784 25660000866955 | KOTHAGUDEM - 25660000803425 | MAHABUBABAD - 25660000701547 25660000755615 25660000233177 25660000701247 25660000688410 25660000705380 | MANTHANI - 25660000266755 25660000753758 25660000710880 25660000446786 25660000656941 | MEHBOOBNAGAR - 25660000576911 25660000671652 24660002477584 25660000795628 | MIRIYALGUDA - 25660000806100 25660000857123 25660000848610 25660000695726 25660000761223 | MOTHKUR - 25660000249127 25660000062088 25660000692152 | NARAYANAPET - 24660002589144 | NARAYANKHED - 25660000709263 25660000061890 | PARKAL - 25660000708095 25660000767842 25660000279890 25660000262502 25660000501384 25660000696535 | PEDDAPALLE - 25660000472416 25660000825104 25660000825974 | SATHUPALLI - 25660000527505 | SIDDIPET - 25660000788142 | THORRUR - 25660000037926 | VANASTHALIPURAM - 25660000853450 25660000796186 | VEMULAWADA - 25660000841463 25660000762191 25660000080464 25660000416944 25660000282974 25660000056430 25660000709433 25660000773660 |**
**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.
**Sd/-**
**Manager**
**AU Small Finance Bank Limited**

## భారత్ కు దక్కిన అరుదైన గౌరవం!

2030లో జరగబోయే ప్రతిష్ఠాత్మక కామన్వెల్త్ క్రీడలకు భారతదేశంలోని అహ్మదాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వడం దాదాపు ఖరారైంది. ఈ నిర్ణయం భారత క్రీడా రంగానికి, యావత్ దేశానికే ఒక గొప్ప గౌరవంగా చెప్పవచ్చు. 1930లో మొట్టమొదటిసారి కామన్వెల్త్ క్రీడలు మొదలయ్యాయి. సరిగ్గా 2030 నాటికి ఈ క్రీడా సంబరాలకు వంద సంవత్సరాలు (శతాబ్ది) పూర్తవుతాయి. ఈ చారిత్రక ఘట్టానికి భారతదేశం వేదిక కావడం వల్ల ప్రపంచ క్రీడా పటంలో మన స్థానం మరింత పటిష్ఠం అవుతుంది. కామన్వెల్త్ క్రీడలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా, భవిష్యత్తులో 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యమివ్వాలన్న భారతదేశ లక్ష్యానికి ఇది గట్టి పునాది అవుతుంది. అహ్మదాబాద్ నగరం క్రీడల నిర్వహణ హక్కులను దక్కించుకోవడానికి ప్రధాన కారణం అక్కడ ఉన్న అత్యాధునిక మౌలిక సదుపాయాలు. ముఖ్యంగా లక్షకు పైగా సామర్థ్యం గల నరేంద్ర మోదీ స్టేడియం మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ క్రీడా ప్రాంగణం వంటి ప్రపంచ స్థాయి క్రీడా వేదికలు భారతదేశ సామర్థ్యాన్ని అంతర్జాతీయ సమాజానికి స్పష్టంగా తెలియజేశాయి. ఈ క్రీడల నిర్వహణ హక్కులు దక్కడంపై భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ శతాబ్ది క్రీడలు భారతీయ యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, దేశంలో క్రీడా సంస్కృతిని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

క్రీడల నిర్వహణ అనేది కేవలం ఆటలకే పరిమితం కాకుండా, గుజరాత్ రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధికి దారి తీస్తుంది. ఈ మెగా ఈవెంట్ కోసం అహ్మదాబాద్ నగరంలో రోడ్లు, రవాణా, క్రీడా గ్రామాలు, వసతి వంటి అనేక మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. క్రీడలు ముగిసిన తర్వాత కూడా ఈ సదుపాయాలు పౌరులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడతాయి. ఆర్థికంగా చూస్తే, నిర్మాణ రంగంతో పాటు, పర్యాటక రంగం కూడా భారీగా వృద్ధి చెందుతుంది. వేలాది మంది విదేశీ పర్యాటకులు, క్రీడాకారులు దేశానికి రావడం వల్ల స్థానికంగా హోటళ్లు, రవాణా, వ్యాపార సంస్థలకు లాభాలు చేకూరి, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇటీవల గుజరాత్లో ఏర్పాటైన గిఫ్ట్ సిటీ (గుజరాత్ అంతర్జాతీయ ఆర్థిక సాంకేతిక నగరం) ప్రాధాన్యతను పెంచడానికి కూడా ఈ క్రీడలు దోహదపడతాయి. ప్రపంచ దృష్టి అహ్మదాబాద్పై ఉన్నప్పుడు, భారతదేశ ఆర్థిక, వాణిజ్య సామర్థ్యాన్ని, ముఖ్యంగా గిఫ్ట్ సిటీ ద్వారా అందిస్తున్న అంతర్జాతీయ ఆర్థిక సేవల అంశాన్ని ప్రపంచానికి ప్రదర్శించేందుకు ఇది గొప్ప అవకాశం అవుతుంది. క్రీడల ద్వారా ఏర్పడే అంతర్జాతీయ స్నేహపూర్వక సంబంధాలు మరియు వాణిజ్య సహకారం గిఫ్ట్ సిటీ అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. మొత్తంగా, 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్యం భారతదేశ కీర్తిని మరింత పెంచి, గుజరాత్ను ప్రపంచ పటంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా నిలబెడుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.కామన్వెల్త్ క్రీడలు ప్రారంభమై వందేళ్లు పూర్తయ్యే ఈ శుభ సందర్భానికి ఆతిథ్యమివ్వడం భారతదేశానికి దక్కిన ఒక గొప్ప అవకాశంగా క్రీడా నిపుణులు భావిస్తున్నారు. ఈ క్రీడలను అద్భుతంగా నిర్వహించడం ద్వారా, ప్రపంచ వేదికపై భారత్ తన సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ సామర్థ్యం మరియు భద్రతా ఏర్పాటులలో ఉన్న బలాన్ని ప్రదర్శించగలుగుతుంది. ఇది దేశం యొక్క కీర్తిని మరింత పెంచడమే కాకుండా, భవిష్యత్తులో ఒలింపిక్ క్రీడలు వంటి అతి పెద్ద అంతర్జాతీయ పోటీలకు ఆతిథ్యమివ్వాలన్న మన ఉద్దేశం, దృఢ సంకల్పంను ప్రపంచానికి స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ క్రీడల ద్వారా దేశాల మధ్య ఏర్పడే స్నేహపూర్వక బంధాలు, సహకారం భారతదేశ విదేశీ సంబంధాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి.

ఈ క్రీడల కోసం గుజరాత్ ప్రభుత్వం రూపొందిస్తున్న వ్యూహాత్మక ప్రణాళికలు క్రీడల స్ఫూర్తిని రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా తీసుకుపోవడానికి ఉపయోగపడతాయి. క్రీడల కోసం ప్రత్యేకంగా నిర్మించిన అంతర్జాతీయ స్థాయి శిక్షణ కేంద్రాలు రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు అందుబాటులోకి వస్తాయి. ఈ కేంద్రాలలో మెరుగైన శిక్షణ పొందడం ద్వారా, వారు అంతర్జాతీయ పోటీలకు సన్నద్ధమవుతారు. ఇది రాబోయే కాలంలో జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడా పోటీలలో గుజరాత్ రాష్ట్రం నుంచి విజయాలు సాధించి, దేశానికి పతకాలు తెచ్చే క్రీడాకారుల సంఖ్య గణనీయంగా పెరగడానికి దారి తీస్తుంది.క్రీడలకు ఆతిథ్యమిచ్చే మొత్తం ప్రక్రియలో, గుజరాత్ రాష్ట్రం పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన అభివృద్ధి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలుస్తోంది. క్రీడా వేదికల నిర్మాణం, నిర్వహణలో ఆధునిక పద్ధతులు మరియు పర్యావరణానికి హాని చేయని విధానాలను అనుసరించడం జరుగుతుంది. ఇది గుజరాత్ను కేవలం క్రీడా కేంద్రంగానే కాకుండా, పర్యావరణ స్పృహ కలిగిన ఆధునిక నగరంగా ప్రపంచానికి పరిచయం చేస్తుంది. మొత్తానికి, 2030 కామన్వెల్త్ క్రీడలు, గుజరాత్ చరిత్రలోనే అతిపెద్ద క్రీడా ఉత్సవంగా నిలిచి, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలవబోతున్నాయి. ఈ మెగా ఉత్సవం భారతదేశాన్ని సామర్థ్యం, గౌరవం, పురోగతి అనే మూడు ప్రధాన లక్ష్యాలలో ముందుకు నడిపిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

కామన్వెల్త్ క్రీడల వంటి పెద్ద ఉత్సవాలకు ఆతిథ్యమివ్వడం ద్వారా లభించే దృష్టిని, గుజరాత్ రాష్ట్రం మరియు యావత్ భారతదేశం మరింత విస్తృతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం క్రీడా వేదికలు, రోడ్ల అభివృద్ధికి మాత్రమే పరిమితం కాకుండా, దేశ పురోగతికి అత్యంత కీలకమైన ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాలి. గుజరాత్లో అంతర్జాతీయ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న గిఫ్ట్ సిటీ తరహాలో, దేశంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించే మరియు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే మరిన్ని వ్యూహాత్మక ప్రాజెక్టులను నిర్మించాల్సిన సమయం ఆసన్నమైంది.గిఫ్ట్ సిటీ అంతర్జాతీయ పెట్టుబడులను, ఆర్థిక కార్యకలాపాలను ఆకర్షిస్తున్నట్టుగా, సాంకేతిక పరిజ్ఞానంకు సంబంధించిన పెద్ద ప్రాజెక్టులను, పరిశోధనా కేంద్రాలను గుజరాత్లో, ఇతర ముఖ్య నగరాలలో నెలకొల్పాలి. ముఖ్యంగా, సెమీకండక్టర్ చిప్ తయారీ హరిత ఇంధన సాంకేతికతలు, మరియు కృత్రిమ మేధస్సు వంటి రంగాలపై మరింత దృష్టి పెట్టాలి. ఈ అత్యాధునిక రంగాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా, భారతదేశాన్ని కేవలం సేవలు అందించే దేశంగా కాకుండా, అత్యాధునిక ఉత్పత్తి మరియు ఆవిష్కరణల కేంద్రంగా మార్చవచ్చు.

అంతేకాకుండా, భారతదేశం యొక్క భద్రత మరియు అఖండతకు సంబంధించిన రక్షణ పరికరాల తయారీమరియు ప్రాంతీయ అనుసంధానంను మెరుగుపరిచే ప్రాజెక్టులను కూడా వేగవంతం చేయాలి. గుజరాత్ వంటి పశ్చిమ రాష్ట్రాలు ఆర్థిక కేంద్రాలుగా మారుతున్న నేపథ్యంలో, మెరుగైన రైల్వే, ఓడరేవు , విమానాశ్రయం సదుపాయాల అభివృద్ధి జాతీయ వాణిజ్యానికి, వస్తువుల రవాణాకు అత్యంత కీలకం. క్రీడా ఉత్సవాల ద్వారా పెరిగే అంతర్జాతీయ గుర్తింపును ఉపయోగించుకుని, ఈ నూతన ఆవిష్కరణలు మరియు జాతీయ ప్రాజెక్టులలో విదేశీ సహకారాన్ని, పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నాలు చేయాలి. దీని ద్వారా, 2030 నాటికి భారతదేశం ఆత్మనిర్భర్గా ఎదగడమే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మరింత పటిష్టమైన స్థానాన్ని సంపాదించుకోగలుగుతుంది. క్రీడలు ఒక వేదిక మాత్రమే, ఆ వేదికను ఉపయోగించుకుని దేశం యొక్క సుదూర లక్ష్యాలను చేరుకోవడమే మన ముందున్న కర్తవ్యం.

2030 కామన్వెల్త్ క్రీడల శతాబ్ది ఉత్సవాలకు అహ్మదాబాద్ ఆతిథ్యమివ్వడం అనేది భారతదేశ గౌరవం మరియు పురోగతికి సంబంధించిన ఒక అద్భుతమైన అవకాశం. క్రీడా రంగంలో ప్రపంచ వేదికపై మన సామర్థ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా, ఈ మెగా ఉత్సవం గుజరాత్లో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను వేగవంతం చేస్తుంది, ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుంది మరియు పర్యాటక రంగాన్ని బలోపేతం చేస్తుంది. కేవలం క్రీడల విజయానికే కాకుండా, ఈ అంతర్జాతీయ దృష్టిని ఉపయోగించుకుని, గిఫ్ట్ సిటీ వంటి ఆర్థిక కేంద్రాలను, అత్యాధునిక సాంకేతిక పరిశ్రమలను, రక్షణ తయారీ రంగం వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులను మరింత విస్తృతపరచాలి. ఈ క్రీడల నిర్వహణ ద్వారా లభించే కీర్తి మరియు స్ఫూర్తిని సద్వినియోగం చేసుకుని, భారతదేశం తన సుదూర లక్ష్యాలను సాధించి, 2030 నాటికి ప్రపంచ దేశాల ముందు ఒక శక్తివంతమైన, అభివృద్ధి చెందిన దేశంగా నిలబడాలనేదే మనందరి ఆకాంక్ష.

# మోదీతో ఆర్థిక వేడుక జిఎస్‌టి 2.0

- దేశవ్యాప్తంగా పన్ను వ్యవస్థను మరింత పారదర్శకం
- కొత్త ఆర్థిక దిశకు మార్గదర్శిగా నిలుస్తున్న తీరు
- సాంకేతికత ఆధారిత డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థ శుభపరిణామం
- ప్రజా విశ్వాసం, పారదర్శక పాలన, సుస్థిర అభివృద్ధి కి ప్రతిబింబం
- "జీఎస్టీ స్మార్ట్ హబ్" ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా అక్రమాల గుర్తింపు



**తేజస్వి**
**హైదరాబాద్**

భారతదేశం ఆర్థిక పునర్నిర్మాణ దిశగా మరో విప్లవాత్మక అడుగు వేసింది. దేశవ్యాప్తంగా పన్ను వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమగ్రంగా మార్చే లక్ష్యంతో ప్రధాని మోదీ ప్రారంభించిన జీఎస్టీ 2.0 ఇప్పుడు కొత్త ఆర్థిక దిశకు మార్గదర్శిగా నిలుస్తోంది. ఈ సంస్కరణ భారత ప్రజలందరికీ "సేవిం గ్స్ ఉత్సవం"గా మారింది బీవినియోగదారులకు తగ్గింపు ధరలు, వ్యాపారులకు సులభ పన్ను వ్యవస్థ, రాష్ట్రాలకు పెరిగిన ఆదాయ వనరులు అనే మూడు ప్రధాన ఫలితాలను అందించే విధంగా దీని రూపకల్పన జరిగింది.

ఈ జాతీయ స్థాయి ఉత్సవానికి ఆంధ్రప్రదేశ్లోని కర్నూల్ ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్రానికి గర్వకారణం. రాయలసీమ గుండెచప్పుడు అయిన ఈ నగరం, ఇప్పుడు దేశ ఆర్థిక సంస్కరణల చరిత్రలో ఒక ముఖ్యమైన పేజీగా నిలిచింది. వేలాది మంది ప్రజలు, వ్యాపారులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని, "సమగ్ర భారత అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ పాత్ర కీలకం" అని పేర్కొన్నారు.జీఎస్టీ 2.0 ద్వారా పన్ను స్లాబులు సరళతరం కావడం, రీబేట్లు పెరగడం, సాంకేతికత ఆధారిత డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థ ఏర్పడటం వంటి మార్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గట్టి ఊతం ఇస్తాయని నిపుణు లు అభిప్రాయపడుతున్నారు. చిన్న వ్యాపారుల నుంచి పెద్ద పరిశ్రమల వరకు అందరికీ కొత్త ఉత్సాహం నింపిన ఈ కార్యక్రమం, కేవలం ఒక ఆర్థిక సంస్కరణ కాదు బీ ప్రజా విశ్వాసం, పారదర్శక పాలన, సుస్థిర అభివృద్ధి అనే మూడు మూల సూత్రాల ప్రతిబింబం.భారతదేశం ఆర్థిక పునర్నిర్మాణ దిశగా మరో విప్లవాత్మక అడుగు వేసింది. దేశవ్యాప్తంగా పన్ను వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమగ్రంగా మార్చే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన జీఎస్టీ 2.0 ఇప్పుడు కొత్త ఆర్థిక దిశకు మార్గదర్శిగా నిలుస్తోంది. ఈ సంస్కరణ భారత ప్రజలందరికీ "సేవింగ్స్ ఉత్సవం"గా మారింది బీవిని యోగదారులకు తగ్గింపు ధరలు, వ్యాపారులకు సులభ పన్ను వ్యవస్థ, రాష్ట్రాలకు పెరిగిన ఆదాయ వనరులు అనే మూడు ప్రధాన ఫలితాలను అందించే విధంగా దీని రూపకల్పన జరిగింది.

జీఎస్టీ 2.0 2025 అక్టోబర్లో అధికారికంగా ప్రవేశపెట్టబడింది. మొదటి దశ జీఎస్టీ అమల్లో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. చిన్న వ్యాపారులు ఆన్లైన్ ఫైలింగ్ క్లిష్టతను అనుభవించారు, కొన్ని వస్తువులపై ఉన్న అధిక పన్ను వినియోగాన్ని తగ్గించింది, రాష్ట్రాల ఆదాయ సమన్వయం కూడా సవాళ్లను ఎదుర్కొంది. ఈ అనుభవాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం కొత్త, సమగ్ర వ్యవస్థను రూపొందించింది.ఇప్పటి కొత్త జీఎస్టీ 2.0లో పన్ను స్లాబులు సులభతరం చేయబడ్డాయి. 0%, 5%, 12%, 18%, 28% ఉన్న స్లాబులు 0%, 10%, 20% వర్గాలుగా సరళీకృతమయ్యాయి. అత్యవసర వస్తువులు 0% వర్గంలోకి, సాధారణ వినియోగ వస్తువులు 10% వర్గంలోకి, లగ్జరీ వస్తువులు 20% వర్గంలోకి వచ్చాయి. చిన్న వ్యాపారులకు ప్రత్యేక రాయితీలు అందించబడ్డాయి. టర్నోవర్ ₹1.5 కోట్లలోపు వ్యాపారులు ఇప్పుడు త్రైమాసికంగా ఒకే రిటర్న్ సమర్పించగలరు. ఎం ఎస్ ఎం ఈ రంగానికి ఇది గణనీయమైన ఊరట.జీఎస్టీ 2.0లో డిజిటల్ ట్యాక్స్ మానిటరింగ్ సిస్టమ్ ప్రవేశపెట్టబడింది. "జీఎస్టీ స్మార్ట్ హబ్" ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా లావాదేవీలను ట్రాక్ చేసి అక్రమాలను గుర్తిస్తుంది. పర్యావరణానికి అనుకూలంగా హరిత ఉత్పత్తులపై తక్కువ పన్ను విధించడం, సౌర ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బయోడీగ్రేడబుల్ వస్తువులు 0% లేదా తక్కువ వందనంలో ఉండేలా చేయడం జీఎస్టీ 2.0ను ప్రత్యేకతనిచ్చింది.

రాష్ట్రాల ఆదాయ భాగస్వామ్యంలో కూడా మార్పు జరిగింది. కేంద్రం రాష్ట్రాలకు 60% వరకు ఆదాయాన్ని పంచే విధంగా నిర్ణయం తీసుకుంది. దీని వలన ఆంధ్రప్రదేశ్ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు పెరుగుతున్న నిధులు, పరిశ్రమలు, పెట్టుబడులు మరింత ఆకర్షణీయంగా మారాయి. ఈ మార్పుల వలన రాష్ట్రానికి కొత్త ఆర్థిక బలం, ఎం ఎస్ఎంఈ విస్తరణ, పెట్టుబడుల ప్రవాహం, వినియోగదారుల లాభాలు, ధరల తగ్గుదల మరియు అవినీతి నియంత్రణ వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి.కర్నూల్లో జరిగిన ఈ జీఎస్టీ 2.0 ఉత్సవం రాష్ట్ర ప్రజలకు, వ్యాపారులకు, రైతులకు, విద్యార్థులకు ఒక ప్రత్యేకమైన అవకాశం లభించింది. ప్రధాని మోదీ పాల్గొని ప్రజలకు ఈ మార్పుల ప్రయోజనాలను వివరించారు. కేవలం పన్ను సంస్కరణ మాత్రమే కాకుండా, ప్రజా విశ్వాసం, పారదర్శక పాలన, సుస్థిర అభివృద్ధి అనే మూడు మూల సూత్రాలను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. జీఎస్టీ 2.0 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక దిశను మరింత బలపరిచి, రాష్ట్రాభివృద్ధికి కొత్త మైలురాయి ఏర్పరుస్తుంది.

ప్రధాని నరేంద్ర మోదీ కర్నూల్లో జరిగిన జీఎస్టీ 2.0 ఉత్సవంలో పాల్గొనడం ఆంధ్రప్రదేశ్ వ్యాపార, పారిశ్రామిక, సామాజిక రంగాలకు ఒక విశేషమైన ఊరటను ఇస్తుంది. మోదీ హాజరుకేవలం రాజకీయ ప్రాధాన్యతను మాత్రమే కాక, ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు) రంగానికి నేరుగా ప్రోత్సాహాన్ని అందిస్తుంది. చిన్న, మధ్యతరహా వ్యాపారులు, పరిశ్రమలు ఇలాంటి కార్యక్రమంలో కేంద్ర స్థాయి నాయకుడి ప్రత్యేక హాజరు ద్వారా తమ వ్యాపారాన్ని విశ్వసనీయమైనదిగా భావిస్తారు. ఇది కొత్త పెట్టుబడులు, విస్తరణ అవకాశాలను ఆకర్షించడానికి దోహదపడుతుంది.

పెట్టుబడిదారులు మరియు పరిశ్రమలు మోదీ హాజరు ఉన్న వేడుకలను గమనిస్తే, ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా చూడటానికి ప్రేరణ పొందుతారు. ఇది కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడానికి, పెట్టుబడులను కేంద్రం మరియు రాష్ట్రం సహకారంతో మరింత ఆకర్షించడానికి మార్గం సుగమం అవుతుంది. ఎం ఎస్ ఎం ఈ రంగంలో కొత్త ఉత్పత్తులు, సేవల విస్తరణ, స్థానిక ఉపాధి అవకాశాలు ఈ విధంగా పెరుగుతాయి.ప్రజల విశ్వాసం కూడా ఇదే సందర్భంలో పెరుగుతుంది. ప్రధాన మంత్రి స్థాయిలో కేంద్ర నాయకుడు హాజరై, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వ దృష్టి స్పష్టత చూపడం వల్ల స్థానికులు, వ్యాపార వర్గం, రైతులు భవిష్యత్తులో మరింత ఆర్థిక, సామాజిక ప్రగతికి ఆసక్తిగా ఉండటానికి ప్రేరణ పొందుతారు. ప్రజలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా తమకు చేరుతాయని, కొత్త ఆర్థిక అవకాశాలు వస్తాయని విశ్వసిస్తారు.

ఇలాంటి హాజరు స్థానిక స్థాయిలో కూడా ఒక గర్వ భావనని, ఆత్మవిశ్వాసాన్ని పుట్టిస్తుంది. %మీవీజు% యాజమాన్యాలు, చిన్న వ్యాపారులు, రైతులు ఇలా ఒక కేంద్ర నాయకుడి ప్రత్యక్ష దృష్టి లభించడం ద్వారా తమ వ్యాపారం, ఉత్పత్తులు, సేవలు మరింత విలువ పొందుతాయని భావిస్తారు. పెట్టుబడులు, కొత్త ప్రాజెక్టులు, పరిశ్రమలు, హరిత ఉత్పత్తుల వ్యాపారం ఇలా అన్ని రంగాలలో సానుకూల వాతావరణం ఏర్పడుతుంది.

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక హాజరు రాష్ట్రానికి ఒక సంకేతం బీ"ఆంధ్రప్రదేశ్ కేంద్ర దృష్టిలో ఉన్న రాష్ట్రం" అని. ఎం ఎస్ ఎం ఈ రంగం, వ్యాపార, పారిశ్రామిక రంగం, రైతులు, వినియోగదారులు, రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రతీ ఒక్కరు ఈ సంకేతాన్ని సానుకూలంగా తీసుకుంటారు. ఇది కేవలం ఒక వేడుకగా కాకుండా, ఆర్థిక వృద్ధికి పునాది రాయిగా మారి, పెట్టుబడులను ఆకర్షించే, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే ఘట్టం అవుతుంది.

కర్నూల్లో జరిగిన జీఎస్టీ 2.0 ఉత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ హాజరు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక దిశను మార్పు చేసే ముఖ్య సందర్భంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ రంగం, వ్యాపారులు, రైతులు, సాధా రణ ప్రజలు లబ్ధి పొందనున్నారు. మోదీ హాజరు కేవలం ప్రతిష్టాత్మకంగా కాక, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల చూపిస్తున్న ప్రత్యేక దృష్టిని సూచిస్తుంది. ఇది పెట్టుబడిదారులు, పరిశ్రమలకు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడానికి ప్రేరణగా మారుతుంది.

ప్రధాని హాజరు రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తుంది. కొత్త పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, చిన్న పరిశ్రమలు ఈ అవకాశాలను గమనించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రేరణ పొందుతాయి. దీని వలన కొత్త ఉపాధి అవకాశాలు, రైతులు, స్థానిక వ్యాపారులు మరియు పరిశ్రమలకు ఆర్థిక లాభాలు లభిస్తాయి. జీఎస్టీ 2.0 ద్వారా పన్ను విధానం సరళతరం కావడం, ఎం ఎస్ ఎం ఈ లకు తక్షణ రాయితీలు లభించడం, లావాదేవీలు సులభతరం కావడంబీఇవన్నీ ఏర్పడే ఆర్థిక వాతావరణాన్ని మరింత బలపరుస్తాయి.

ప్రజలకు కూడా ఇది ఆర్థిక ప్రయోజనాలను మాత్రమే అందించదు. కేంద్ర స్థా యి నాయకుడి ప్రత్యక్ష హాజరు వల్ల వారు ప్రభుత్వ పథకాలపై విశ్వాసాన్ని పెంపొందిస్తారు. భవిష్యత్తులో కొత్త పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణ, వ్యవసాయ, వాణిజ్య, విద్య, ఆరోగ్య రంగాల్లో మార్పులు మరింత వేగవంతం అవుతాయని వారికి స్పష్టమవుతుంది. స్థానికులు, వ్యాపారులు, రైతులు తమ కృషి, ఉత్పత్తులు, పెట్టుబడులు కేంద్ర దృష్టిలో ఉన్నాయని భావించి మరింత ఉత్సాహపూరితంగా ప్రగతికి తోడ్పడతారు.మోదీ హాజరు, జీఎస్టీ 2.0 ప్రారంభం ద్వారా ఏర్పడిన ఈ వాతావరణం రాష్ట్రానికి పొడిగిన ఆర్థిక లాభాలు మరియు భవిష్యత్తు అవకాశాలను అందిస్తుంది. కొత్త పరిశ్రమలు, ఎం ఎస్ ఎం ఈ విస్తరణ, రవాణా, వాణిజ్య, వ్యవసాయ, విద్య, ఆరోగ్య రంగాల్లో కొత్త ప్రాజెక్టులు ఏర్పడతాయి. ఇది కేవలం ఒక వేడుక కాకుండా, రాష్ట్ర ఆర్థిక నిర్మాణానికి పునాది వేస్తూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశలో ఒక ఘట్టంగా నిలుస్తుంది. ఈ విధంగా, ప్రధాని మోదీ హాజరు మరియు జీఎస్టీ 2.0 ప్రారంభం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తులో నిరంతర ఆర్థిక వృద్ధి, పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి, ప్రజల లాభాలు అనే పునాది కట్టేలా పనిచేస్తుందని స్పష్టమవుతుంది. కర్నూల్ లో జరిగిన జీఎస్టీ 2.0 ఉత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ హాజరు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఒక కీలక అవకాశంగా మారింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక రంగం, వ్యాపారులు, రైతులు, సాధారణ ప్రజలు ప్రత్యక్ష లాభాలను పొందగలుగుతారు. ప్రధాన మంత్రి మోదీ హాజరు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక దృష్టిని సూచిస్తూ, పెట్టుబడిదారులు, పరిశ్రమలు ఈ ప్రాంతంలో కొత్త పరిశ్రమలు, వ్యాపార కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రేరణ పొందుతారు. కర్నూల్ జిల్లాలో వాణిజ్య, పారిశ్రామిక రంగం ఇప్పటికే అభివృద్ధి చెందుతూ ఉండగా, ప్రధాని హాజరు ఈ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది. కొత్త పరిశ్రమలు, వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాలు, స్థానిక ఉత్పత్తుల వ్యాపార కేంద్రాలు ఏర్పడటం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రైతులు, ఎం ఎస్ మ ఈ వ్యాపారులు, స్థానిక వ్యాపార సంస్థలు కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న ఆర్థిక మార్గదర్శకత్వం, పన్ను సౌకర్యం, రాయితీలు వంటి అంశాల ద్వారా ప్రత్యక్ష లాభాలను పొందగలుగుతారు. రాయలసీమలోని ఇతర ముఖ్య జిల్లాలు కూడా ఈ ప్రభావాన్ని పొందుతాయి. కడప, అనంతపురం, చిత్తూర్ జిల్లాల్లో పెట్టుబడులు పెరుగుతాయి. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేయడానికి, రవాణా, మార్కెటింగ్ వ్యవస్థలను మరింత బలపర్చడానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయి. ప్రజలకు ఇది నేరుగా లాభాన్ని ఇస్తుంది. వినియోగదారులు సరళమైన పన్ను విధానం, ధరల తగ్గుదల, ఎం ఎస్ ఎం ఈ ఉత్పత్తులను మరింత అందుబాటులో పొందడం, రైతులు మరియు చిన్న వ్యాపారులు పెట్టుబడులకు కొత్త అవకాశాలను పొందడం ద్వారా ఆర్థిక విశ్వాసం పెరుగుతుంది. స్థానికులు తమ ప్రాంతం కేంద్ర దృష్టిలో ఉందని భావించి, కొత్త ఆర్థిక అవకాశాలను సానుకూలంగా స్వీకరిస్తారు.ప్రధాని మోదీ హాజరు మరియు జీఎస్టీ 2.0 ప్రారంభం రాయలసీమ, ముఖ్యంగా కర్నూల్ జిల్లాకు భవిష్యత్తులో పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణ, ఎం ఎస్ ఎం ఈ రంగ అభివృద్ధి, స్థానిక ఉపాధి అవకాశాల పరంగా నిరంతర ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఇది కేవలం ఒక ఉత్సవం కాక, రాష్ట్ర ఆర్థిక నిర్మాణానికి పునాది వేసే, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే ఘట్టంగా మారుతుంది.

కర్నూల్లో జరగబోయే జీఎస్టీ 2.0 ఉత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు ఆంధ్రప్రదేశ్ రాజకీయ వాతావరణాన్ని కూడా ప్రభావితం చేయబోతోంది. ఈ కార్యక్రమం కేవలం ఆర్థిక మరియు ఆహ్లాదకర ఉత్సవం మాత్రమే కాక, ప్రధాన మోదీ, రాష్ట్ర ముఖ్య నాయకులు, ప్రధాన రాష్ట్ర రాజకీయ నేతల మధ్య సంబంధాలను మరింత బలపరచడానికి ఒక వ్యూహాత్మక అవకాశంగా మారింది. ముఖ్యంగా, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి రాజకీయ నేతలతో మోదీ సన్నిహిత సంబంధం బలపడే పరిస్థితులు ఈ సందర్భంగా ఏర్పడుతున్నాయి.

ప్రధాని హాజరు ద్వారా కేంద్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పట్ల చూపుతున్న దృష్టి స్పష్టమవుతుంది. ఇది ప్రత్యేకంగా రాజకీయంగా కూడా బలమైన సంకేతం. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని పార్టీకి, పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి కేంద్ర ప్రభుత్వ మద్దతు బలపడటం, భవిష్యత్తు రాజకీయ వ్యూహాల్లో కీలకంగా మారుతుంది. ఈ సందర్భంగా మోదీ హాజరు, ప్రభుత్వ పథకాల అమలు, పెట్టుబడుల ప్రోత్సాహం, ఎం ఎస్ ఎం ఈ రంగానికి ప్రోత్సాహం వంటి అంశాలను కేంద్ర స్థాయి నాయకుడు వ్యక్తంగా తెలియజేయడం ద్వారా ఈ మూడు నాయకుల మధ్య భవిష్యత్తు పొరపాట్లు తగ్గించి, వ్యూహాత్మక సమన్వయం సాధించవచ్చు.జీఎస్టీ 2.0 ఉత్సవం ద్వారా మోదీ–చంద్రబాబు–పవన్ కల్యాణ్ మధ్య బలమైన రాజకీయ అనుబంధానికి వేదిక ఏర్పడుతుంది. ప్రధానమంత్రి హాజరు ద్వారా బిజెపి –ఆధారిత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో తన స్థానం, ప్రభావం పెంచుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఇది రాష్ట్ర రాజకీయాలలో సమీకృత దిశను ఇచ్చే అవకాశంగా మారుతుంది. స్థానిక, జాతీయ రాజకీయాల మధ్య సౌహార్దాన్ని పెంపొందించి, భవిష్యత్తులో ఏకక ప్రధాన విధానాల అమలు సులభతరం అవుతుంది.

ఈ సందర్భంగా మోదీ హాజరు వెనుక ప్రధాన కారణాలలో ఒకటి ఆంధ్రప్రదేశ్లో బీజేపీ యొక్క భవిష్యత్తు వ్యూహం. రాష్ట్రంలో బలమైన కూటమి ఏర్పాటుకు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం మద్దతు పొందడానికి, ముఖ్య నాయకులతో సమన్వయం సాధించడానికి, భవిష్యత్తు ఎన్నికల దిశలో రాజకీయ బలాన్ని బలోపేతం చేయడానికి ఈ సందర్భం ఒక వ్యూహాత్మక అవకాశం. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులతో సన్నిహిత సంబంధాన్ని బలపరచడం, కేంద్ర మరియు రాష్ట్ర కూటమి బలాన్ని పెంపొందించడం మోదీ గమనించిన ప్రధాన వ్యూహం.

, కర్నూల్లో జరిగిన జీఎస్టీ 2.0 ఉత్సవం కేవలం ఆర్థిక లాభాలకు మాత్రమే కాక, రాజకీయ పరంగా కూడా ప్రధాన మంత్రి మోదీ మరియు రాష్ట్ర నాయకుల మధ్య బలమైన అనుబంధాన్ని, కేంద్ర–రాష్ట్ర వ్యూహాన్ని, భవిష్యత్తులో బలమైన కూటమి ఏర్పాటును బలోపేతం చేస్తుంది. రాష్ట్రంలో బిజెపి తన రాజకీయ ప్రాధాన్యతను పెంచుకోవడం, కేంద్రం రాష్ట్రంతో సమన్వయం, పెట్టుబడులు, పన్ను వ్యవస్థ ద్వారా తన సామర్థ్యాన్ని ప్రదర్శించడం ఈ సందర్భం ప్రధాన లక్ష్యంగా ఉంది.

కర్నూల్లో జరగబోయే జీఎస్టీ 2.0 ఉత్సవం, ప్రధానమంత్రి మోదీ హాజరు, కేంద్ర–రాష్ట్ర సంబంధాల బలపరచడం, స్థానిక ఆర్థిక, రాజకీయ వాతావరణంలో కొత్త మార్పులను సృష్టించడం ద్వారా ఆంధ్రప్రదేశ్కి ఒక ప్రత్యేక సందర్భాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా ఎం ఎస్ ఎం ఈ రంగం, చిన్న వ్యాపారులు, రైతులు, వినియోగదారులు నేరుగా లబ్ధి పొందుతారు. అలాగే, ప్రధాన నాయకుల మధ్య సన్నిహిత సంబంధాలు బలపడడం, కేంద్రం–రాష్ట్ర సమన్వయం, భవిష్యత్తు పెట్టుబడులు మరియు రాజకీయ వ్యూహాలలో స్థిరత్వం ఏర్పడడం వంటి పలు విభిన్న ప్రయోజనాలను రాష్ట్రానికి అందిస్తుంది. కాబట్టి జీఎస్టీ 2.0 ఉత్సవం కేవలం ఆర్థిక సంస్కరణగా మాత్రమే కాక, రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక రంగాల్లో ఆంధ్రప్రదేశ్కి సంకేతాత్మక, ప్రేరణాత్మక ఘట్టంగా నిలుస్తుందని స్పష్టంగా చెప్పవచ్చు.

# పేదరికం నిర్మూలనకి విధానాలతో కూడిన పరిష్కారం అవసరం



- ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనది
- అయినా అవకాశాల లేమి తక్కువ వేతనాలకే పనిచేయాల్సి రావడం దురదృష్టం
- వారసత్వంగా మన పిల్లలకు విషవలయంలా సంక్రమిస్తున్న పేదరికం
- గత దశాబ్దకాలంలో 13.5 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడటం గొప్ప విజయం
- కానీ తక్కువ వేతనాల అసంఘటిత రంగ ఉద్యోగాలతో మళ్లీ పేదరికంలో జారే ఆస్కారం

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

విశ్వగురువు'గా అవతరించడానికి భారతదేశం వేస్తున్న అడుగులు, ప్రపంచ వేదికపై సాధిస్తున్న ఆర్థిక వృద్ధి ప్రతి భారతీయుడికి గర్వకా రణమే. మన దేశం నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచింది. అంతరిక్ష పరిశో ధనలలో, సాంకేతిక రంగాలలో మన విజయాలు అద్భుతం. మెరిసే ఆకాశహర్మ్యాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, డిజిటల్ విప్లవం గురించి మనం గర్వంగా మాట్లాడుకుంటాం. అయితే, ఈ వేగ వంతమైన ఆర్థిక వృద్ధిలో, మన దేశంలో ఒక గణనీయమైన వర్గం ఇప్ప టికీ పేదరికంలోనే జీవిస్తోంది. పేదరికం అనేది కేవలం డబ్బు లేకపోవ డం మాత్రమే కాదు. అది అవకాశాల లేమి. మంచి చదువు లేకపోవడం వలన తక్కువ వేతనాలకే పనిచేయాల్సి రావడం, తద్వారా అదే పేదరికం మళ్ళీ వారి పిల్లలకు సంక్రమించడం అనేది ఒక విషవలయంలా మారి ంది. మన దేశం గురించి మనం గొప్పగా చెప్పుకునేటప్పుడు, కడుపు నిండా తిండి దొరకని బాల్యాన్ని, సరైన వైద్యం అందక బాధపడుతున్న వృద్ధులను, కూలికి వెళ్లినా కనీస అవసరాలు తీరని దినసరి కూలీలను మనం ఎలా విస్మరించగలం? "ఎన్ని కష్టాలొచ్చినా ఓర్చుకుందాం" అని ఆశగా బతికే మన సామాన్య ప్రజల నిరీక్షణ ఎప్పుడు తీరుతుంది? అభివృద్ధి సంపన్నులకు మాత్రమే పరిమితమైతే, అది అసమానతలకు ఆజ్యం పోసి సమాజ పునాదులను బలహీనపరుస్తుంది.

**బహుముఖ పేదరిక నిర్మూలనలో పురోగతి:** గత దశాబ్దంలో పేదరికాన్ని తగ్గించడంలో భారతదేశం గణనీయమైన పురోగతి సాధించింది అనడంలో సందేహం లేదు. బహుముఖ పేదరిక సూచీ 2015–16 నుండి 2019–21 మధ్యకాలంలో దేశంలో దాదాపు 13.5 కోట్ల మంది పేదరికం నుంచి బయటప డ్డారు. ఇది ఒక గొప్ప విజయం. ఈ సూచీ పేదరికాన్ని కేవలం ఆదాయం లేకపోవడం కాకుండా, విద్య,ఆరోగ్యం, జీవన ప్రమాణాలు వంటి 12 అంశాలలో ఉండే లేమిని పరిగణనలోకి తీసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిష్పత్తి 32.59% నుండి 19.28%కి తగ్గగా, పట్టణ ప్రాంతాలలో ఇది 8.65% నుండి 5.27%కి తగ్గింది. గ్రామీణ భారతదేశంలో వేగవంతమైన పురోగతి కనిపిస్తున్నప్పటికీ పట్టణ ప్రాంతాలతో పోలిస్తే పేదరికం తీవ్రత గ్రామాలలోనే అధికంగా ఉంది. అయినప్పటికీ, నివేదికలు ఆశాజనకంగా ఉన్నా, వాస్తవ సంఖ్యలు మన ముందు ఇంకా పెద్ద సవాలును ఉంచుతున్నాయి. 2023లో విడుదలైన అంతర్జాతీయ బహుముఖ పేదరిక సూచీ ప్రకారం, భారతదేశంలో ఇప్పటికీ 23కోట్ల పైగా ప్రజలు బహుముఖ పేదరికంలో ఉన్నారు. అంతేకాక, ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం, రోజుకు 2.15 డాలర్లు కంటే తక్కువ ఆదాయంతో జీవించే 'తీవ్ర పేదరికం'లో ఉన్నవారి సంఖ్య 2024 నాటికి సుమారు 12.9 కోట్లుగా ఉండవచ్చని అంచనా. ఈ గణాంకాలు చూస్తే అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే మన లక్ష్యం సాకారం కావాలంటే ఇంకా ఎంత దూరం ప్రయాణించవలసి ఉంటుందో స్పష్టమవుతుంది.

**అసమానతలు – అభివృద్ధికి అడ్డుగోడ:** పేదరికం, అసమానత అనేవి ఒకే నాణేనికి రెండు వైపులాంటివి. అధిక ఆర్థిక వృద్ధి, జిడిపి వృద్ధిసాధిస్తున్నప్పటికీ, ఆ వృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందడం లేదు. దేశంలో సంపద కేంద్రీకరణ పెరిగింది. పారిశ్రామిక, సేవారంగాల వృద్ధి ఎక్కువ మందికి ఉద్యోగాలను సృష్టించినప్పటికీ, ఆ ఉద్యోగాలు ఎక్కువగా తక్కువ వేతనాలు ఇచ్చే అసంఘటిత రంగంలోనే ఉన్నాయి. దీని ఫలితంగా, పేదరికం నుంచి బయటపడిన వారు కూడా సులభంగా తిరిగి పేదరికంలోకి జారిపోయే 'దుర్బలత్వం' అనే ప్రమాదకర పరిస్థితిలో ఉన్నారు. సుమారు 18.7% మంది ప్రజలు అంటే 26 కోట్లకు పైగా బహుముఖ పేదరికానికి గురయ్యే ప్రమాదంలో ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి.

**విధానాలతో పరిష్కారాలు:** ప్రభుత్వాలు పేదరికాన్ని నిర్మూలించడానికి అనేక సంక్షేమ పథకాలను ఉదాహరణకు, ఉచిత రేషన్, ఆవాస్ యోజన వంటివి అమలు చేస్తున్నాయి. ఈ పథకాలు నిస్సందేహంగా కోట్ల మందికి తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చాయి. అయితే కేవలం తాత్కాలిక సహాయం కాకుండా పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించడానికి మూల కారణాలపై దృష్టి సారించాలి. నాణ్యమైన విద్య పేదరికం నుంచి బయటపడటానికి అత్యంత శక్తివంతమైన సాధనం. పాఠశాలల్లో నమోదు శాతం పెంచడం మాత్రమే కాక, నాణ్యమైన బోధన అందించాలి. యువతకు మార్కెట్ అవసరాలకు తగిన నైపుణ్య శిక్షణ కల్పించాలి. వ్యవసాయ రంగం నుండి పరిశ్రమలు, సేవల రంగానికి మారుతున్న శ్రామిక శక్తికి తగినన్ని, మెరుగైన వేతనాలు ఇచ్చే ఉద్యోగాలు సృష్టించాలి. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా, విద్యుత్, ఇంటర్నెట్ వంటి మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాలి. ప్రతి పౌరుడికి సులభంగా, చౌకగా వైద్య సదుపాయాలు అందేలా చూడాలి. ఎందుకంటే, ఒక్క అనారోగ్య ఖర్చు కూడా ఒక పేద కుటుంబాన్ని మళ్లీ పేదరికంలోకి నెట్టేయగలదు.

**అభివృద్ధికి నిబద్ధత:** పేదరికం లేని భారతదేశం అనేది మనందరి ఉమ్మడి లక్ష్యం.ఇది స్పష్టమైన గణాంక విశ్లేషణ, పారదర్శక విధానాల అమలు, సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలను చేర్చాలనే నిబద్ధత ద్వారానే సాధ్యమవుతుంది. పేదరికాన్ని ఒక రాజకీయ సమస్యగా కాకుండా, మానవతా సమస్యగా, దేశ అభివృద్ధికి అడ్డుకట్టగా పరిగణించాలి. ప్రతి పౌరుడు గౌరవంగా, సురక్షితంగా జీవించే హక్కును కలిగి ఉన్నాడని మనం గుర్తుంచుకోవాలి. ఈ అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా చేరినప్పుడే, మనం నిజమైన అభివృద్ధిని సాధించినట్లు. సమానత్వం మన ఆశయం కావాలి. అది మన చర్యలలో ప్రతిబింబించాలి. ప్రతి భారతీయుడు గౌరవంగా, కడుపునిండా తిని, పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలిగినప్పుడే, మన 'విశ్వగురువు' కీర్తి నిజమవుతుంది. ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు, పౌరులు అందరూ ఏకమై ఈ సమస్యను ఎదుర్కోవాలి. కేవలం దాతృత్వంతోనో పేదరికాన్ని నిర్మూలించలేం. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపే దీర్ఘకాలిక విధానాలు అవసరం. ఈ దిశగా పయనించడానికి, ప్రభుత్వాలు, పౌర సమాజం ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్



## జీ కుటుంబం అవార్డ్ పార్ట్-2: మధుర జ్ఞాపకాల సంబరాలు

తెలుగు ప్రేక్షకుల అభిమాన ఛానల్ జీ తెలుగు, తన వార్షిక మెగా ఈవెంట్ జీ కుటుంబం అవార్డ్స్ 2025ను ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలో భాగంగా పార్ట్-1 ఇప్పటికే ప్రసారమై, స్టార్ల సందడి మధ్య ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు, పార్ట్-2 ప్రసారానికి సిద్ధమవుతోంది. ఈ శుక్రవారం (అక్టోబర్ 17) మరియు శనివారం (అక్టోబర్ 18) సాయంత్రం 5 గంటలకు జీ తెలుగులో ఈ గ్రామర్ నైట్ ప్రసారమవుతుంది. ఈ ప్రత్యేక సందడిలో ఎన్నో అద్భుతమైన ప్రదర్శనలు ఉంటాయి. ప్రముఖ నటీనటుల రొమాంటిక్ పాటలు, దశావతారం ఆధారంగా డ్యాన్స్, చిరంజీవి పాటలపై సుధీర్ మరియు సీరియల్ హీరోయిన్ల డ్యాన్స్, ఫరియా అబ్దుల్లా బెల్లీ డ్యాన్స్ వంటి ప్రత్యేక ప్రదర్శనలు మెప్పిస్తాయి. యజమానులు రవి %ల% సుధీర్ తమ సాధారణ చిలిపితనంతో అలరిస్తారు. అదనంగా, ఆసక్తికరమైన – హృదయాన్ని తాకే క్షణాలు సందడి చేస్తాయి – ఆటో విజయశాంతి ఫేమ్ స్వామినాథన్ తన కలల గర్ల్‌కి పాట పాడితాడు, దీప్తి మనేక్ వధువు రవి చేస్తారు, జంటలు వినోదంగా తమ భాగస్వాములను ఎత్తుకొని పోటీ పడతారు. సాయి కిరణ్–జయశ్రీ జంట భావోద్వేగ గీతాలతో ఆకట్టుకుంటారు. యస్వంత్ తల్లిదండ్రులకు అర్పించిన ఘన నివాళి హృదయాన్ని కదిలిస్తుంది. ఇంకా సారెగామప గాయకుల మ్యూజికల్ రోస్ట్, మంచు మనోజ్ తన భార్యకు అర్పించిన పాట, డ్రామా జూనియర్స్ ఛైల్డ్ స్టార్స్ స్కిట్ మరియు రాజా అవార్డ్ స్పూఫ్ తో హాస్యం పండించనున్నారు. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-2 ఒక మధురమైన సంబరంగా ఉండబోతుంది ు అందాన్ని, అనుబంధాన్ని, వినోదాన్ని ఓ మజిలీగా జతచేస్తూ, తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే ఆకర్షణీయమైన ప్రదర్శనలు, హృదయాన్ని కదిలించే క్షణాలు మరియు మరపురాని అనుభవాలతో నిండిన నక్షత్రాలతో నిండిన రాత్రి. శుక్రవారం, శనివారం సాయంత్రం 5 గంటలకు చూడడం మర్చిపోకండి – జీ తెలుగు లో మాత్రమే!




## అమరావతిలో మహిళా ఆధారిత ఈవీ మోటార్స్ ప్రారంభం



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని స్థిరమైన అభివృద్ధి మార్గంలో తీర్చిదిద్దే లక్ష్యంతో, హైదరాబాదు ఆధారిత ఈటీవో మోటార్స్ సంస్థ, ఏపీ సీఆర్‌డీఏతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం మహిళా డ్రైవర్లతో నడిచే విద్యుత్ మూడుచక్ర వాహనాలను ప్రారంభించారు. అమరావతిలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించి, ఈ కొత్త రవాణా విధానాన్ని జాతికి అంకితమిచ్చారు. మహిళల సాధికారతకు పెద్ద పీట వేసే ఈ కార్యక్రమం ద్వారా, సమీప గ్రామాల నుండి నగరానికి ప్రయాణించే ప్రజలకు సౌకర్యవంతమైన, హరిత వాతావరణం కలిగిన ప్రయాణ అవకాశాలు అందించబడతాయి. మహిళా డ్రైవర్లను ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి, ఉద్యోగాల్లో నియమించడం జరిగింది. ఈవీ వాహనాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబులు కావడం మాత్రమే కాకుండా, పర్యావరణానికి మేలు చేయడంలో భాగస్వాములు అవుతున్నారు. ఈటీవో మోటార్స్ చేపట్టిన మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ విధానం ద్వారా మూడుచక్ర వాహనాలు, కారు వాహనాలు, షటిల్ బస్సులు కలిపి పనిచేస్తాయి. మొదటి దశలో 300 విద్యుత్ మూడుచక్ర వాహనాలు, 100 విద్యుత్ కార్లు, 20 షటిల్ బస్సులు ప్రవేశపెట్టబడ్డాయి. ఏకీకృత టికెట్ వ్యవస్థ ద్వారా ప్రయాణికులు వివిధ రవాణా మాధ్యమాలను ఒకే టికెట్‌తో ఉపయోగించవచ్చు. ఈ కార్యక్రమం దిశగా వరకు మహిళలు మరియు మరిన్ని పట్టణ వర్గాలకు ఉపాధి అవకాశాలు, సూక్ష్మ పారిశ్రామికాభివృద్ధి అవకాశాలను అందిస్తుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంఏ%ుడి మంత్రి పి. నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు ఐఏఎస్ సహకారం కీలకంగా నిలిచింది.

## భారతదేశంలో కోపోజ్జో ప్రారంభం

Bristol Myers Squibb

భారతదేశంలో బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్ సంస్థ (మావాకామ్టెన్) ఔషధాన్ని ప్రారంభించింది. ఇది న్యూయార్క్ హార్ట్ అసోసియేషన్ క్లాస్ 2–3 సింప్టోమాటిక్ అబ్‌స్ట్రక్టివ్ హైపర్ట్రోఫిక్ కార్డియోమయోపతి (ఓహెచ్‌సీఎం) ఉన్న వయోజనుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన మొట్టమొదటి, ఏకైక ఓరల్ మైయోసిన్ ఇన్హిబిటర్. సాధారణంగా వారసత్వంగా వచ్చే ఈ గుండె వ్యాధి ప్రపంచవ్యాప్తంగా 500 మందిలో ఒకరిని ప్రభావితం చేస్తుంది. భారతదేశంలో సుమారు 2.8 మిలియన్ల మంది ఈ వ్యాధితో జీవిస్తుండగా, వారిలో ఎక్కువ మంది రోగ నిర్ధారణ చేయించుకోలేరు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలు లక్షణాల ఉపశమనానికే పరిమితమై ఉండగా, కోపోజ్జో వ్యాధి అంతర్లీన కారణాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తుంది. మావాకామ్టెన్‌కు మార్చి 6, 2025న సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి ఆమోదం లభించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 50కి పైగా దేశాల్లో దీనికి మార్కెటింగ్ అనుమతులు లభించాయి. రెండు దశ 3 క్లినికల్ అధ్యయనాల్లో దీని సమర్థత, భద్రత స్పష్టమైంది. కొంతమందిలో తాత్కాలిక ఎజెక్షన్ ఫ్రాక్షన్ తగ్గుదల కనిపించినా, తరువాత కోలుకున్నారు. బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్ భారతదేశంలో కార్డియాలజీ విభాగానికి ఇది ఒక కీలక ప్రగతి అని తెలిపింది. ఇప్పుడు ఓహెచ్‌సీఎం ఉన్న రోగులకు లక్ష్యబద్ధమైన, ఆశాజనకమైన, ఫస్ట్–ఇన్–క్లాస్ చికిత్స అందుబాటులో ఉంది.

### యువతను రక్షించండి: స్మోక్‌ఫ్రీ ఇండియా సీఐపీ11కి పిలుపు




స్మోక్‌ఫ్రీ ఇండియా, వాషింగ్టన్‌లో జరగబోయే సీఓపీ11సమావేశానికి ముందు, భారత యువతలో పెరుగుతున్న పొగాకు వినియోగాన్ని అరికట్టేందుకు నాలుగు ముఖ్యమైన చర్యలను ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ప్రతి రోజు 5,500 మంది పిల్లలు పొగాకు వినియోగించడం ప్రారంభిస్తుండటం, టీనేజ్ సమయంలో అధిక శాతం యువత పొగతాగడాన్ని కొనసాగించడం వంటి భయానక గణాంకాలను వెలుగులోకి తెచ్చింది. సాంప్రదాయ పొగాకు వల్ల ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, విద్యాసంస్థల వద్ద నిషేధాలను అమలు చేయడం, రుచులు కలిగిన ఉత్పత్తులపై నిషేధం, విస్తృత నివారణ కార్యక్రమాలు వంటి చర్యలను స్మోక్‌ఫ్రీ ఇండియా కోరుతోంది. ఇక, యువతలో విరమణకు తోడ్పడేలా పాఠశాలలు, క్లినిక్‌లలో కౌన్సెలింగ్ ప్రారంభించడం, పీర్ ఆధారిత ప్రోగ్రాంలను ప్రోత్సహించడం, డిజిటల్ టూల్స్ అందుబాటులో ఉంచడం వంటి మార్గాలను సూచించింది. అంతేగాక, మైనర్లకు రక్షణ కల్పించే నియంత్రణలతోపాటు పెద్దలకు హానికరమైన పొగాకు ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలు అందించాలన్నదే మరో ప్రధాన డిమాండ్. ప్రభుత్వ పథకాల్లో పొగాకు కంపెనీల పాత్రను తొలగించి, ఆర్థిక మౌలిక అడ్డంకులను తొలగించాలని కూడా స్మోక్‌ఫ్రీ ఇండియా అభిప్రాయపడింది. మొత్తం మీద, ఈ సూచనలు యువతను పొగాకు వ్యసనం నుండి రక్షించడంలో కీలకపాత్ర పోషించనున్నాయి.

### తెలంగాణలో అమెజాన్ పండుగ ఉత్సవానికి భారీ స్పందన

తెలంగాణలో అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025కి వినియోగదారులు, విక్రేతల నుంచి భారీ స్పందన లభించింది. హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రీమియం టీవీలు, స్మార్ట్‌ఫోన్‌లు, ఫ్యాషన్, బ్యూటీ, కిచెన్ వస్తువులు, నిత్యావసరాలపై కొనుగోళ్లు ఉత్సాహం పెరిగింది. అమెజాన్ బజార్‌లో ఆర్డర్లు 26 రెట్లు, కొత్త కస్టమర్లు 4.5 రెట్లు పెరగగా, హైదరాబాద్‌లో మాత్రమే ఆర్డర్లు 38 రెట్లు పెరిగాయి. 20 వేల రూపాయలపైగా ఉన్న మొబైల్‌లు, 55 అంగుళాలపైగా ఉన్న టీవీలు మంచి వృద్ధిని నమోదు చేయగా, కిచెన్ వస్తువులు 4 రెట్లు, కుర్తీలు 7 రెట్లు అధికంగా అమ్ముడయ్యాయి. అమెజాన్ ఫ్రెష్, బ్యూటీ, ఫ్యాషన్, హోమ్ అప్లయన్సుల విభాగాల్లో భారీ డిమాండ్ కనిపించింది. పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో చిన్న మధ్యతరహా వ్యాపారాలకూ అమెజాన్ ద్వారా రూ.1 కోటి విలువైన అమ్మకాలు సాధించడం విశేషం.

### పవర్ మెక్ ప్రాజెక్ట్స్‌కు ₹2500 కోట్లు విలువైన బీహెచ్‌ఈఎల్ ఆర్డర్

తెలంగాణలోని మంచిర్యాల జిల్లా, జైపూర్ మండలం, పెగడపల్లిలో ఉన్న సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (1x800 మెగావాట్ల స్టేజ్–2) విస్తరణలో భాగంగా, భారత హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఈఎల్) నుంచి పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ₹2500 కోట్ల విలువైన బెలెన్స్ ఆఫ్ ప్లాంట్ పనులను ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్స్ట్రక్షన్ ఆధారంగా అందుకుంది. 38 నెలల వ్యవధిలో పూర్తయ్యే ఈ ప్రాజెక్టులో కోల్, బయోమాస్ హ్యాండ్లింగ్, యుటిలిటీస్, ఫైర్ ప్రొటెక్షన్, వాటర్ ట్రీట్‌మెంట్, అసోసియేటెడ్ సివిల్, ఎలక్ట్రికల్ పనులు ఉంటాయి. కంపెనీ చైర్మన్ సజ్జ కిశోర్ బాబు ప్రకారం, ఇది తమ ఈపీసీ సైపుణ్యాలను బలోపేతం చేస్తుంది మరియు దేశ శక్తి భద్రత లక్ష్యానికి తోడ్పడుతుంది.

### హైదరాబాద్‌లో "అభయ డ్రైవ్" ప్రారంభం, వృద్ధులకు సురక్షిత నగరం



అన్వయ కేర్ 10వ వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లో "అభయ డ్రైవ్" ను ప్రారంభించింది. ఇది హైదరాబాదును భారతదేశంలో మొదటి సీనియర్ సిటిజన్ ఫ్రెండ్లీ నగరంగా మార్చేందుకు లక్ష్యంతో ఒక కీలక క్షేత్రం. అన్వయ భారతదేశంలో తొలి ఎఐ, ఐఓటి ఆధారిత వృద్ధ సంరక్షణ ప్లాట్‌ఫాం, 30,000కి పైగా వృద్ధులను హైదరాబాద్‌లో సహాయం చేస్తోంది. అభయ డ్రైవ్ ద్వారా రిమోట్ పేషెంట్ మానిటరింగ్, అత్యవసర స్పందన వ్యవస్థతో వృద్ధులకు ఎమర్జెన్సీ సేవలు అందించి, వారి భద్రత, స్వతంత్రతను పెంపొందించేందుకు దోహదపడుతుంది. సీనియర్ స్మార్ట్‌వాచ్ ద్వారా ఆరోగ్య సమాచారాన్ని 24/7 ట్రాక్ చేసి, అత్యవసర కమాండ్ సెంటర్ ద్వారా తక్షణ సహాయం అందించబడుతుంది.

## రెండోరోజూ అదే దూకుడు..

### భారీ లాభాల్లో సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మళ్లీ లాభాల బాట పట్టాయి. వరుసగా రెండోరోజూ భారీ లాభాల్లో ముగిశాయి. త్రైమాసిక ఫలితాలపై సానుకూల దృక్పథం, ఎఫ్‌ఐఐల కొనుగోళ్లు సెంటిమెంట్‌ను బలపరిచింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్‌ఎంసీజీ, ఆటోమొబైల్ షేర్లు ప్రధానంగా రాణించాయి. దీంతో సెన్సెక్స్ ఓ దశలో వెయ్యి పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 25,600 మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ గడిచిన రెండు సెషన్లలో రూ.7 లక్షల కోట్లు పెరిగి రూ.467 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,794.79 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,605.43) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 83,615.48 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 862.23 పాయింట్ల లాభంతో 83,467.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 261.75 పాయింట్ల లాభంతో 25,585.30 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.83గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఇన్ఫోసిస్ షేర్లు మినహా మిగిలిన అన్ని కంపెనీల షేర్లు లాభపడ్డాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62.16 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4240 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## భారతి ఎయిర్టెల్-ఐబిఎం క్లౌడ్ భాగస్వామ్యం



భారతి ఎయిర్టెల్, భారతదేశంలోని ప్రముఖ టెలికాం సేవల సంస్థ, ఐబిఎం తో భాగస్వామ్యం ప్రకటించి తన ఎయిర్టెల్ క్లౌడ్ సేవలను మరింత శక్తివంతం చేసుకోనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఎయిర్టెల్ క్లౌడ్ అధిక భద్రత మరియు నమ్మకమైన డేటా నిల్వతో పాటు ఐబిఎం యొక్క ఆధునిక క్లౌడ్ పరిష్కారాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మద్దతు పొందుతాయి. ఈ భాగస్వామ్యంతో, నియంత్రిత పరిశ్రమలలో పనిచేసే సంస్థలు తమ ఏఐ పనులను మరింత సులభంగా నిర్వహించగలుగుతాయి. ఎయిర్టెల్ క్లౌడ్ వినియోగదారులు ఐబిఎం పవర్ సిస్టమ్స్ సేవలను ఆన్-డిమాండ్ గా పొందగలరు, ముఖ్యంగా బ్యాంకింగ్, ఆరోగ్య, ప్రభుత్వ రంగాలకు సంబంధించిన అప్లికేషన్ల కోసం ఇది అనుకూలంగా ఉంటుంది. భాగస్వామ్యం ద్వారా ఎయిర్టెల్ భారతదేశంలో తన డేటా కేంద్రాల సంఖ్యను నాలుగు నుండి పది వరకు పెంచి, ముంబై మరియు చెన్నైలో రెండు కొత్త మల్టీజోన్ రీజియన్స్ ఏర్పాటుచేస్తోంది. ఈ ఆధునిక డేటా కేంద్రాలు భారతీయ సంస్థలకు గ్లోబల్ ప్రమాణాలతో సమానమైన సేవలను అందిస్తాయి. ఐబిఎం పవర్ ఎక్స్ మరియు రెడ్ హాట్ ఓపెన్ షిఫ్ట్ వంటి టెక్నాలజీలతో సహా, క్లౌడ్ పరిసరాల్లో ఏఐ ఆధారిత పనులను మరింత వేగవంతం చేయగల సామర్థ్యం సెంచనుంది. ఈ భాగస్వామ్యం భారతీయ సంస్థలకు డిజిటల్ విప్లవాన్ని వేగవంతం చేయడానికి, భవిష్యత్ సాంకేతికతలకు సన్నద్ధం కావడానికి సహాయపడుతుంది.

## స్వర్ణం కొనుగోలుకు సులభ మార్గాలు -పేటీఎం




ధనత్రయోదశివార్షికోత్సవానికి పేటీఎం ద్వారా స్వర్ణం కొనుగోళ్లు మరింత సులభం, సురక్షితం అయింది. పేటీఎం డిజిటల్ గోల్డ్ ద్వారా మీరు 24 క్యారెట్ స్వచ్ఛ స్వర్ణాన్ని కేవలం ₹51 నుంచి కొనుగోలు చేయవచ్చు. మీ స్వర్ణం విలువను సజీవ మార్కెట్ ధరల ఆధారంగా ట్రాక్ చేయవచ్చు, అలాగే మీ గోల్డ్ డేటా డిజిటల్ లాకర్‌లో సురక్షితంగా నిల్వ ఉంటుంది. పేటీఎం గోల్డ్ కాయిన్లు ప్రతి లావాదేవీపై పొందవచ్చు. స్కాన్ అండ్ పే, ఆన్‌లైన్ కొనుగోళ్లు, రీఛార్జీలు, బిల్లుల చెల్లింపులు వంటి ప్రతి లావాదేవీపై మీ గోల్డ్ కాయిన్లు సేకరించి, అవి డిజిటల్ గోల్డ్‌గా మారవచ్చు. 1500 కాయిన్లు చేరిన వెంటనే, వీటిని సులభంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా రోజువారీ చెల్లింపుల సొమ్ము పొదుపుగా మారుతాయి. పేటీఎం ఫైల్ గోల్డ్ ఎస్ఐపి ద్వారా ₹51 నుంచి చిన్న మొత్తాలతో గోల్డ్ పెట్టుబడులు ప్రారంభించవచ్చు. దీని వల్ల ధరలలో మార్పులను సరిచేసుకునే అవకాశాలు ఉంటాయి మరియు పెద్ద మొత్తం పెట్టుబడిని కూడా నిత్య ఉత్పత్తి చేసి, భవిష్యత్తు అవసరాలకు స్వర్ణం పొదుపు చేయవచ్చు. ఇది సిస్టమెటిక్‌గా పొదుపు చేస్తూ ఆర్థిక భద్రతను పెంచుతుంది. ఈ ధంతెరస్‌కలిపే పండుగలో పేటీఎం స్మార్ట్, విశ్వసనీయ ఆప్షన్లతో కుటుంబాలకు సంపదను పెంచుకునే కొత్త మార్గాలను అందిస్తోంది. సులభంగా, ఎప్పుడైనా, ఎక్కడైనా గోల్డ్ కొనుగోలు చేయడం ఇప్పుడు సాధ్యం కావడంతో సంప్రదాయ సంపదను ఆధునిక రూపంలో కొనసాగించవచ్చు.

## టాటా క్యాపిటల్-జూపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ భాగస్వామ్యం

TATA CAPITAL

టాటా క్యాపిటల్ మరియు జూపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ (జెమ్) ఈ–లైట్ కమర్షియల్ వాహనాల (ఇ–ఎల్సివిలు) పై సులభ ఫైనాన్సింగ్ అందించేందుకు ఒప్పందం చేసుకున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా జూపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ కస్టమర్లు తక్కువ కష్టంతో తమ వ్యాపారాల కోసం ఈ వాహనాలు పొందవచ్చు. టాటా క్యాపిటల్, భారతదేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ జెమ్ వాహనాలపై ఫైనాన్సింగ్ పరిష్కారాలు అందిస్తున్నట్లు పేర్కొంది. దీని ద్వారా టాటా క్యాపిటల్ తన వ్యాపార విభాగాలను మరింత విస్తరించుకుంటోంది. జూపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సిఇఒ, గౌరవ్ జలోటా చెప్పినట్లుగా, చిన్న వాహనాల యజమానులు ఈ వాహనాలపై ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. టాటా క్యాపిటల్ సహకారం వలన వినియోగదారులకు ఈ–వాహనాలు సులభంగా అందుబాటులోకి వస్తాయి. జూపిటర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బీజ్ పేరుతో 200 కి.మీ. ప్రయాణం చేసే శక్తివంతమైన ఈ–ట్రక్కులను తయారు చేస్తుంది. ఇవి 1.5 టన్నుల లోడ్ సామర్థ్యం కలిగి, దృఢమైన బ్యాటరీ వారంటీలతో వస్తాయి, భవిష్యత్తులో పర్యావరణాన్ని కాపాడటానికి తోడ్పడతాయి.

## డ్యూరోఫ్లెక్స్ ఐపీఓ డిఆర్‌హెచ్‌పి సెబీకి దాఖలు

DUROFLEX

డురోఫ్లెక్స్ లిమిటెడ్, భారతదేశంలో ప్రముఖ నిద్ర మరియు సౌకర్య పరిష్కారాలు అందించే సంస్థ, మొదటిసారి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) కోసం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) వద్ద డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) దాఖలు చేసింది. 1963లో స్థాపించబడిన ఈ కంపెనీ దేశంలోని టాప్ మూడు మెట్రెస్ సంస్థలలో ఒకటిగా ఉంది. డ్యూరోఫ్లెక్స్, స్లీప్‌వెల్, పెప్స్ రెడ్ వంటి బ్రాండ్‌ల కింద మెట్రెస్, ఫోమ్, ఫర్నిచర్, దిండు మరియు ఇతర బెడ్డింగ్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. 2025 జూన్ 30 నాటికి, డురోఫ్లెక్స్ భారతవ్యాప్తంగా 73 స్వంతంగా నిర్వహించే షాపులు (సీఓసీఓ స్టోర్స్), 5,576 పైగా సాధారణ రీటైల్ దుకాణాలు మరియు శక్తివంతమైన డిజిటల్ ఉనికితో తన సేవలను విస్తరించింది. కంపెనీ ఈ ఐపీఓ ద్వారా ₹183.6 కోట్ల విలువైన కొత్త షేర్లను జారీ చేయనుంది. అలాగే ప్రమోటర్లు మరియు ప్రస్తుత పెట్టుబడిదారులు 2,25,64,569 షేర్లను అమ్మనున్నట్లు ప్రకటించారు. మొత్తంగా అమ్మకానికి వచ్చే షేర్ల వివరాలు తర్వాతి దశలో వెల్లడవుతాయి. ఈ నిధులను ప్రధానంగా నాలుగు ముఖ్యమైన ప్రయోజనాల కోసం వినియోగించనున్నారు: కొత్తగా 120 సీఓసీఓ స్టోర్లు ఏర్పాటు కోసం మూలధన ఖర్చులు, ఇప్పటికే ఉన్న షాపుల మరియు ఫ్యాక్టరీల అద్దె ఖర్చులు, బ్రాండ్ ప్రచారం కోసం మార్కెటింగ్ వ్యయం మరియు సాధారణ సంస్థ అవసరాల కోసం వినియోగించనున్నారు. ఇది సంస్థ మరింత విస్తరణకు, బ్రాండ్ గుర్తింపు పెంచేందుకు సహాయపడుతుంది. టెక్నోపాక్ నివేదిక ప్రకారం, భారతదేశ మెట్రెస్ మరియు కంఫర్ట్ సొల్యూషన్స్ మార్కెట్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. పట్టణీకరణ, పెరుగుతున్న ఆదాయం, ఆరోగ్యంపై అవగాహన పెరగడం మరియు బ్రాండెడ్ ఉత్పత్తుల వైపు వినియోగదారుల మొగ్గు ఈ రంగానికి బలాన్ని ఇస్తున్నాయి. ఈ ఐపీఓకి జేఎమ్ ఫైనాన్షియల్ మరియు మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్ నాయకత్వం వహిస్తున్నాయి.

## భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా, మాంద్యం తర్వాత వృద్ధి ఆశ



పీఎల్ క్యాపిటల్ తాజా "ఇండియా స్ట్రాటజీ రిపోర్ట్" ప్రకారం, ప్రపంచ స్థాయిలో వాణిజ్య ఒత్తిడులు, యుఎస్ టారిఫ్‌లు, హెచ్–1బీ వీసా రుసుముల పెంపు వంటి ప్రతికూలతల మధ్య భారత ఆర్థిక వ్యవస్థ మరియు స్టాక్ మార్కెట్లు బలంగా నిలిచాయి. ఆర్థిక సంవత్సరం 26 బడ్జెట్‌లో పన్ను తగ్గింపులు, వడ్డీ రేట్ల తగ్గింపు, సాధారణ వర్షాలు, మరియు జీఎస్టీ 2.0 అమలు వంటి చర్యలు వినియోగాన్ని పునరుద్ధరించడానికి సహకరిస్తున్నాయని నివేదిక పేర్కొంది. సెప్టెంబరు 22 నుండి అమలైన జీఎస్టీ రేషనలైజేషన్ సెగ్మెంట్‌లో వినియోగ శక్తిని పుంజుకోవడం కనిపించిందని తెలిపింది. ఆర్థిక సంవత్సరం 26 రెండో త్రైమాసికంలో జీఎస్టీ మార్పులు మరియు ట్రేడ్ డీ–స్టాకింగ్ కారణంగా అస్థిరత కనిపించొచ్చని నివేదిక పేర్కొంది. కానీ తదుపరి త్రైమాసికాల్లో వినియోగ వస్తువులు, డిమాండ్ కొనసాగుతుందని అంచనా వేసింది. ప్రభుత్వం రక్షణ, సెమీకండక్టర్లు, అణు విద్యుత్ వంటి రంగాల్లో పెట్టుబడులకు ప్రాధాన్యత ఇస్తుండగా, ప్రైవేట్ రంగ పెట్టుబడులు తిరిగి వేగంగా ప్రారంభం అవుతాయని నివేదిక సూచిస్తోంది. భారత దేశ జీడిపి 2025%–%26 మొదటి త్రైమాసికంలో 7.8% వృద్ధిని నమోదు చేసింది. పెట్టుబడులు, పరిశ్రమలు మరియు సేవల రంగాల్లో బలమైన వృద్ధితో పాటు వినియోగ డిమాండ్ కూడా మద్దతుగా నిలిచింది. నామినల్ టర్మ్స్‌లో జీడీపీ 8.8% పెరిగింది. జీఎస్టీ సేకరణలు, ఈ–వే బిల్లులు, సేవల ఎగుమతులు వంటి హై–ఫ్రీక్వెన్సీ డేటా దేశీయ డిమాండ్ బలాన్ని సూచిస్తున్నాయి. ఆర్‌బిఐ తన ఆర్థిక సంవత్సరం26 వృద్ధి అంచనాను 6.8%కి పెంచింది. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల (జిసిసి) వృద్ధితో భారత్ సేవల ఎగుమతుల్లో ఆధిపత్యాన్ని పెంచుకుంటోంది. ఆర్థిక సంవత్సరం 24లో జిసిసిల ద్వారా 64.6 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చినట్లు నివేదిక తెలిపింది. టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, జనరల్ ఏఐ, సైబర్‌సెక్యూరిటీ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపింది. మార్కెట్ వైపు చూస్తే, పీఎల్ క్యాపిటల్ నిఫ్టీకి 12 నెలల టార్గెట్‌ను 28,781గా నిర్ణయించింది. బ్యాంకులు, ఆటో, మెటల్స్, రిటైల్, కన్స్యూమర్ స్టేపుల్స్ వంటి దేశీయంగా దృష్టి పెట్టే రంగాలు అధ్యధికంగా ప్రదర్శించనున్నట్లు తెలిపింది.

## మక్కాలో కింగ్ సల్మాన్ గేట్ ప్రాజెక్ట్ ప్రారంభం



సౌదీ క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ మక్కా నగరంలో ఒక విశిష్టమైన అభివృద్ధి ప్రాజెక్ట్ అయిన కింగ్ సల్మాన్ గేట్ ప్రారంభాన్ని ప్రకటించారు. ఇది మక్కా నగరం కేంద్రభాగాన్ని ఆధునిక నగరాల సరసన నిలబెట్టే విధంగా రూపొందించబడింది. అల్ మస్జిద్ అల్ హరామ్ సమీపంలో 1.2 కోట్ల చ.అ. ఫ్లోర్ ఏరియాతో ఈ మెగా ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా మస్జిద్ ప్రవేశాలను మెరుగుపరచడం, సేవల నాణ్యతను పెంచడం, హజ్ మరియు ఉమ్రా యాత్రికుల అనుభవాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రవేశం రహదారులు, మాస్టర్‌ప్లాన్, ప్రజా రవాణా వ్యవస్థలకు సులభంగా అనుసంధానమై ఉంటుంది. అంతర్గత, బహిరంగంగా 9 లక్షల మంది ప్రార్థించగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది నివాస, హాస్పిటాలిటీ, వాణిజ్య మరియు సాంస్కృతిక పరమైన అనుభవాలను సమిష్టిగా అందించనుంది. మక్కా యొక్క సంప్రదాయ కట్టడాలను మరియు వారసత్వ ప్రదేశాలను (19,000 చ.మీ.) పరిరక్షిస్తూ ఆధునిక జీవిత ప్రమాణాలతో మేళవించనుంది. ఇది మక్కా నగర ప్రత్యేకతను నిలుపుకుంటూ, ప్రపంచ స్థాయి అనుభూతిని అందించడమే లక్ష్యంగా పని చేస్తోంది. ఈ ప్రాజెక్టును రూఅ అల్ హరామ్ అల్ మక్కీ కంపెనీ అభివృద్ధి చేస్తోంది, ఇది పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (పిఐఎఫ్) అనుబంధ సంస్థ. 2036 నాటికి 3 లక్షల ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ, సౌదీ విజన్ 2030కు తోడ్పాటు అందించనుంది. సుస్థిర అభివృద్ధి, పర్యావరణ హితం, మరియు మక్కా సాంస్కృతిక విలువల పరిరక్షణపై దృష్టి సారించడం ఈ సంస్థ లక్ష్యం.

## హిటాచీ ఏసీ డిజైన్‌లకు రెడ్ డాట్ గౌరవ బహుమతులు




హిటాచీ సంస్థ రూపొందించిన "ఎయిర్‌క్లోసెట్" మరియు "ఎయిర్‌హైవ్" అనే రెండు వైమానిక నియంత్రణ డిజైన్ కాన్సెప్ట్‌లు రెడ్ డాట్ డిజైన్ కాన్సెప్ట్ అవార్డ్ 2025లో గుర్తింపు పొందాయి. ఇందులో "ఎయిర్‌క్లోసెట్"కి "బెస్ట్ ఆఫ్ ది బెస్ట్" బహుమతి లభించగా, "ఎయిర్‌హైవ్"కు డిజైన్ కాన్సెప్ట్ అవార్డు లభించింది. "ఎయిర్‌క్లోసెట్" అనేది నిలువు అల్మారాల్లో ఏసీని సమగ్రపరచే వినూత్న ఆవిష్కరణ కాగా, "ఎయిర్‌హైవ్" అనేది ఆఫీసులు మరియు వాణిజ్య భవనాల కోసం మాడ్యులర్ సైకప్పు టైల్ రూపంలో ఉన్న స్మార్ట్ హెవాక్ వ్యవస్థ. ఈ డిజైన్‌లు గదిలో శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, అంతర్గత అలంకరణలో భాగంగా ఏసీని కలిపి వినియోగదారులకు సౌందర్యం, సౌకర్యాన్ని సమకూర్చేలా రూపొందించబడ్డాయి.

### హైదరాబాద్ జిఏకే వన్ మాల్‌లో చార్లెస్ టిర్విట్ తొలి స్టోర్ ప్రారంభం




ప్రఖ్యాత బ్రిటిష్ మెన్స్‌వేర్ బ్రాండ్ చార్లెస్ టిర్విట్ తమ తొలి హైదరాబాద్ స్టోర్‌ను జిఏకే వన్ మాల్‌లో ప్రారంభించింది. 1986లో లండన్ జెర్మిన్ వీధిలో స్థాపించబడిన ఈ బ్రాండ్, నాణ్యతతో కూడిన శైలిని అందించే దుస్తుల కోసం ప్రఖ్యాతి గాంచింది. 786 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ బుటీక్‌లో బ్రిటిష్ శిల్పకళ, ఆధునిక కలగలిసిన వాతావరణాన్ని అందించారు. ప్రత్యేకమైన ఫిట్లు, స్లీవ్ పొడవులు, కఫ్ ఎంపికలతో చొక్కాలు, సూట్లు, జాకెట్లు, ప్యాంటు, పోలోలు మరియు ఉపకరణాలు లభ్యం. కస్టమర్లకు ఫైలింగ్ సేవలు, ఫిట్ మార్గదర్శకంతో వ్యక్తిగతీకరించిన షాపింగ్ అనుభవం అందించనున్నారు. హైదరాబాద్‌లో ప్రారంభం ద్వారా చార్లెస్ టిర్విట్ తమ భారత విస్తరణలో కీలక అడుగు వేసింది.

## హెచ్‌సిఎల్‌టెక్-జిఎస్ఎంఏ భాగస్వామ్యం




గ్లోబల్ టెక్నాలజీ సంస్థ హెచ్‌సిఎల్‌టెక్, మొబైల్ రంగాన్ని ఏకీకృతం చేస్తున్న జిఎస్ఎంఏతో కలిసి, జిఎస్ఎంఏ ఓపెన్ గేట్‌వే ముందడుగు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అనుసంధానమయ్యాయి. ఇది టెలికాం రంగంలో వినియోగదారుల అనుభవాలను మెరుగుపరచడమే కాక, సిఎస్‌పిలు (కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లు) కోసం కొత్త ఆదాయ అవకాశాలను కల్పిస్తుంది. ఓపెన్ గేట్‌వేలో భాగస్వామిగా చేరిన మొదటి అంతర్జాతీయ టెక్నాలజీ సంస్థగా హెచ్‌సిఎల్‌టెక్ గుర్తింపు పొందింది. ఈ భాగస్వామ్యం ద్వారా హెచ్‌సిఎల్‌టెక్ ప్రోగ్రామబుల్ నెట్‌వర్క్‌లు, ఏఐ సామర్థ్యాలు, మరియు రంగాలవారీగా ఉపయోగకరమైన వాడుకకేసుల రూపంలో తన పరిజ్ఞానాన్ని అందించనుంది. ఇది తయారీ, ప్రభుత్వ రంగం, ఆర్థిక సేవలు, వైద్యం వంటి 10ం రంగాల్లో నెట్‌వర్క్ సామర్థ్యాల వాణిజ్యీకరణకు దోహదపడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా 291 మొబైల్ నెట్‌వర్క్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్న 79కు పైగా ఆపరేటర్ గుంపులతో ఈ కార్యక్రమం మౌలికంగా మారుతోంది. ఈ భాగస్వామ్యం టెలికాం రంగ భవిష్యత్తు నిర్మించే దిశగా కీలకంగా మారనుంది.

### న్యూ హాలాండ్ నుంచి వర్క్‌మాస్టర్ 105 హెచ్‌పిఎస్ క్యాబిన్ ట్రాక్టర్ విడుదల




సిఎన్‌హెచ్ సంస్థకు చెందిన న్యూ హాలాండ్ కంపెనీ, వర్క్‌మాస్టర్ 105 ట్రాక్టర్‌ను హెచ్‌పిఎస్ క్యాబిన్‌తో భారత మార్కెట్లో ప్రారంభించింది. 106 హెచ్‌పీ శక్తి కలిగిన ఈ ట్రాక్టర్, ఐదు వెంట్స్‌తో కూడిన హీటింగ్–ఏసీ వ్యవస్థ ద్వారా అన్ని వాతావరణాల్లో సౌకర్య సౌలభ్యం అందిస్తుంది. శబ్దరహిత ఇంటీరియర్, ఎయిర్–సస్పెన్షన్ సీటు, ధూళి కట్టే ఫ్యాన్ వంటివి దీన్ని విశాలితిలోని, వేడిమిపైన పరిస్థితుల్లోనూ ఉపయోగించదగినదిగా మారుస్తున్నాయి. పాడి కోత తరువాత బేలింగ్, ట్రెంచింగ్, ఫోర్క్ హ్యాండ్లింగ్ వంటి కఠిన పనులకూ ఇది అనువుగా ఉంటుంది. 3,500 కేజీల లిఫ్ట్ సామర్థ్యం, 20 ఫార్వర్డ్ – 20 రివర్స్ గియర్లు పవర్ షటిల్ ట్రాన్స్‌మిషన్ దీన్ని బలమైన పనితీరుకు నిదర్శనంగా నిలిపాయి. ₹35 లక్షల ఎక్స్‌షోరూమ్ ధరతో అందుబాటులోకి వచ్చిన ఈ ట్రాక్టర్ 3 సంవత్సరాలు లేదా 3,000 గంటల వారంటీతో లభిస్తుంది. భారత రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, న్యూ హాలాండ్ ఈ విప్లవాత్మక మోడల్‌తో అధిక శక్తి విభాగంలో తన నాయకత్వాన్ని మరింత బలపరుస్తోంది.

## వివో ఒరిజిన్‌ఓఎస్ 6తో డిజిటల్ అనుభవంలో విప్లవం




వివో సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఒరిజిన్‌ఓఎస్ 6ను ప్రారంభించింది, ఇది మానవ%-%కంప్యూటర్ పరస్పర సంబంధాన్ని కొత్త దశకు తీసుకెళ్లే అధునాతన ఆపరేటింగ్ వ్యవస్థ. మృదుత్వం, రూపకల్పన, కృత్రిమ మేధస్సు అనే మూడు మూల సూత్రాలపై ఇది ఆధారపడింది. కొత్త సాఫ్ట్‌వేర్ వేగవంతమైన యాప్ లాంచ్‌లు, సహజ స్పర్శ అనుభూతి, గమనించదగిన గ్రాఫిక్స్, అంతర్గుంధిత కృత్రిమ మేధస్సుతో కూడిన వ్యక్తిగత సహాయం వంటి ఫీచర్లతో కూడినది. ఒరిజిన్‌ఓఎస్ 6, వినియోగదారులకు మరింత సులభతరమైన, ప్రకృతి స్ఫూర్తిని కూడిన రూపకల్పనను అందించడంతో పాటు, పలు భాషలకు మద్దతుతో ప్రపంచవ్యాప్తంగా విస్తరించబోతోంది. డేటా భద్రత, శక్తి సమర్థత, పరికరాల మధ్య సమన్వయాన్ని కూడా ఇది పటిష్టంగా అందిస్తుంది.

### కింగ్‌ఫిషర్-టీసీఎస్ భాగస్వామ్యం ఏఐ ఆధారిత మార్పులు




టీసీఎస్ 15 సంవత్సరాల సహకారం కొనసాగిస్తూ యూకేలో ప్రముఖ హోమ్ ఇంప్రూవ్‌మెంట్ రిటైలర్ కింగ్‌ఫిషర్‌తో కలిసి 'ఇన్నోవేషన్ అండ్ ఆటోమేషన్ ఆఫీస్'ను ఏర్పాటు చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆటోమేషన్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వినియోగించి, కింగ్‌ఫిషర్ ఆపరేషన్ల సమర్థతను పెంచడం, వ్యయాలను తగ్గించడం లక్ష్యం. టీసీఎస్ యొక్క సాస్ ఆధారిత ఎంటర్‌ప్రైజ్ ఏఐ ప్లాట్‌ఫామ్ మరియు జనరేటివ్ ఏఐ సొల్యూషన్లు కింగ్‌ఫిషర్ ఐటీ వ్యవస్థల్ని ముందస్తుగా యాంత్రిక నిర్వహణను అందిస్తాయి. ఈ భాగస్వామ్యం ద్వారా కింగ్‌ఫిషర్ తన వ్యాపారాన్ని వేగవంతం చేయడంతో పాటు వినియోగదారులకు మెరుగైన అనుభవాలను అందించగలుగుతుంది.

## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 రికార్డులు

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 భారతదేశంలో ఘన విజయంగా ముగిసింది, 276 కోట్ల మంది ఖాతాదారుల సందర్శనలతో అత్యధిక రికార్డు సృష్టించింది. ఈ ఘన విజయంలో 70% మంది టైర్ 2, టైర్ 3 నగరాల నుంచి వచ్చినవారు, వీరి కోసం బ్యాంక్ ఆఫర్లు, జీఎస్టీ తగ్గింపులు మరియు క్యాష్ బ్యాక్ ద్వారా 1000 కోట్ల రూపాయలకి పైగా ఆదా అవకాశాలు అందించబడ్డాయి. ప్రైమ్ సభ్యత్వం కూడా 70% కొత్త సభ్యులతో విస్తరించి, వేగవంతమైన అదే రోజు డెలివరీలు 60% పెరిగాయి.

చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, స్థానిక విక్రేతలు దేశం అంతటా తమ విక్రయాలను రెండింతలు పెంచుకొని భారీ వృద్ధి సాధించారు. డిజిటల్ చెల్లింపులు, ఈఎంఐ పద్ధతులు విస్తృతంగా ఉపయోగించబడ్డాయి. ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, మొబైల్, ఆటోమొబైల్స్ మరియు రోజువారీ అవసరాల విభాగాల్లో భారీ వృద్ధి నమోదు చేయబడింది. అమెజాన్ ఈ ఫెస్టివల్ ద్వారా భారతీయ వినియోగదారుల కొనుగోలు పద్ధతులను మార్చి, వేగవంతమైన, సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందించింది.

# స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం

● గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది. ● ఆత్మనిర్భర్ భారత్‌కు సరికొత్త శక్తిగా ఏపీ
● చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వం లోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ● నారా లోకేష్ సారధ్యంలో పండుగలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం ● కర్నూలులో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ



ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని : కర్నూలు, సూర్య ప్రతినిధి వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ యువత ఎంతో చైతన్య కలిగిన వారని... సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో వెళ్తోందని... కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గురువారం నన్నూరు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. శ్రీశైలంలో మల్లిఖార్జున స్వామి వారిని, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అనంతరం ప్రధాని కర్నూలు చేరుకున్నారు. కర్నూలులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జీఎస్టీ బచత్ ఉత్సవ్ పై ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికకు చేరుకున్న ప్రధానికి మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చిన ముగ్గురు నేతలకు భారత్ మాతాకీ జై అంటూ మువ్వెన్నల జెండాలతో ప్రజలు స్వాగతం పలికారు. బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ..."ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, యువత ఎంతో చైతన్యవంతులు. ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఏపీలో ప్రగతి వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, అమరావతిలు రెండూ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తున్నాయి. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నాను. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్ ఉత్పత్తి కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. ఆత్మనిర్భర్ భారత్ లో ఏపీ కీలకంగా మారింది." అని ప్రధాని అన్నారు.

**ఆంధ్ర ప్రదేశ్ ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేసింది :** "కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏపీ ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం. రాయలసీమ అభివృద్ధితోనే ఏపీ అభవృద్ధి ఉంది. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఏపీ వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి –ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా వచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ తయారవుతోంది. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షిపణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేసే సంస్థ ఏర్పాటు కావడం ముదావహం. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులు కూడా చేసేందుకు ఆస్కారం ఇస్తుంది. ఆపరేషన్ సింధూర్ లో దేశంలో తయారైన ఉత్పత్తుల బలం ఏమిటో చూశాం. కర్నూలును భారత్ డ్రోన్ హబ్ తయారు చేయాలని ఏపీ నిర్ణయించటం సంతోషం. ఆపరేషన్ సింధూర్ ద్వారా డ్రోన్ల పనితీరు ఏమిటో తెలియచెప్పింది. డ్రోన్ల తయారీ ద్వారా కర్నూలు భారత్ కు ఓ గర్వకారణంగా నిలుస్తుంది." అని ప్రధాన మంత్రి చెప్పారు.

**ప్రారంభించిన ప్రాజెక్టులు ప్రగతికి మార్గాలు :** "ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటి బలోపేతం కావటంతో పాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయి. ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది. దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరం. ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించాం. తద్వారా దేశ ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్ లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయి. తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్ల కంటే తక్కువే ఉంది. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి. ఇప్పుడు క్లీన్ ఎనర్జీ నుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నాం. 1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉంది. తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యం అవుతోంది. శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశాం. 20 వేల సిలెండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్ ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తైన 2047 నాటికి దేశం వికసిత్ భారత్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది." అని మోదీ వెల్లడించారు.

**ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం :** "పౌరులకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనేది ఎన్డీఏ ప్రభుత్వ నినాదం. ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అధ్యాయం దేశంలో ప్రారంభమైంది. ప్రజల జీవితాలను సులభతరం చేసే సంకల్పంతో ఎన్డీఏ పని చేస్తోంది. 12 లక్షల ఆదాయం ఉన్న ప్రతీ ఒక్కరికి పన్ను లేకుండా చేశాం. వృద్ధుల కోసం ఆయుష్మాన్ భారత్ లాంటి సదుపాయాలు కల్పిస్తున్నాం.

## మేం వెనకబడిన వర్గం కాదు

కర్ణాటక సర్వేకు నారాయణమూర్తి దంపతులు దూరం



బెంగళూరు : కర్ణాటక ప్రభుత్వం ఇటీవల సామాజిక, ఆర్థిక సర్వేను ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. అయితే, ఈ సర్వే లో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి దంపతులు చెప్పినట్లు తెలుస్తోంది. తాము వెనకబడిన వర్గానికి చెందిన వ్యక్తులం కాదని వారు అధికారులతో తెలిపినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. సామాజిక, ఆర్థిక గణనలో భాగంగా బెంగళూరులోని జయానగర్లోని నారాయణమూర్తి నివాసానికి ఇటీవల సిబ్బంది వెళ్లారు. అయితే తమ వివరాలు చెప్పేందుకు నారాయణమూర్తి, ఆయన సతీమణి, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి నిరాకరించినట్లు తెలుస్తోంది. “మా నివాసంలో ఎలాంటి సర్వే నిర్వహించొద్దు. మేం వెనకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులం కాదు. అందువల్ల ఈ సర్వేలో పాల్గొనాల్సిన అవసరం లేదు” అని వారు చెప్పారట. ఇదే విషయాన్ని వారు సర్వే పత్రంపై రాసి సంతకాలు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తమ ఇంట్లో ఈ సర్వే చేయడం వల్ల ప్రభుత్వానికి ఏ ఉపయోగం ఉండబోదని పేర్కొంటూ నారాయణమూర్తి దంపతులు స్వీయ ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించినట్లు సమాచారం. కాగా.. ఈ పరిణామాలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. సర్వేలో పాల్గొనాలని తాము ఎవరినీ బలవంతం చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇది పూర్తిగా స్వచ్ఛందంగా చేపడుతున్న గణన అని స్పష్టంచేశారు. సెప్టెంబరు 22 నుంచి రాష్ట్రంలో ఈ సర్వే జరుగుతోంది. దీని కింద రాష్ట్ర జనాభాకు సంబంధించి సామాజిక, ఆర్థిక, విద్య, కుల వివరాలను సేకరించనున్నారు. ఇందుకోసం మొత్తంగా 60 ప్రశ్నలను రూపొందించారు. ఈ గణన కోసం రూ.420 కోట్ల వరకు ఖర్చు పెట్టనున్నట్లు అంచనాలున్నాయి. ఈ సర్వేపై కర్ణాటకలో పెద్దఎత్తున వ్యతిరేకతలు వచ్చాయి. హైకోర్టులోనూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని న్యాయస్థానం తోసిపుచ్చింది. సామాజిక, ఆర్థిక సర్వేను అడ్డుకోలేమని చెప్పింది. అయితే, బలవంతంగా వ్యక్తిగత వివరాలు సేకరించరాదని, సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించాలని సూచించింది. కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలోనే నారాయణమూర్తి దంపతులు సర్వేకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# 32,000 అడుగుల ఎత్తు నుంచి

## ఫ్రీ-ఫాల్ జంప్ సక్సెస్

● డిఆర్ డిఓపై రాజ్ నాద్ ప్రశంసలు
● స్వదేశీ మిలిటరీ కంబాట్ పారాచూట్ వ్యవస్థ అభివృద్ధి



న్యూఢిల్లీ : స్వదేశీ మిలిటరీ కంబాట్ పారాచూట్ వ్యవస్థను అభివృద్ధి చేసినందుకు డీఆర్డీఓపై రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రశంసలు కురిపించారు. ఈ పారాచూట్ వ్యవస్థను రక్షణ సాంకేతికతలో స్వావలంబన వైపునకు ఒక అద్భుతమైన మైలురాయిగా అభివర్ణించారు. ఈ మేరకు డీఆర్డీఓను అభినందిస్తూ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్లో రాజ్నాథ్ సింగ్ పోస్ట్ చేశారు.

**డీఆర్డీఓపై రాజ్నాథ్‌సింగ్ ప్రశంసలు**

“దేశానికి గర్వకారణమైన క్షణం! డీఆర్డీఓ స్వదేశీ మిలిటరీ కంబాట్ పారాచూట్ వ్యవస్థను అభివృద్ధి చేసింది. దీంతో భారత్ 32,000 అడుగుల నుంచి ఫ్రీ–ఫాల్ జంప్ను విజయవంతంగా పూర్తి చేసింది. కీలకమైన రక్షణ సాంకేతికతలో స్వావలంబన వైపునకు ఇదొక అద్భుతమైన మైలురాయి.” అని రాజ్నాథ్ ఎక్స్ పోస్ట్లో పేర్కొన్నారు. అలాగే తాము అభివృద్ధి చేసిన మిలిటరీ కంబాట్ పారాచూట్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించామని డీఆర్డీఓ సైతం ఓ ప్రకటనలో తెలిపింది.

**ట్రయల్ సక్సెస్**

దేశీయంగా మిలిటరీ కంబాట్ పారాచూట్ వ్యవస్థను డీఆర్డీఓ అభివృద్ధి చేయడంతో భారత్ మరో ప్రధాన రక్షణ మైలురాయిని అందుకున్నట్లు అయ్యింది. స్వదేశీ మిలిటరీ కంబాట్ పారాచూట్ సిస్టమ్ (ఎంసీపీఎస్)ను 32,000 అడుగుల ఎత్తు నుంచి విజయవంతంగా పరీక్షించారు. భారత వైమానిక దళానికి చెందిన ధైర్యవంతులైన సైనికులు ఈ ఎత్తు నుంచి ఫ్రీఫాల్ జంప్ చేశారు. ఈ క్రమంలో మిలిటరీ కంబాట్ పారాచూట్ వ్యవస్థ సామర్థ్యం, అధునాతన డిజైన్, విశ్వసనీయతను ప్రదర్శించారు. ఇది 25,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో ఉపయోగించగల భారతదేశంలోని మొట్టమొదటి పారాచూట్ వ్యవస్థగా నిలిచింది.

**దీన్ని ఎక్కడ అభివృద్ధి చేశారంటే?**

స్వదేశీ మిలిటరీ కంబాట్ పారాచూట్ వ్యవస్థను డీఆర్డీఓ ప్రయోగశాలలు, ఆగ్రాలోని ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్, బెంగళూరులోని డిఫెన్స్ బయో ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రో మెడికల్ ల్యాబరేటరీ సంయుక్తంగా అభివృద్ధి చేశాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఓ అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ పారాచూట్ తక్కువ వేగ ల్యాండింగ్ సామర్థ్యం, మెరుగైన దిశాత్మక నియంత్రణ, నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టెలేషన్ ఇంటిగ్రేషన్ వంటి కొత్త సాంకేతికతలను కలిగి ఉంది. ఈ సాంకేతికతలు సైనికులు ఏ పరిస్థితుల్లోనైనా కచ్చితమైన ల్యాండింగ్లను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో భారత్ ఇకపై విదేశీ పారాచూట్ వ్యవస్థలపై ఆధారపడవలసిన అవసరం తగ్గుతుంది. దీని నిర్వహణ కూడా దేశంలో త్వరగా, ఈజీగా అయిపోతుంది. యుద్ధం లేదా సంక్షోభ సమయాల్లో దాని పూర్తి కార్యాచరణ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. పారాచూట్ వ్యవస్థ కోసం ఇతర దేశాలపై భారత్ ఆధారపడడాన్ని తగ్గిస్తుంది.

**డీఆర్డీఓ ప్రకటన :** “కీలకమైన రక్షణ సాంకేతికతలో డీఆర్డీఓ ఒక ప్రధాన మైలురాయిని సాధించింది. స్వదేశీ మిలిటరీ కంబాట్ పారాచూట్ సిస్టమ్ (ఎంసీపీఎస్) 32,000 అడుగుల ఎత్తు నుంచి ఫ్రీఫాల్ జంప్ను విజయవంతంగా పూర్తి చేసింది. పారాచూట్ వ్యవస్థను 30,000 అడుగుల ఎత్తులో మోహరించారు. టెస్ట్ జంపర్లు %ఔస్త్ర జనతీ% విశాల్ లకేశ్, %ఎవీ (+), వీఔా% ఆర్జే సింగ్ అండ్ %వీఔా% వివేక్ తివారీ ఫ్రీఫాల్ జంప్ చేశారు. స్వదేశీ వ్యవస్థ సామర్థ్యం, విశ్వసనీయత, అధునాతన రూపకల్పనను ప్రదర్శించారు.” అని డీఆర్డీఓ పోస్ట్ చేసింది.

**డీఆర్డీఓ ఛైర్మన్‌ సైతం హర్షం**

మరోవైపు, స్వదేశీ మిలిటరీ కంబాట్ పారాచూట్ వ్యవస్థను అభివృద్ధి చేసినందుకు డీఆర్డీఓను ఆ సంస్థ ఛైర్మన్ సమీర్ వి కామత్ అభినందించారు. ఈ విజయాన్ని వైమానిక డెలివరీ వ్యవస్థల రంగంలో స్వావలంబన వైపు ఒక ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. యుద్ధ సమయంలో కూడా ఇది సైన్యానికి బలంగా మారుతుందన్నారు.

## ట్రంప్ ఓ అహంబావి

● పాక్ సొమ్ము కోసం.. భారత్‌పై ట్రంప్ కక్ష
● అమెరికా మాజీ రాయబారి ఆరోపణలు



వాషంగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్పై ఆ దేశ మాజీ రాయబారి ఒకరు సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ సొమ్ము కోసం ట్రంప్ అందుకోసం భారత్–అమెరికా సంబంధాలను కూడా చెడగొట్టారని ఆరోపించారు. జపాన్కు అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. “చైనా )ను ఎదుర్కోవడంలో అగ్రరాజ్యానికి భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి. ఆ విషయాన్ని గుర్తించకుండా అధ్యక్షుడు ట్రంప్ అహం చూపిస్తున్నారు. 40ఏళ్ల వ్యూహాత్మక ప్రణాళికను, దౌత్య సంబంధాలను ఆయన వదులుకుంటున్నారు. భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ చేసింది తానేనంటూ ట్రంప్ చేసిన వాదనను భారత ప్రధాని మోదీ అంగీకరించడం లేదు. ఇక, పాక్ నుంచి ట్రంప్ కుమారుడికి భారీ మొత్తంలో డబ్బు అందుతోంది. ఈ కారణాల వల్లే భారత్–అమెరికా సంబంధాలను ట్రంప్ చెడగొడుతున్నారు. ట్రంప్ చేసిన ఈ భారీ తప్పిదాన్ని చైనా తమకు అనుకూలంగా మార్చుకుంటోంది” అని ఇమాన్యుయేల్ ఆరోపించారు. ఈ ఏడాది ఏప్రిల్లో పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్తో, అమెరికా వ్యాపారవేత్త జాక్ విట్కాఫ్ మధ్య బిజినెస్ డీల్ జరిగింది. విట్కాఫ్ కంపెనీలో ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్, అల్లుడు జేర్డ్ కుష్నర్ వాటాదారులుగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీన్ని ఉద్దేశిస్తూనే ఇమాన్యుయేల్.. ట్రంప్పై విమర్శలు గుప్పించారు. ఇమాన్యుయేల్ గతంలో ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వైట్హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్గా పనిచేశారు.

**ట్రంప్ మళ్లీ పాతపాటే..**

ఇదిలాఉండగా భారత్–పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్–పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురించి ఆయన ప్రస్తావించారు. “గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారు” అని పేర్కొన్నారు.

## ఆయుధాలతో పోరాడేవారికి అమిత్‌షా వార్నింగ్!

● భద్రతాదళాలే తగిన సమాధానం చెబుతాయన్న హోంమంత్రి
● 170 మంది మావోయిస్టులు సరెండర్



న్యూఢిల్లీ : ఛత్తీస్గఢ్లో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. 170 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ప్రకటించారు. ఛత్తీస్గఢ్లోని రెండు ప్రాంతాల్లో మావోయిస్టుల ప్రభావం తగ్గిపోయిందని అన్నారు. బుధవారం ఛత్తీస్గఢ్లో 27 మంది, మహారాష్ట్రలో 61మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు చెప్పారు. ప్రధాని మోదీ సారథ్యంలోని ప్రభుత్వం నిరంతరం చేస్తున్న ప్రయత్నాల వల్ల నక్సలిజం కొన ఊపిరిపై ఉందన్న సత్యాన్ని ఈ లొంగుబాట్లు చాటుతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. లొంగుబాట్లను స్వాగతిస్తున్నట్లు తెలిపిన ఆయన, ఆయుధాలతో పోరాడేవారికి భద్రతాదళాలే తగిన సమాధానం చెబుతాయన్నారు. జనజీవన స్రవంతిలో కలవాలని తుపాకీతో పోరాటం చేస్తున్నవారికి మరోసారి పిలుపునిస్తున్నట్లు చెప్పారు. రెండ్రోజుల్లో మొత్తం 258మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. హింసా మార్గం వీడి రాజ్యాంగంపై విశ్వాసం చూపటాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ సారథ్యంలోని ప్రభుత్వం నిరంతరం చేస్తున్న ప్రయత్నాల వల్ల నక్సలిజం కొన ఊపిరిపై ఉందన్న సత్యాన్ని ఈ లొంగుబాట్లు చాటుతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. లొంగుబాట్లను స్వాగతిస్తున్నట్లు తెలిపిన ఆయన, ఆయుధాలతో పోరాడేవారికి భద్రతాదళాలే తగిన సమాధానం చెబుతాయన్నారు. జనజీవన స్రవంతిలో కలవాలని తుపాకీతో పోరాటం చేస్తున్నవారికి మరోసారి పిలుపునిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుదముట్టించటానికి కట్టుబడి ఉన్నట్లు అమిత్ షా తేల్చి చెప్పారు.

## రష్యా చమురు భారత్ కొనదు

● కొనుగోలు నిలిపేస్తామని మోదీ హామీ
● అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యల కలకలం
● దీటుగా స్పందించిన భారత విదేశాంగ మంత్రిత్వశాఖ
● వినియోగదారుల ప్రయోజనాల మేరకే ఇంధన ఎంపికల్లో ప్రాధాన్యం



వాషింగ్టన్ : రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపేస్తామని భారత్ తనకు హామీ ఇచ్చిందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా భారత్ స్పందించింది. భారత వినియోగదారుల ప్రయోజనాల మేరకే ఇంధన ఎంపికల్లో ప్రాధాన్యం ఉంటుందని స్పష్టంచేసింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.‘చమురు, గ్యాస్ దిగుమతి చేసుకొనే దేశాల్లో భారత్ ముఖ్యమైనది. ప్రస్తుత అస్థిర పరిస్థితుల్లో వినియోగదారుల ప్రయోజనాలకే భారత్ ప్రాధాన్యం ఇస్తుంది. మా దిగుమతి విధానాలు పూర్తిగా ఈ లక్ష్యంతోనే ఉన్నాయి. స్థిరమైన ఇంధన ధరలు, సురక్షితమైన సరఫరాలను నిర్ధరించడమే మా ప్రధాన లక్ష్యాలు. అంతర్జాతీయంగా ఇంధన ధరలు స్థిరంగా ఉండటంతో పాటు సరఫరా గొలుసులు విస్తరించడానికే మేం ప్రాధాన్యం ఇస్తాం’ అని పేర్కొన్నారు. ఈసందర్భంగా అమెరికా నుంచి చమురు కొనుగోళ్ల విషయంపై కూడా ఆయన మాట్లాడారు. భారత్ తన ఇంధన దిగుమతులను విస్తరించేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు. గత దశాబ్దకాలంలో ఇందులో పురోగతి వచ్చిందన్నారు. దీనిపై ఇంకా చర్చలు జరుగుతున్నాయని స్పష్టంచేశారు. అయితే, రష్యా చమురు కొనుగోళ్ల గురించి, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోదీ హామీ గురించి భారత్ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

**భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు కీలకం:** రష్యా ట్రంప్ వ్యాఖ్యలపై రష్యా కూడా స్పందించింది. తమ చమురు దిగుమతులు భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమని ఇక్కడి రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని, అది నమ్మకం అనే దృఢమైన పునాదిపై ఆధారపడి ఉందని వ్యాఖ్యానించారు. తాము భారత ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకొని ముందుకుసాగుతున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత్– అమెరికా సంబంధాల్లో తాము ఎలాంటి జోక్యం చేసుకోమన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై ట్రంప్ ) కొంతకాలంగా ఆగ్రహంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఈ కొనుగోళ్లను భారత్ ఆపేస్తుందంటూ ఆయన ప్రకటించారు. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారన్నారు.

# నారా లోకేష్ వర్సెస్ డీకే శివకుమార్



● ఏపీలో గూగుల్ పెట్టుబడుల వ్యవహారం
● బెంగళూరుకు సాటి లేదని డీకే వ్యాఖ్య

బెంగళూరు : మౌలిక సదుపాయాలను విమర్శిస్తూ ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రియాక్ట్ అయ్యారు. మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, స్టార్టప్లు–ఆవిష్కరణల పరంగా బెంగళూరుకు సాటిలేని నగరం దేశంలో మరొకటి లేదని తేల్చేశారు. బుధవారం బెంగుళూరులోని విధానసౌధలో మీడియాతో మాట్లాడారు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. ఈ సందర్భంగా మీడియా పలు ప్రశ్నలు లేవనెత్తింది. నారా లోకేష్ అయినా మరెవరైనా చేసిన వ్యాఖ్యలు చేసినా స్పందించనని అన్నారు. ఒకటి చెబుతున్నానని, బెంగళూరుతో పోటీపడే నగరం దేశంలో మరొకటి లేదని తేల్చేశారు. బెంగళూరులో 25 లక్షల మంది ఐటీ నిపుణులు, 2 లక్షల మంది విదేశీయులు నిపుణలు పని చేస్తున్నారని చెప్పారు. కేంద్రానికి వచ్చే ఆదాయంలో దాదాపు 40 శాతం కర్ణాటక నుంచి వస్తుందన్నారు. వారు తమను తాము మార్కెట్ చేసుకోవడానికి బెంగుళూరు గురించి మాట్లాడుకుంటారని చురక అంటించారు. వారు ఏదైనా చేయనివ్వండి.. కేంద్రం వారికి సహాయం చేయనివ్వండని అన్నారు. బెంగుళూరుతో పోలిక అనవసరమన్నారు. గూగుల్.. ఆంధ్రప్రదేశ్కు వెళ్లడం గురించి అడిగినప్పుడు అక్కడి ప్రభుత్వం చాలా రాయితీలు ఇస్తున్నందున ఆ కంపెనీ అక్కడికి వెళ్తోందన్నారు. ఏపీకి వెళ్లేవారికి మనం నో చెప్పగలమా? వారు కూడా ప్రతి చోటా చూసి అనుభవాలు తెలుసుకోవాలన్నారు. బెంగళూరుని ఎవరూ వదిలి వెళ్లరని ఒక్కమాటలో తేల్చేశారు. తాము మినహాయింపులు ఇస్తామని ప్రకటించి ఎవరినీ పిలవాల్సిన అవసరం లేదన్నారు. బెంగళూరులోని అన్ని సౌకర్యాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయని మనసులోని మాట బయట పెట్టారు. కర్ణాటకకు, బెంగుళూరు నగరానికి మరిన్ని విదేశీ పెట్టుబడులు వస్తున్నాయని శివకుమార్ అన్నారు. ఎంతమంది విదేశీ కంపెనీలు తమను సంప్రదిస్తున్నారో మాకు తెలుసన్నారు. తాను ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే, భారీ పరిశ్రమల మంత్రి ఎంబీ పాటిల్ ఎదురుగా కూర్చుని చర్చించినట్టు చెప్పుకొచ్చారు. విదేశీ కంపెనీలు చాలా కాలంగా బెంగళూరులో అద్దెకు ఉంటున్నాయని, ఇప్పుడు సొంతంగా స్థలాన్ని కొనుగోలు చేయడానికి సాగుతున్నట్లు చెప్పారు. సొంతంగా క్యాంపస్ను కలిగి ఉండటానికి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇంతకీ ఏపీ మంత్రి నారా లోకేష్ ఏమన్నారు? గూగుల్తో ఒప్పందానికి రీసెంట్గా ఢిల్లీ వెళ్లారు మంత్రి లోకేష్. ఆ సమయంలో ఓ మీడియా హౌస్ కు ఇంటర్వ్యూ ఇచ్చారు. పెట్టుబడుల విషయమై మాట్లాడిన లోకేష్, బెంగుళూరు నుంచి అనంతపురం వైపుకు అర్థం వచ్చేలా మాట్లాడారు. ఈ నేపథ్యంలో డీకే రియాక్ట్ అయినట్టు అక్కడి కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు గురువారం ఉదయం మంత్రి లోకేష్ ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. విశాఖలో గూగుల్ పెట్టుబడులపై ఎక్స్లో ఈ విధంగా రాసుకొచ్చారు. ఆంధ్రా వంటకాలు ఘాటు ఎక్కువని అంటారు.. మన పెట్టుబడులు కూడా అంతేనేమో. దాని ప్రభావం తాలూకు ఘాటు కొంతమందికి ఇప్పటికే తగులుతోందని రాసుకొచ్చారు.

# ఈసారి గోవా తీరంలో మోదీ దీపావళి వేడుకలు..!

● నౌకాదళ సిబ్బందితో కలిసి సెలబ్రేట్ చేసుకోనున్న ప్రధాని
● ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయంపైనా మాటా మంతి?



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏటా దీపావళి వేడుకలను సరిహద్దుల్లో గస్తీ కాసే జవాన్లతో కలిసి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిం చనున్నారు. ఈ ఏడాది గోవా తీరంలోని నౌకాదళ సిబ్బందితో దీపావళి వేడుకలు చేసుకో నున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో భారత్ సాధించిన విజయాన్ని నౌకాదళ సిబ్బందితో కలిసి ప్రధాని సెలబ్రేట్ చేసుకో నున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుంచి మోదీ ఏటా సరిహద్దుల్లో సైనికులతో కలిసి దీపావళి వేడుకలు చేసుకుం టున్నారు. సైనిక దుస్తులు ధరించి..దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో భారత్ సాధించిన విజయాన్ని నౌకాదళ సిబ్బందితో కలిసి ప్రధాని సెలబ్రేట్ చేసుకో నున్నట్లు సదరు దళాలతో ముచ్చటించి.. వారికి స్వీట్లు తినిపించి సరదాగా గడుపుతూ వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. 2014లో మోదీ తొలిసారి సియాచిన్లో సైనికులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

**శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ప్రధాని మోదీ**

2018లో దీపావళి రోజున ఉత్తరాఖండ్లోని ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీసులతో ముచ్చటించారు. 2022లో కార్గిల్లో, 2023లో చైనా సరిహద్దులోని లేప్చా (హిమాచల్ప్రదేశ్) సైనిక శిబిరంలో వేడుకలు చేసుకున్నారు. ఇక, గతేడాది కచ్లోని సర్ క్రీక్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సరిహద్దు భద్రతా దళం, ఆర్మీ, నేవీ, వాయుసేన సిబ్బందిని కలిసి వారితో వేడుకలు చేసుకున్నారు.



"పుస్తకాలు ఆత్మకు అద్దాలు."
-వర్జీనియా వూల్ఫ్



"మనం ఎలా నటిస్తామో అలాగే ఉంటాము, కాబట్టి మనం ఏమి నటిస్తామో జాగ్రత్తగా ఉండాలి."
-కర్ట్ వోన్నెగట్



"కథలు నిజం కంటే ఎక్కువ: అవి డ్రాగన్లు ఉన్నాయని చెప్పడం వల్ల కాదు, డ్రాగన్లను ఓడించవచ్చని చెప్పడం వల్ల."
-నీల్ గైమాన్



## ఎస్‌పీసీఏ లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సచివాలయంలో "తెలంగాణ స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ ( ఎస్‌పీసీఏ )"వెబ్ సైట్, లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హోం శాఖ స్పెషల్ సీఎస్ సీవీ ఆనంద్, సీజీజీ డీజీ రవి గుప్త, ఇంటలిజెన్స్ ఏడీజీ విజయ్ కుమార్, ఎస్‌పీసీఏ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ శివ శంకర్ రావు, సభ్యులు, ఉన్నతాధికారులు హాజరైనారు.

## సదర్ సమ్మేళనానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి సదర్ సమ్మేళనానికి రావాలని శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ నేతలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు హాజరై మాట్లాడుతూ ఈ నెల 19 న ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళన్ నిర్వహించనున్న శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ తెలిపింది.



## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు సీఎం,డిప్యూటీ సీఎం పరామర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు వైద్యులతో మాట్లాడి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య పరంగా జాగ్రత్తగా చూసుకోవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వైద్యులను కోరారు.

## 12 మంది గల్ఫ్ కార్మికులకు హరీష్ బాసట



హైదరాబాద్ : "బతుకుబండిని నడిపేందుకు, కుటుంబాలను పోషించేందుకు జోర్డాన్ వెళ్లాం. కానీ ఇప్పుడు స్వదేశానికి తిరిగి వచ్చే మార్గమే కనిపించట్లేదు సార్ మమ్మల్ని కాపాడండి" అని పంపిన ఒక్క వాట్సప్ మెసేజ్ వారికి దారి చూపింది. పార్టీ రూపంలో తెలంగాణకు చేరుకునేందుకు బాటలు వేసింది. తెలంగాణ గల్ఫ్ కార్మికుల గోడును విన్న మాజీ మంత్రి హరీశ్ రావు గారు, కెసిఆర్ గారి ఆదేశాలతో 12 మందిని ఎలాగైనా రప్పించాలని నిశ్చయించుకున్నారు. వారి స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తన కార్యాలయానికి సూచించారు. 12 మందికి స్వయంగా తానే ఫోన్ చేసి 'ధైర్యంగా ఉండండి ఎట్లయినా మిమ్మల్ని తెలంగాణకు తీసుకువస్తాం' అని భరోసా ఇచ్చారు.ఒకవైపు జోర్డాన్ గల్ఫ్ కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ సహా మీడియా దృష్టికి తీసుకువెళ్లిన హరీశ్ రావు గారు, మరోవైపు బిఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి గారి ద్వారా భారత విదేశీ వ్యవహారాల శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు.ఇంకోవైపు సంబంధిత కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ క్రమంలో పెనాల్టీ చెల్లించి వారిని తెలంగాణకు తీసుకువెళ్లవచ్చు అని కంపెనీ చెప్పగా దానికి అంగీకరించారు.గల్ఫ్ కార్మికుల ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా చెల్లించాల్సిన మొత్తంతో పాటు, స్వదేశానికి రావడానికి అయ్యే విమాన టికెట్లను సైతం స్వయంగా హరీశ్ రావు గారే భరించారు. దీంతో విమాన టికెట్ల బుకింగ్ ప్రక్రియ సైతం పూర్తయింది. మరో వారంలో నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల, సిద్దిపేట లకు చిందిన 12 మంది గల్ఫ్ కార్మికులు తెలంగాణ గడ్డపై అడుగుపెట్టబోతున్నారు. సుదీర్ఘ కాలపు ఎదురుచూపుల తర్వాత వారి కుటుంబాలను కలుసుకోబోతున్నారు.

ప్రభుత్వంలో ఉన్న పెద్దలు చేయలేని పని, ప్రతిపక్షంలో ఉన్న హరీశ్ రావు గారు చేసి, ప్రజలకు సేవ చేసేందుకు అధికారంతో సంబంధం లేదని నిరూపించారు. 12 మంది కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారు.త్వరలో స్వదేశానికి రాబోతున్నాం, కుటుంబ సభ్యులను కలుసుకోబోతున్నామని జోర్డాన్ లో ఉన్న గల్ఫ్ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తుండగా, మరోవైపు తమ వారు సొంతూళ్లకు రాబోతున్నారని వారి కుటుంబ సభ్యులు సంతోషపడుతున్నారు. ఇందుకు ఎంతగానో కృషి చేసిన హరీశ్ రావు గారికి ధన్యవాదాలు చెబుతున్నారు. కేసీఆర్ గారి ఆదేశాలతో జోర్డాన్ లో చిక్కుకున్న 12 మంది తెలంగాణ గల్ఫ్ కార్మికులను తిరిగి స్వదేశానికి తీసుకువచ్చేందుకు అన్ని విధాలుగా ఏర్పాటు చేసాం. వారం రోజుల్లో ఇక్కడకు చేరుకుంటారు.

# ముగ్గురు పిల్లలున్నా పోటీకి అర్హులే

● రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం ● వానా కాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే.. పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించి చట్టాన్ని మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో లోకల్ బాడీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లలున్న వారు కూడా పోటీకీ అర్హులు కానున్నారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఇన్నాళ్లు ముగ్గురు పిల్లలున్న వారు పోటీకి సైతం సై అంటున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇవీ... ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో గురువారం నాడు క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి వెల్లడించారు. కేబినెట్ నిర్ణయాలు ఇవీ ఈ వానాకాలంలో 1.48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌరసరఫరాల విభాగం అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది.. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులుసేకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. వానకాలం సీజన్లో పండించిన ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో వెంట వెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. కలెక్టర్లు, అదనపుకలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని.. ప్రతి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా మూడు (3) అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటు కు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. హుజూర్ నగర్, కొడంగల్, నిజామాబాద్ లో అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఉత్సవాల నిర్వహణ.. సంబంధిత ఏర్పాట్లపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం. ఇద్దరు పిల్లలకు మించి సంతానమున్న వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనను మంత్రివర్గం పునరాలోచన చేసింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ నిబంధన ను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఈ నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్ యార్డ్ కు పది ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయించే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

నల్సార్ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం పెంచాలని కేబినెట్ తీర్మానం చేసింది.

హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మెట్రో 2 ఎ , 2 బీ విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ మోడ్లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై సుదీర్ఘంగా చర్చించింది.

మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ఉన్నత అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.




సీఎస్ ఛైర్మన్ గా , ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఎంఏయూడీ కార్యదర్శి, లా సెక్రెటరీ, మెట్రో రైలు ఎండీ, అర్బన్ ట్రాన్స్పోర్ట్ అడ్వయిజర్ అధికారుల కమిటీలో సభ్యులుగా ఉంటారు. అధికారుల కమిటీ తమ రిపోర్టును కేబినేట్ సబ్ కమిటీకి అందిస్తుంది. కేబినేట్ సబ్ కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలతో అనుసంధానమయ్యే రహదారులకు సంబంధించి అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతాం. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములు వినియోగించుకుంటున్నందున వారికి ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కృష్ణా-వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసింది. మన్ననూర్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. లోకల్ బాడీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ కి అనర్హులు నిబంధన తొలగింపు ను కేబినెట్ ఆమెదించినట్లు తెలిపారు.

## వెలుగులోకి మరో క్రిప్టోకరెన్సీ మోసం

● కరీంనగర్‌లో మెటాఫండ్ యూబిట్ కాయిన్స్ చీటింగ్
● 450 మంది బాధితులు.. రూ.25-30 కోట్ల బురిడీ
● అదుపులో కింగ్ పిన్ వరాల లోకేశ్వర్‌రావు

కరీంనగర్ : క్రిప్టోకరెన్సీ, బిట్‌కాయిన్ పేర్లతో కోట్ల రూపాయల మోసం చేసిన మెటాఫండ్ కింగ్ పిన్ వరాల లోకేశ్వర్‌రావును కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వివరాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం మీడియాకు వెల్లడించారు. కరీంనగర్ కు చెందిన తులసీ ప్రకాష్ తో స్నేహం ఏర్పడిన తర్వాత 2024లో ఈ మోసం ప్రారంభమైంది. మెటాఫండ్, యూబిట్ పేర్లతో నకిలీ యాప్‌లు సృష్టించి, పెట్టుబడిదారులను మోసం చేశారు. ఒక్కొక్క వ్యక్తికి 90,000 రూపాయలకు 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజులలో మూడు రెట్లు రాబడి వస్తుందని నమ్మించారు.

ఈ మోసానికి వరాల లోకేశ్వర్‌రావు కింగ్ పిన్ గా ఉండగా, తులసీ ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్ ప్రధాన పాత్రధారులుగా వ్యవహరించారు. హైదరాబాద్‌లోని ఒక రిసార్ట్‌లో ఘనంగా మెటాఫండ్ యూబిట్ కాయిన్స్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నమ్మకాన్ని పొందారు. దేశవ్యాప్తంగా 450 మందికి పైగా బాధితులు, సుమారు 25 నుండి 30 కోట్ల రూపాయల మోసం జరిగిందని సీపీ తెలిపారు.బాధితుల ఫిర్యాదుల ఆధారంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ మరియు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు అయ్యాయి. ఇప్పటికే దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్, బూర శ్రీధర్ ను రిమాండ్‌కు తరలించారు. నిన్న కింగ్ పిన్ లోకేశ్వర్‌రావును అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద ఆస్తి పత్రాలు, 30 తులాల బంగారం, మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు, కారు స్వాధీనం చేశారు. ఇలాంటి ఆన్‌లైన్ మోసాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# తెలంగాణ భవన్ నుంచే వెళ్లి బీసీ బంద్‌లో పాల్గొంటాం

● కాంగ్రెస్ డ్రామా చేయాలని చూసింది ● ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని అసెంబ్లీలోనే చెప్పాం
● కులగణన సర్వే పత్రంపై సీఎం, డిప్యూటీ సీఎం ఫోటో పెట్టడం తప్పు ● బంద్‌లో ప్రతి బీసీ పాల్గొనాలి
● బీఆర్ఎస్ ఎంఎల్ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకనే ఎన్నికలకు పోవాలని చెప్పినా ప్రభుత్వం వినలేదని, ఈ క్రమంలో బీసీ సంఘాలు బంద్‌కు పిలుపు నిచ్చాయని తెలంగాణ భవన్ నుంచే వెళ్లి బీసీ బంద్ లో పాల్గొంటాం అని బీఆర్ఎస్ బీసీ నేతల స్పష్టం చేశారు. గురువారం నాడు తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఇతర నాయకులతో కలిసి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పై గవర్నర్ కి తీర్మానం వెళ్ళక ముందే ఢిల్లీ లో ధర్నా చేశారని, మల్లిఖర్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ధర్నా కు రాలేదని తలసాని విమర్శించారు. కేబినెట్ లో పార్టీ ల పరంగా ఎన్నికల కి వెళ్తాం అంటే మేము ఒప్పుకోమని తలసాని వెల్లడించారు. ఢిల్లీ కి వెళ్లి ఎంజాయ్ చేసి వచ్చారని మండిపడ్డారు. చట్ట పరంగా ,షెడ్యూల్ 9 ప్రకారం ఎన్నికలకు పోవాలన్నారు. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తీవ్ర పరిమాణాలు ఉంటావి.

అందరూ బంద్ కి సహకరించాలి. అని తలసాని అన్నారు. అనంతరం మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వారి వెంట పడుతూనే ఉంటాం. 17 నెలల నుంచి కాంగ్రెస్ నిద్ర పోయింది. ఢిల్లీ లో జరిగిన ధర్నా కి రాహుల్ గాంధీ ఎందుకు రాలేదో కాంగ్రెస్ వాళ్లు చెప్పాలి. చట్టమే లేనిది ఏ జడ్జ్ తీర్పు ఇస్తారు. అందరూ ఈ నెల 18 న బంద్ కు సహకరించాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

రాష్ట్ర పాలన అస్తవ్యస్తమైంది .. డాక్టర్ ఆర్ .ఎస్ ప్రవీణ్ కుమార్

రాష్ట్రంలోని పాలన అస్తవ్యస్తమైందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ .ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. నిన్న రాత్రి నుంచి హైదరాబాద్ లో హై డ్రామా నడుస్తోంది. మంత్రి నివాసం నుంచి నిందితుడిని టాస్క్ ఫోర్స్ పోలీసులు బయటకు తీసుకు రాలేక పోయారు .మాఫియా డాన్ లు మంత్రులు అయ్యారు .ప్రజల జీవితాలతో వారు ఆడుకుంటున్నారు . రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి గా మారింది. సామాన్యుడికో న్యాయం మంత్రులకు ఓ న్యాయమా ? ..మా వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ ఏసీబీ ఆఫీస్ నుంచి తెలంగాణ భవన్ నడుచుకుంటూ వస్తే పోలీసులు కేసు పెట్టారు. మా బీ ఆర్ ఎస్ నాయకుడు క్రిశాంక్ సోషల్ మీడియా లో పోస్టు పెడితే పది కేసులు పెట్టారు. మంత్రికి సంబందించిన మనిషి పై కనీసం ఎఫ్ ఐ ఆర్ కూడా నమోదు చేయలేదు సోషల్ మీడియా లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నల్ల బాలు ,గౌతమ్ తదితరులను రోజుల తరబడి జైల్లో పెట్టారు .యూరియా కోసం అడిగిన గిరిజన రైతును మిర్యాల గూడ లో రోకలి బండలు ఎక్కించారు. డెక్కన్ సిమెంట్ వారిని బెదిరించిన సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి ,కొండా సురేఖ ఓ ఎస్ డి సుమంత్ పై ఎందుకు కేసులు నమోదు చేయ లేదు ? పోలీసులు కొండా సురేఖ నివాసం వద్ద ప్రేక్షకులుగా మారిపోవడం దారుణం . .ఉత్తమ్ ,రేవంత్ రెడ్డి కాల్ డేటా తీస్తే అన్ని నిజాలు బయట పడుతాయి. సచివాలయం లో ప్రభుత్వ పరంగా జరగాల్సిన వ్యవహారాలు ప్రైవేట్ గెస్ట్ హౌజ్ ల్లో జరుగుతున్నాయి. రోహిన్ రెడ్డి ,సుమంత్ గన్ లు పెట్టి ఎలా బెదిరిస్తారు ? అసలు తుపాకులు వారి దగ్గరకు ఎలా వచ్చాయి . కొండా సురేఖ కూతురు మాటల్లో ప్రభుత్వ పెద్దల చీకటి దందాలు బయట పడ్డాయి . మాఫియా డాన్ ల చేతికి రాష్ట్రం వెళ్లిందా ? పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బెదిరింపులతో ఆత్మహత్య యత్నానికి ఒడిగట్టిన బానోతు రవి ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు కట్టలేదు . కమిషన్ల కోసం మంత్రులు బాహాటంగా కొట్లాడుకుంటున్నారు. అడ్లూరి లక్ష్మణ్ ,వివేక్ ,పొన్నం ప్రభాకర్ ,సీతక్క ,పొంగులేటి లు ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. తెలంగాణ భవన్ ముందట ఇంటెలిజెన్స్ పెట్టె బదులు రోహిణ్ రెడ్డి ,ఫహీమ్ ఖురేషి ,తిరుపతి రెడ్డి గెస్ట్ హౌజ్ ల దగ్గర నిఘా పెట్టొచ్చుకదా. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఒక్క భూ యాజమాని సుఖంగా లేడు. ఆర్ ఆర్ టాక్స్ భాదితులు ఎక్కువయ్యారు . గురుకులాల్లో మరణ మృదంగం కొనసాగుతున్నా ఈ ప్రభుత్వానికి పట్టింపు లేదు. 108 మంది విద్యార్థులు చనిపోయారు . ..మధ్యాహ్న భోజన సిబ్బందికి ,,మిషన్ భగీరథ సిబ్బందికి జీతాలు లేవు. కొన్ని చోట్ల ఉపాధ్యాయులు ,హెడ్ మాస్టర్లు పిల్లలకు భోజనం వండి పెడుతున్నారు.

సీఎం అనుచరులు ఒక్కో ఏరియా ను పంచుకుని వసూళ్లు సెటిల్ మెంట్లు చేస్తున్నారు.పోలీసులు ఏం చేస్తున్నారు ?వారిని ప్రేక్షకులుగా మార్చారు. గ్యాంగుల పాలన ఎక్కువైంది .గ్యాంగులకు మంత్రులు నాయకులుగా మారారు. రాష్ట్రం లో గన్ కల్చర్ ,మాఫియా పాలన పోవాలంటే రేవంత్ ప్రభుత్వాన్ని గవర్నర్ బర్తరఫ్ చేయాలి. జూబిలీ హిల్స్ లో బీ ఆర్ ఎస్ గెలవకపోతే మాఫియా పాలన పెరిగిపోతుంది. ఈ రోజు కేబినెట్ సమావేశంలో మంత్రులు మూకుమ్మడిగా రాజీనామా చేసి తమకు పాలన చేతకావడం లేదని తప్పుకోవాలి. మాఫియా కేబినెట్ సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుంచే మొదలైందని విమర్శించారు.

మంత్రుల కేబినెట్ కాదు.. మాఫియా డాన్ల కేబినెట్: ఆర్ఎస్ ప్రవీణ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది మంత్రుల క్యాబినెట్ కాదని.. మాఫియా డాన్ల క్యాబినెట్ అంటూ బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు చేశారు.



గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఆయన అనుచరుడు రోహిన్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాల్ డేటా బయటకు తీస్తే దొంగల ముఠా బయటకు వస్తుందన్నారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వ్యవహారంలో మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ నిజాలు చెప్పిందని అన్నారు. సీఎం రేవంత్ అనుచరుడు రోహిన్ రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా మారారని విమర్శించారు. రోహిన్ రెడ్డి ఆఫీస్‌లోనే తుపాకీ పెట్టి బెదిరించటమే ఇందుకు నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరనున్నట్లు తెలిపారు. డెక్కెన్ సిమెంట్ ఫ్యాక్టరీ వాళ్ళను బెదిరించిన వెపన్ ఎవరిదో విచారించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

రాష్ట్రాన్ని పాలిస్తుంది మీనాక్షి నటరాజనా? రేవంత్ రెడ్డినా? అని ప్రశ్నించారు. కమీషన్ పంపకాల్లో తేడా రావటం వల్లనే.. మంత్రుల మధ్య కొట్లాటలు జరుగుతున్నాయంటూ వ్యాఖ్యలు చేశారు. మంత్రి ఇంటికి వెళ్ళి నిందితుడిని పట్టుకురాలేని పరిస్థితి వచ్చిందన్నారు.

రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరి అయిందంటూ కామెంట్స్ చేశారు. మంత్రుల స్థానంలో మాఫియా డాన్లు కూర్చున్నారంటూ విమర్శలు గుప్పించారు. తనను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చంపే ప్రయత్నం చేస్తున్నారని ఆర్మీ జవాన్ చెప్పినా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు.

స్థానిక ఏసీపీ తిరుపతి రెడ్డి ఫిర్యాదు తీసుకోవటం లేదని ఆర్మీ జవాన్ స్వయంగా చెప్తున్నారన్నారు.

అవినీతిలో వాటాల కోసం మంత్రులు బహిరంగంగా కొట్లాడుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు దుకాణాలు తెరుచుకుని ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు.

సామాన్యులకు ఒక న్యాయం.. మంత్రులకు మరొక న్యాయమా? అని నిలదీశారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఎపిసోడ్‌పై ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## అంగన్వాడి కేంద్రాలకు రూ. 156 కోట్లు విడుదల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలకు పోషకాహార పథకం కింద సరఫరా చేసిన వస్తువుల బిల్లుల కోసం అవసరమైన నిధులను ఆర్థిక శాఖ విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాల వారీగా వస్తువులు, కూరగాయలు, గ్యాస్ సరఫరాలు, ఇంటి అద్దెల వంటి ఖర్చుల కోసం మొత్తం రూ. 156 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో, ఖర్చులకు సంబంధించిన అన్ని బిల్లులను వెంటనే సమర్పించాల్సిందిగా మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ అన్ని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.రాబోయే రెండు రోజుల్లోపు అన్ని జిల్లాలు తమ బిల్లులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది.

## 2025 ఏప్రిల్ నుండి రిటైరైన వారికి పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల డిమాండ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఈ ఏడాది 2025 ఏప్రిల్ నుండి రిటైరైన వారికి పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్లు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జె.ఎ.సి. కోర్ కమిటీ ప్రత్యేక సమావేశం టీజీపీ జేఏసీ ఛైర్మన్ కే.. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగినది. ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు లక్ష్మయ్య వెల్లడించారు. వీటిలో 2024 ఏప్రిల్ నుండి రిటైరైన పెన్షనర్లకు రావలిసిన పెన్షనరీ బెనిఫిట్స్ (జి.పి.యఫ్. నిధులు, జి.ఎల్.ఐ., గ్రాట్యుటీ, కమ్యుటేషన్, లీవ్ సాలరీ మొదలగునవి) చెల్లించాలని, ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవటం వల్ల అనేక మంది పెన్షనర్లు ఆర్థిక బాధలు భరించలేక, అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవటం, బాధాకరమన్నారు. అనారోగ్య కారణంగా డబ్బులు లేక పడుతున్న ఇబ్బందులను అన్నింటిని సమీక్షించిన జె.ఎ.సి. పెన్షనర్ల మిగిలిన సమస్యలు పక్కన పెట్టి కేవలం 2024 నుండి రిటైరైన పెన్షనర్ల పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లింపుకై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుటకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని తీర్మానించటతోపాటు, నిధులు అందని పెన్షనర్లకు మద్దతుగా వచ్చే నెలలో పెద్ద ఎత్తున మహా సభ , ధర్నా కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించినట్లు లక్ష్మయ్య వెల్లడించారు. వారి కొరకు ఏ పోరాటానికైనా సిద్ధమని, ఆత్మహత్యలే అన్నింటికి పరిష్కారం కావని చెబుతూ తీర్మానించినట్లు తెలిపారు. పెన్షనర్ల చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుటకు "పెన్షనర్స్ డైరెక్టరేట్" ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించనైనది. ఈ సమావేశంలో చైర్మన్ కే లక్ష్మయ్య గారితోపాటు సెక్రెటరీ జనరల్ తులసి సత్యనారాయణ, కో-చైర్మన్లు ఎ. పుల్లయ్య, యం. భరత్రెడ్డి, యం. సూర్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి కృష్ణప్రసాద్, జనార్ధన్భట్, జయప్రకాశరావు, యస్. జ్ఞానేశ్వర్, నరసరాజు, సలహాదారు శుభాకర్ రావు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కింగ్ ఎవరో..?

హైదరాబాద్ః హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నియోజకవర్గం జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక దేశం దృష్టిని విశేషంగా ఆకర్షిస్తోంది. నవంబర్ 11న జరిగే ఈ ఉపఎన్నికను పార్టీలన్నీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. మరీ ముఖ్యంగా వరుస దెబ్బలతో ఢీలా పడి.. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న విపక్ష బీఆర్ఎస్.. దీన్ని ఛాలెంజింగ్ గా తీసుకుంటోంది. మాగంటి గోపీనాథ్ మృతితో ఏర్పడిన ఈ ఉపఎన్నికలో ఆయన సతీమణి సునీతను నిలబెట్టి సానుభూతిని ఓటుగా మార్చాలని ప్రయత్నిస్తోంది. తమకు గ్రేటర్ లో ఉన్న పలుకుబడి, ఎమ్మెల్యేల బలం కలిసి%ౌ% గెలుపు సునాయాసమని తలుస్తోంది కారు పార్టీ.

అందరికన్నా ముందే అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలో ముందు ఉంది బీఆర్ఎస్. పార్టీలో కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఆమె తరఫున బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. బీఆర్ఎస్ ప్రధాన వ్యూహం.. 'స్థిరత్వం, స్థానిక అభివృద్ధి' అనే అంశాలపై ప్రజల్లో నమ్మకం కల్పించడం. అదే సమయంలో నకిలీ ఓట్ల వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి రాజకీయ అజెండాను మలచింది.

### గెలుపు కోసం పార్టీల కసరత్తు..!

కాంగ్రెస్ కొత్త అభ్యర్థి..

కొత్త అభ్యర్థి నవీన్ యాదవ్ ఇప్పుడు కాంగ్రెస్ తరఫున బరిలో దిగుతున్నారు. నియోజకవర్గంలో యువత, బీసీ వర్గాలపై దృష్టి పెట్టిన ఆయనకు%ౌ% రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ బలమైన మద్దతు అందిస్తున్నారు. కాంగ్రెస్ వ్యూహం సులభం.. "బీఆర్ఎస్ పాలనలో అసమానతలు, అవినీతి, నిరుద్యోగం" అనే అంశాలను ప్రజల ముందుంచి స్వరూప మార్పు అవసరమని ప్రజా ప్రచారం చేస్తోంది..

బీజేపీ పాత అభ్యర్థితోనే..

భారతీయ జనతా పార్టీ నుంచి లంకల దీపక్ మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ఈసారి జాతీయ నాయకత్వం మద్దతుతో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. 'రెండు పార్టీల దుర్వినియోగం మధ్య నీతివంతమైన పాలన ప్రత్యామ్నాయం' అనేఅంశంపై ఆధారపడి ప్రచారం చేస్తున్నారు.త్వరలో కేంద్రమంత్రులను రప్పించి, ప్రచారం హోరెత్తించనున్నారు దీపక్.




స్వతంత్ర అభ్యర్థుల ఎంట్రీ

రీజనల్ రింగ్ రోడ్ నిర్వాసితులు, నిరుద్యోగులు, బీసీ రిజర్వేషన్ ఉద్యమకారులు కూడా నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో వీరు ఎవరి ఓటు బ్యాంకును చీలుస్తారో అన్న భయం ఆయా పార్టీల్లో వ్యక్తమవుతోంది.



## వరాల జల్లుల నడుమ

# ప్రధాని మోడీ పర్యటన

### కర్నూలు సభ నుంచి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
### ఇక అమరావతి అభివృద్ధి శరవేగం
### శ్రీశైల మల్లన్న దర్శనంతో జీవితం ధన్యమన్న ప్రధాని

**ప్రధాని నరేంద్ర మోదీ వాయుసేన విమానంలో ఢిల్లీ నుంచి బయలుదేరి ఉదయం 9.55 గంటలకు కర్నూలు చేరుకున్నారు. అక్కడినుంచి సైనిక హెలికాప్టర్లో శ్రీశైలం వెళ్లారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత శివాజీ స్ఫూర్తికేంద్రాన్ని సందర్శించారు. శ్రీశైలం నుంచి బయల్దేరి మధ్యాహ్నం 2.20కి కర్నూలు చేరుకున్నారు. అక్కడ జీఎస్టీ సభలో ప్రసంగించిన తర్వాత కర్నూలు విమానాశ్రయం చేరుకుని ఢిల్లీ బయల్దేరి వెళ్లారు . రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలలోకి వెళితే...**

*భారత ప్రధాని ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లాలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడానికి గురువారం రాష్ట్రానికివచ్చారు. ఆలయ దర్శనం తర్వాత, ఆయన కర్నూలులో రూ. 13,430 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, పునాది రాళ్లు వేశారు. ఇవి పారిశ్రామిక, విద్యుత్, రోడ్లు, రైల్వే, రక్షణ తయారీ, పెట్రోలియం, సహజ వాయువు రంగాలకు సంబంధించినవి. అలాగే, మోదీ శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇది శ్రీశైలంలో ఉన్న ఒక స్మారక సముదాయం, ఇందులో ధ్యాన మందిరం, నాలుగు ఐకానిక్ కోటల మోడల్స్ మధ్యలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ధ్యానంలో ఉన్న విగ్రహం ఉన్నాయి. ఈ కేంద్రం శ్రీ శివాజీ మెమోరియల్ కమిటీచే నిర్వహించబడుతుంది, మరియు ఇది 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆలయాన్ని సందర్శించిన జ్ఞాపకార్థం స్థాపించబడింది. ఇక ప్రధాని పర్యటన విశేషాలు పరిశీలిస్తే...*

## శ్రీశైలంలో ప్రధాని

కర్నూలు పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేద మంత్రోచ్చారణల మధ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, భ్రమరాంబ అమ్మవారు, మల్లికార్జున స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో మోదీ మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే భ్రమరాంబ దేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. ఈ పూజలు హిందూ సంప్రదాయాల ప్రకారం జరిగాయి.. ఆ తర్వాత ప్రధాని ఆలయంలో దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముఖ్యంగా ఈ రోజు అక్టోబర్ 16 ఆంధ్ర ప్రదేశ్ లో శ్రీశైల ఆలయాన్ని దర్శించుకున్న నాలుగవ ప్రధానిగా.. ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారు. మోదీతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా స్వామివార్లను దర్శించుకున్నారు. శ్రీశైలం ఆలయం భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలలో ఒకటి, 52 శక్తి పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే ఆలయ ప్రాంగణంలో ఉండటం విశేషం, ఇది దేశంలోనే ఏకైకమైనది అని చెప్పుకోచ్చారు.











## లోకేశ్తో ప్రధాని సరదా మాటలు



కర్నూలు విమానాశ్రయంలో ప్రధాని మోదీ నారా లోకేశ్తో చిన్న సంభాషణ జరిపారు. లోకేశ్ను చూసి మోదీ "ఇంతకుముందు కంటే చాలా బరువు తగ్గావు" అని నవ్వుతూ అన్నారు. "త్వరలోనే మీ నాన్న మాదిరిగా తయారవుతావు" అని సరదాగా ప్రశంసించారు. వారిద్దరి మధ్య జరిగిన ఈ స్నేహపూర్వక సంభాషణ అక్కడ ఉన్న నేతల ముఖాల్లో చిరునవ్వులు పుట్టించింది.

## ఘన స్వాగతం

కర్నూలు ఎయిర్పోర్టులో ఘన స్వాగతం: శ్రీశైలం చేరుకునే ముందు ప్రధాని కర్నూలు విమానా శ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. విమానా శ్రయంలో ఆయనకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఘన స్వాగతం పలికారు. తర్వాత ప్రధాని సైనిక హెలికాప్టర్లో శ్రీశైలం వైపు పయనమయ్యారు. ఆయనతో పాటు చంద్ర బాబు, పవన్ కల్యాణ్ కూడా హెలికాప్టర్లో శ్రీశైలం వెళ్లారు. హెలికాప్టర్ సున్ని పెంట హెలీ ప్యాడ్కి చేరు కుంది. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలానికి మోదీ చేరుకున్నారు.















## అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రధాని



సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ సభ వేదిక నుంచి వివిధ ప్రాజెక్టులను వర్చువలుగా ప్రారంభించిన ప్రధాని మోదీ. రూ. 13429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం.

రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రధాని.

రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం

**శంకుస్థాపనలు:**

విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ – రూ. 2886 కోట్లు

ఓర్వకల్లు–కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ – రూ. 4922 కోట్లు

కొత్త వలస – విజయనగరం మధ్య 4వ లైన్ – రూ. 493 కోట్లు

పెందుర్తి – సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ – రూ. 184 కోట్లు

సబ్బవరం–షీలానగర్ జాతీయ రహదారి – రూ. 964 కోట్లు

**ప్రారంభోత్సవాలు:**

రేణిగుంట – కడప – మదనపల్లె రోడ్డు – రూ. 82 కోట్లు

కడప – నెల్లూరు – చునియంపల్లి రోడ్లు – రూ. 286 కోట్లు

కనిగిరి బైపాస్ రోడ్ – రూ. 70 కోట్లు

గుడివాడ–నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి – రూ. 98 కోట్లు

కల్యాణదుర్గం – రాయదుర్గం – మొలకలమూరు రోడ్డు – రూ. 13 కోట్లు

పీలేరు – కలసూర్ నాలుగు లేన్ల రోడ్ – రూ. 593 కోట్లు

నిమ్మకూరులోని డిఈఎల్ లో అడ్వాన్స్డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం – రూ. 362 కోట్లు,చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ – రూ. 200 కోట్లు

**జాతికి అంకితం:**

కొత్తవలస – కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు – రూ. 546 కోట్లు

శ్రీకాకుళం– అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్లైన్ – రూ. 1730 కోట్లు

***గొట్టిపాటి నాగేశ్వర్ రావు : ఏపీ ప్రత్యేక ప్రతినిధి***

## కట్టుదిట్టమైన భద్రత



మోదీ సభకు 7వేల 500మందికి పైగా పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.. మోదీ టూర్తో విద్యా సంస్థలకు ఇవాళ సెలవు ప్రకటిం చి.. ట్రాఫిక్ ఆంక్షలు ఆంక్షలు విధించా రు. ప్రధానిసభకు భారీ జనసమీకరణ చేశా రు.. 7వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

## శివాజీ స్ఫూర్తి కేంద్రంలో

పూజల అనంతరం ప్రధాని మోదీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మంది రాలను ప్రధాని మోదీ తిలకించారు. దేశభక్తి, ధర్మరక్షణకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజు స్ఫూర్తి కేంద్రంలోని ప్రదర్శనలపై ఆసక్తి చూపారు. ప్రధాని వెంట చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూడా శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. స్ఫూర్తి కేంద్రంలోని రాజ దర్బార్ గోడలపై ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం శివాజీ విగ్రహం వద్దకు వెళ్లి నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించిన ఆయన ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించుకున్నారు. అనంతరం ధ్యాన మందిరంలో ధాన్యం చేసుకున్నారు. అయితే ప్రధాని మోదీతో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా శివాజీ స్ఫూర్తి కేంద్రానికి సందర్శించారు. అక్కడ ఉన్న నిర్వాహకులు, సీఎం చంద్రబాబు, పవన్తో కలిసి ప్రధాని మోదీ ఫోటోలు దిగారు. కేంద్రం నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేసిన ప్రధాని, స్ఫూర్తి కేంద్ర నిర్వహణ బాగుందంటూ ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. ప్రధాని మోదీ సందర్శనతో ఇప్పుడు అందరి దృష్టి శివాజీ స్ఫూర్తి



కేంద్రంపైనే పడింది. ఇంతకు శివాజీ స్ఫూర్తి కేంద్రం ప్రాధాన్యత ఏంటి. మోదీ ఎందుకు అక్కడే ధ్యానం చేస్తున్నాంటే దేశ వ్యాప్తంగా ఉన్న 12 జ్యోతిర్లింగాలలో శ్రీశైలంలో వెలసిన శక్తిపీఠం కూడా ఒకటి. భ్రమరాంబ దేవి చత్రపతి శివాజీకి యుద్ధం చేసేందుకు ఖడ్గం ఇచ్చారని.. ఆ ఖడ్గంతోనే దిగ్విజయంగా రాజ్యాలపై విజయం సాధించారని, ఆ స్ఫూర్తి భావితరాలకు అందేలా శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రం వెలిసిందని చెప్తున్నారు.



# 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ సంచలనం



భారత్తో పాటు ప్రపంచ క్రికెట్ వర్గాల్లో వైభవ్ సూర్యవంశీ పేరు ఓ సంచలనం. పదమూడేళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో ఏకంగా రూ. 1.10 కోట్లకు అమ్ముడు పోయిన ఈ బిహారీ పిల్లాడు.. పద్నాలుగేళ్ల వయసులోనే క్యాచ్ రిచ్ లీగ్లో ఎంట్రీ ఇచ్చాడు. ఐపీఎల్-2025 లో రాజస్తాన్ రాయల్స్ కు ప్రాతినిధ్యం వహించిన వైభవ్.. కేవలం 35 బంతుల్లోనే శతక్కొట్టి అతిపిన్న వయసులో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఆ తర్వాత భారత అండర్-19 క్రికెట్ జట్టు తరఫున ఇంగ్లండ్, ఆస్ట్రేలియా గడ్డపై ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ సత్తా చాటాడు.

**బిహార్ జట్టు వైస్ కెప్టెన్గా ప్రమోషన్**

ఇక వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం రంజీ ట్రోఫీ 2025-26 సీజన్తో బిజీగా ఉన్నాడు. బిహార్ జట్టు వైస్ కెప్టెన్గా ప్రమోషన్ కొట్టేసిన వైభవ్.. ప్లేట్ గ్రూప్లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ జట్టుతో జరుగుతున్న మ్యాచ్లో విఫలమయ్యాడు.

**టీ20 తరహాలో చెలరేగి.. నిరాశపరిచి**

రంజీలోనూ టీ20 తరహా విధ్వంసకర బ్యాటింగ్కు దిగిన వైభవ్.. అరుణాచల్ ప్రదేశ్ బౌలర్ యాబ్ నియా బౌలింగ్లో ఒక సిక్స్, రెండు ఫోర్లు బాది.. ఆ వెంటనే క్లీన్బౌల్డ్ అయ్యాడు. తద్వారా ఐదు బంతుల్లో 14 పరుగులు చేసి నిష్క్రమించాడు.

ఆశ్చర్యపోయా

ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ గురించి ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హెడెన్ గతంలో చేసిన వ్యాఖ్యలు తాజాగా తెరమీదకు వచ్చాయి. టీమిండియా మాజీ హెడ్కోచ్ రవిశాస్త్రి ఈ విషయం గురించి మాట్లాడుతూ.. "ఆరోజు నిజంగా నేను ఆశ్చర్యపోయా. జైపూర్లో కామెంట్రీ చేస్తున్నా. నాలుగో ఓవర్లో లైవ్లోకి వెళ్లా. అయితే, ఆ సమయంలో మాకు ఓ కామెంటేటర్ తక్కువగా ఉన్నారు. తొమ్మిది, పదో ఓవర్.. అప్పుడే వైభవ్ సెంచరీ చేశాడు. తనదైన శైలిలో శతక్కొట్టేశాడు. మొహమ్మద్ సిరాజ్, ఇషాంత్ శర్మ వంటి మేటి బౌలర్లను చితక్కొడుతూ.. ఎక్స్ట్రా కవర్, మిడ్ వికెట్ మీదుగా షాట్లు బాదాడు.

**అతడి వయసు పద్నాలుగే అంటే నమ్మను**

ఆ సమయంలో హైడోస్ (మాథ్యూ హెడెన్) అక్కడే ఉన్నాడు. అప్పుడు తను.. 'ఓహ్.. అతడి వయసు పద్నాలుగే అంటే నేను అస్సలు నమ్మను' అంటూ ఎగ్జైట్ అయ్యాడు. ఇందుకు నేను బదులిస్తూ.. 'కమాన్.. కామ్డౌన్' అన్నాను" అంటూ విల్లో టాక్ షోలో రవిశాస్త్రి పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నాడు. కాగా ఐపీఎల్-2025లో గుజరాత్ టైటాన్స్తో మ్యాచ్ సందర్భంగా వైభవ్ ఫాస్టెస్ట్ సెంచరీ బాదిన విషయం తెలిసిందే.

ఈ అవార్డు గెలుచుకోవడంపై అభిషేక్ శర్మ సంతోషం వ్యక్తం చేశాడు. "ఈ ఐసీసీ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. జట్టు విజయాల్లో పాలుపంచుకున్నందుకు ఈ గుర్తింపు రావడం గర్వంగా ఉంది. కఠిన పరిస్థితుల నుంచి కూడా విజయాలు సాధించగల సత్తా ఉన్న జట్టులో నేను భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నా" అని ఐసీసీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నాడు. తనకు స్వేచ్ఛగా ఆడే అవకాశం కల్పించిన టీమ్ మేనేజ్మెంట్కు, తనకు మద్దతుగా నిలిచిన సహచరులకు అతడు ధన్యవాదాలు తెలిపాడు. ప్రస్తుతం అభిషేక్ శర్మ ఐసీసీ పురుషుల టీ20 ర్యాంకింగ్స్లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అంతేకాకుండా 931 రేటింగ్ పాయింట్లతో కెరీర్లోనే అత్యధిక రేటింగ్ సాధించి, డేవిడ్ మలన్ (919) రికార్డును కూడా బద్దలు కొట్టాడు. కాగా, ఈ నెల 29 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభం కానున్న టీ20 సిరీస్లో అభిషేక్ బరిలోకి దిగనున్నాడు. ఈ సిరీస్లో కూడా ఇదే ఫామ్ కొనసాగించి జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలని భావిస్తున్నాడు.

# టెండర్ జాప్యంపై ఐఎస్ఎల్ క్లబ్ ఆగ్రహం



గురువారం పది ఇండియన్ సూపర్ లీగ్ క్లబ్లు ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ కొత్త వాణిజ్య భాగస్వామి ఎంపికకు సంబంధించిన టెండర్ ప్రక్రియలో జాప్యాన్ని "విశ్వాస ఉల్లంఘన"గా అభివర్ణించాయి మరియు ఈ విషయంపై వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశాయి. ఆగస్టు 28న, రాజ్యాంగానికి సంబంధించిన విచారణ సందర్భంగా, మరియు నిర్వాహకులు సుప్రీంకోర్టుకు "ఏకాభిప్రాయ తీర్మానం"ను సమర్పించాయి, జాతీయ సమాఖ్య అగ్రశ్రేణి లీగ్ను నిర్వహించడానికి "వాణిజ్య భాగస్వామి ఎంపిక కోసం బహిరంగ, పోటీ మరియు పారదర్శక టెండర్ (ప్రక్రియ) నిర్వహించడానికి" అంగీకరించింది. ఆ తీర్మానంలో, అక్టోబర్ 15 నాటికి ప్రక్రియను పూర్తి చేయడానికి కూడా అంగీకరించింది, తద్వారా కొత్త లీగ్ సీజన్ డిసెంబర్లో ప్రారంభమవుతుంది. గడువు తప్పినందున, 10 క్లబ్లు - చెన్నైయిన్ ఎఫ్సి, పంజాబ్ ఎఫ్సి, హైదరాబాద్ ఎఫ్సి, బెంగళూరు గోవా ఎఫ్సి, నార్త్ఈస్ట్ యునైటెడ్, కేరళ బ్లాస్టర్స్, ఒడిశా ఎఫ్సి, జంషెడ్పూర్ %ఖీజ% మరియు ముంబై సిటీ ఎఫ్సి - ఎఐఎఫ్ఎఫ్ దాని జవాబుదారీతనం మరియు పారదర్శకత లేకపోవడంపై విమర్శించాయి. మోహన్ బగన్ సూపర్ జెయింట్, ఈస్ట్ బెంగాల్ మరియు మొహమ్మదన్ స్పోర్టింగ్కు చెందిన మూడు కోల్కతా క్లబ్లు ఈ లేఖలో పాల్గొనలేదు. "గౌరవనీయులైన సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి, ఎఐఎఫ్ఎఫ్ మరియు %ఖీుణూ% చేసిన సంయుక్త సమర్పణ ప్రకారం, లీగ్ కోసం కొత్త వాణిజ్య భాగస్వామిని నియమించడానికి 2025 అక్టోబర్ 15 నాటికి బహిరంగ మరియు పారదర్శక టెండర్ ప్రక్రియను ప్రారంభించి పూర్తి చేస్తామని స్పష్టంగా పేర్కొనబడింది" అని క్లబ్లు అధ్యక్షుడు మరియు కార్యనిర్వాహక కమిటీకి రాసిన లేఖలో తెలిపాయి. "మేము ఇంకా ప్రక్రియను ప్రారంభించలేదు, పూర్తి చేయలేదని చెప్పడం చాలా స్పష్టంగా ఉంది. నుండి కమ్యూనికేషన్ లేకపోవడం తీవ్ర నిరాశపరిచింది మరియు ఈ విషయం చుట్టూ ఉన్న నిశ్శబ్దం క్లబ్లు మరియు ఇతర వాటాదారులలో విశ్వాసాన్ని మరింత దెబ్బతీసింది." అంతేకాకుండా, ప్రస్తుత పరిస్థితి విశ్వాస ఉల్లంఘనను సూచిస్తుంది ు గత దశాబ్దంలో భారత ఫుట్బాల్ను వృత్తిపరంగా మార్చడంలో సాధించిన సమిష్టి పురోగతిని రద్దు చేసే ప్రమాదం ఉంది." సెప్టెంబర్ 2న జరిగిన ఉత్తర్వులో, మొత్తం టెండర్ ప్రక్రియను పర్యవేక్షించాలని %ూజ% తన మాజీ న్యాయమూర్తి జస్టిస్ (రిటైర్డ్) నాగేశ్వరరావును ఆదేశించింది. తదనంతరం జస్టిస్ రావు నేతృత్వంలో ముగ్గురు సభ్యుల ప్యానెల్ను ఏర్పాటు చేసింది. జాతీయ సమాఖ్య యొక్క వాణిజ్య హక్కులను మోనటైజ్ చేసే ప్రక్రియను నిర్వహించడానికి కన్సల్టింగ్ సంస్థగా ఇండియా సర్వీసెస్ %ుూా%ని ఎంపిక చేసినట్లు కూడా ప్రకటించింది. దేశంలో ఫుట్బాల్ క్యాలెండర్ సకాలంలో ప్రారంభమయ్యేలా మరియు పోటీ కొనసాగింపును కొనసాగించడానికి అక్టోబర్ 25 నుండి నవంబర్ 22 వరకు దశలవారీగా సూపర్ కప్ టోర్నమెంట్ను నిర్వహించాలని నిర్ణయించింది. టెండర్ ప్రక్రియ ఆలస్యం కావడం పట్ల 10 క్లబ్లు నిరాశ వ్యక్తం చేశాయి. "మంచి విశ్వాసంతో" సూపర్ కప్లో పాల్గొనడానికి అంగీకరించిన తర్వాత యొక్క వాణిజ్య భాగస్వామ్యం." సూపర్ కప్ అప్పటి నుండి నిర్వహించబడింది మరియు క్లబ్లు మంచి విశ్వాసంతో పాల్గొనడానికి అంగీకరించాయి, ఈ దశలో జట్లను సక్రియం చేయడం ఇప్పటికే గణనీయమైన లాజిస్టికల్ మరియు ఒప్పంద చిక్కులను కలిగి ఉంది - స్క్వాడ్లను సమీకరించడం, వేదికలను భద్రపరచడం మరియు కార్యాచరణ నిబద్ధతలను నిర్ధారించడం నుండి సిబ్బంది మరియు విక్రేతలను తిరిగి నిమగ్నం చేయడం వరకు," అని 10 క్లబ్లు తెలిపాయి." సుప్రీంకోర్టుకు సమర్పించిన దాని ప్రకారం వ్యవహరిస్తుందని మరియు లీగ్ యొక్క తక్షణ భవిష్యత్తుకు స్పష్టత తెస్తుందని నమ్ముతూ ఈ నిర్ణయాలు తీసుకోబడ్డాయి. అయితే, నేటి వరకు, టెండర్ పత్రం విడుదల కాలేదు, తదుపరి దశలపై ఎటువంటి కమ్యూనికేషన్ లేదు మరియు ప్రక్రియ ప్రస్తుతం ఎక్కడ ఉందో పారదర్శకత లేదు." టెండర్ ప్రక్రియలో అనిశ్చితి ఆర్థిక ప్రణాళిక, స్పాన్సర్షిప్ చర్చలు మరియు ఆటగాళ్ల నిబద్ధతలను నిలబెట్టుకోవడం దాదాపు



అసాధ్యంగా చేసిందని క్లబ్లు తెలిపాయి. "భారత ఫుట్బాల్ యొక్క పెద్ద పర్యావరణ వ్యవస్థకు సహకరించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి క్లబ్లు తమ సుముఖతను ప్రదర్శిస్తూనే ఉన్నాయని మేము పునరుద్ఘాటించాలనుకుంటున్నాము, కానీ ఈ సద్భావనను తేలికగా తీసుకోలేము." అనిశ్చితి ఆర్థిక ప్రణాళిక, స్పాన్సర్షిప్ చర్చలు మరియు ఆటగాళ్ల నిబద్ధతలను నిలబెట్టుకోవడం దాదాపు అసాధ్యంగా చేసింది. అందువల్ల తక్షణమే ఈ క్రింది వాటిని స్పష్టం చేయాలని మేము అభ్యర్థిస్తున్నాము: టెండర్ ప్రక్రియ యొక్క స్థితి మరియు అది ఎప్పుడు విడుదల చేయబడుతుందిబీ ఎంపిక ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రతిపాదిత కాలక్రమం." ఇటువంటి లేఖను మరోసారి రాయవలసి రావడం తీవ్ర నిరాశపరిచింది. స్పష్టత లేకపోవడం వల్ల అన్ని వాటాదారులకు క్రీడ పాలనలో జవాబుదారీతనం మరియు పారదర్శకతను కోరుకోవడం తప్ప వేరే మార్గం లేదు." %×ూా% నిర్వాహకులు మరియు యొక్క వాణిజ్య భాగస్వామి అయిన జూలై 11న జాతీయ సమాఖ్యతో మాస్టర్ రైట్స్ అగ్రిమెంట్ పునరుద్ధరణపై అనిశ్చితి కారణంగా 2025-26 సీజన్ను "నిలిపివేయబడింది", కనీసం మూడు క్లబ్లు మొదటి-జట్టు కార్యకలాపాలను పాజ్ చేయవలసి వచ్చింది లేదా ఆటగాళ్లు మరియు సిబ్బంది జీతాలను నిలిపివేయవలసి వచ్చింది.

# పాక్ అభిమానికి రోహిత్-కోహ్లీ సర్ప్రైజ్




టెస్ట్లు, టీ20ల నుంచి రిటైర్ అయిన స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వన్డే ఫార్మాట్లో మాత్రమే ఆడుతున్నారు. అక్టోబర్ 19న ప్రారంభమయ్యే ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత వన్డే జట్టులో వారిని చేర్చారు. ఇది కోహ్లీ, శర్మల చివరి డౌన్ అండర్ పర్యటన కావచ్చునని ఆస్ట్రేలియా మాజీ ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ అభిప్రాయపడ్డాడు. జియోస్టార్తో ప్రత్యేకంగా మాట్లాడుతూ వాట్సన్, "ఇది నిజంగా రోహిత్, విరాట్ల చివరి డౌన్ అండర్ పర్యటన కావచ్చు, మరియు ఆస్ట్రేలియన్ క్రికెట్ను ఇష్టపడే ప్రజలు వారిని ఎంతగా ఆరాధిస్తారో చూపిస్తారని నేను నిజంగా నమ్ముతున్నాను. విరాట్ గత కొన్ని సంవత్సరాలుగా ఆస్ట్రేలియాకు అతిపెద్ద శత్రువులలో ఒకడు అనడంలో సందేహం లేదు." "అతను ఎల్లప్పుడూ ఆసీస్పై ప్రదర్శన ఇస్తాడు మరియు దానిని ఎలా తిరిగి ఇవ్వాలో కూడా తెలుసు. కానీ ఆస్ట్రేలియన్ ప్రజలు అతను ఎంత గొప్పవాడో నిజంగా అభినందిస్తారు. విరాట్ మరియు రోహిత్ ఇద్దరూ ఎంత గొప్పవారనే దానిపై అభిమానులు తమ ప్రేమ, మద్దతు మరియు ప్రశంసలను చూపించకపోతే నేను ఆశ్చర్యపోతాను. రోహిత్ ఒక నాయకుడు మరియు ప్రదర్శనకారుడు. ఆస్ట్రేలియన్ ప్రజలు ఎల్లప్పుడూ అత్యుత్తమమైన వారిని గౌరవించారు, మరియు ఈ ఇద్దరూ ఖచ్చితంగా అంతే" అని 190 లు ఆడిన వాట్సన్ ఒక మీడియా ప్రకటనలో పేర్కొన్నట్లు ఉటంకించబడింది. భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్పై కూడా వాట్సన్ ప్రశంసలు కురిపించాడు. "2025లో భారత జట్టు అజేయంగా ఉంది, మరియు అది రెండు విషయాలపై ఆధారపడి ఉంటుంది: భారత క్రికెట్ నుండి ఉద్భవిస్తున్న అద్భుతమైన ప్రతిభ మరియు గౌతమ్ గంభీర్ నాయకత్వం. గౌతమ్ గంభీర్ ఆ ఆటగాళ్లను తప్పులు చేయడం గురించి చింతించకుండా స్వేచ్ఛగా ఉండటానికి అనుమతించాడు. వారు ఇప్పుడు ఆడుతున్న క్రికెట్ బ్రాండ్ను మీరు చూడవచ్చుబీ ఇది నిర్భయంగా మరియు వ్యక్తీకరణగా ఉంటుంది, వారి పూర్తి సామర్థ్యాన్ని అన్లాక్ చేస్తుంది. ఈ సంవత్సరం వారు ఇంత ఆధిపత్యం చెలాయించడంలో ఆశ్చర్యం లేదు. "ఆ అజేయ రికార్డును ఆస్ట్రేలియా బద్దలు కొట్టగలదని నేను అనుకుంటున్నానా? అవును, కానీ భారతదేశం అద్భుతంగా ఆడుతోంది కాబట్టి వారు తమ అత్యుత్తమ ప్రదర్శన చేయాలి. ఇది చూడటానికి గొప్ప సిరీస్ అవుతుంది" అని అతను వ్యంగ్యంగా అన్నాడు. అయితే, ముంబైకర్ శర్మ మరియు కోహ్లీ గ్రౌండ్ రన్నింగ్ చేయడం సవాలుతో కూడుకున్నదని అతను భావిస్తున్నాడు. "రోహిత్ మరియు విరాట్ ప్రస్తుతం %×జజ% ర్యాంకింగ్స్లో టాప్ ఐదు %ూణ×% బ్యాటర్లలో ఉన్నారు, కానీ ఇప్పుడు వారు ఒకే ఫార్మాట్లో ఆడుతున్నారు కాబట్టి, గ్రౌండ్ రన్నింగ్ చేయడం వారికి సవాలుతో కూడుకున్నది. ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లను ఎదుర్కోవడానికి సరైన సన్నాహక లయను కనుగొనడానికి కొంచెం సమయం పట్టవచ్చు. కానీ ఈ ఇద్దరు వన్డే బ్యాటర్లు పొందేంత మంచివారు. సరైన ఫార్ములాను కనుగొని వారి ఉత్తమ స్థాయికి తిరిగి రావడానికి వారికి ఎక్కువ సమయం పట్టదుబీ వారి తరగతి మరియు స్థిరత్వం ఎవరికీ తీసిపోదు.' అని తన ఆనందాన్ని పంచుకున్నాడు. దాదాపు ఏడు నెలల సుదీర్ఘ విరామం తర్వాత రోహిత్, కోహ్లీ తిరిగి భారత జట్టులోకి వచ్చారు. ఆస్ట్రేలియాతో ఈ నెల 19న పెర్త్లోని ఆప్టస్ స్టేడియంలో తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్లు జరగనున్నాయి. సీనియర్లు జట్టులో ఉన్నప్పటికీ, యువ ఆటగాడు శుభ్మన్ గిల్ కెప్టెన్గా వ్యవహరించనుండటం ఈ సిరీస్కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 23న అడిలైడ్లో, 25న సిడ్నీలో మిగిలిన రెండు వన్డేలు జరుగుతాయి.'

# ఎల్ఎస్జి స్ట్రాటజిక్ అడ్వైజర్గా విలియమ్సన్



సన్రైజర్స్ హైదరాబాద్ మాజీ కెప్టెన్, న్యూజిలాండ్ స్టార్ ఆటగాడు కేన్ విలియమ్సన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సరికొత్త బాధ్యతలు చేపట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) ఫ్రాంచైజీకి అతడు స్ట్రాటజిక్ అడ్వైజర్గా నియమితుడయ్యాడు. గత సీజన్ (2025) వరకు జట్టు మెంటార్గా ఉన్న భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ స్థానంలో విలియమ్సన్ ఈ పదవిని అందుకోనున్నాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ యాజమాన్యం గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈ నియామకంపై ఆర్పీఎస్జీ గ్రూప్ ఛైర్మన్ గోయెంకా 'ఎక్స్' వేదికగా స్పందించారు. "సూపర్ జెయింట్స్ కుటుంబంలోకి కేన్కు స్వాగతం. ఆటపై ఆయనకున్న లోతైన అవగాహన, వ్యూహాత్మక నైపుణ్యం, ఆటగాళ్లను ఉత్తేజపరిచే సామర్థ్యం మా జట్టుకు ఎంతో విలువైంది" అని పేర్కొన్నారు. విలియమ్సన్ ఇప్పటికే ఎస్ఏ20 లీగ్లో లక్నో సిస్టర్ ఫ్రాంచైజీ అయిన డర్బన్ సూపర్ జెయింట్స్కు ప్రాతినిధ్యం వహించడం గమనార్హం. గత రెండు సీజన్లుగా పేలవ ప్రదర్శనతో సతమతమవుతున్న లక్నో జట్టు, తమ కోచింగ్ బృందంలో కీలక మార్పులు చేస్తోంది. ఇందులో భాగంగానే కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మాజీ స్పిన్ కోచ్ కార్ల్ క్రోను కూడా తమ బృందంలోకి తీసుకుంది. సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి వంటి స్పిన్నర్లను ప్రమాదకర బౌలర్లుగా తీర్చిదిద్దడంలో కార్ల్ క్రో కీలక పాత్ర పోషించారు. హెడ్ కోచ్గా జస్టిన్ లాంగర్ కొనసాగుతారని, బౌలింగ్ కోచ్గా భరత్ అరుణ్ ఇప్పటికే జట్టుతో ఉన్నారని ఫ్రాంచైజీ వర్గాలు తెలిపాయి. రిషబ్ పంత్ నాయకత్వంలోని లక్నో జట్టు 2024, 2025 ఐపీఎల్ సీజన్లలో వరుసగా ఏడో స్థానంలో నిలిచింది. అంతకుముందు 2022, 2023 సీజన్లలో మూడో స్థానంలో నిలిచి ప్లేఆఫ్స్కు అర్హత సాధించినప్పటికీ, ఆ తర్వాత ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఈ నేపథ్యంలో వచ్చే ఐపీఎల్ 2026 వేలానికి పటిష్టమైన వ్యూహాలతో సిద్ధమయ్యేందుకు యాజమాన్యం ఈ మార్పులకు శ్రీకారం చుట్టింది. ఐపీఎల్లో 79 మ్యాచ్లు ఆడిన విలియమ్సన్, సన్రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించి 2128 పరుగులు చేశాడు. 2018 సీజన్లో ఆరెంజ్ క్యాప్ విజేతగా నిలిచాడు.

# బంగ్లాదేశ్పై ఆసీస్ బౌలర్ల ఆధిపత్యం



మహిళల వన్డే ప్రపంచకప్లో ఇవాళ (అక్టోబర్ 16) ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. వైజాగ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ స్వల్ప స్కోర్కే పరిమితమైంది. పటిష్టమైన ఆస్ట్రేలియా బౌలింగ్ ధాటికి నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 198 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆసీస్ బౌలర్ల అనుభవం ముందు బంగ్లా బ్యాటర్లు తేలిపోయారు. మిడిలార్డర్ బ్యాటర్ శోభన మోస్తరి (66 నాటౌట్), ఓపెనర్ రుబ్యా హైదర్ (44) మాత్రం కాస్త ప్రతిఘటించారు. మిగతా 9 మందిలో షర్మిన్ అక్తర్ (19), కెప్టెన్ నిగార్ సుల్తానా (12) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. ఫర్జానా హాక్ (8), షోర్నా అక్తర్ (7), రితూ మోనీ (2), ఫహీమా ఖాతూన్ (4), రబేయా ఖాన్ (6), నిషిత అక్తర్ (1) సింగిల్ డిజిట్ స్కోర్లకు పరిమితమయ్యారు. ఆసీస్ బౌలర్లలో అలానా కింగ్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. తన కోటా 10 ఓవర్లలో కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు తీసింది. ఇందులో 4 మెయిడిన్లు ఉండటం విశేషం. మిగతా బౌలర్లలో ఆష్లే గార్డ్నర్, అన్నాబెల్ సదర్ల్యాండ్, జార్జియా వేర్హామ్ కూడా తలో 2 వికెట్లు తీశారు. మెగాన్ షట్కు ఓ వికెట్ దక్కింది. ప్రస్తుత ప్రపంచకప్లో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన ఆసీస్ ఇప్పటివరకు ఆడిన మ్యాచ్లో ఒక్క ఓటమి కూడా లేకుండా పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఇంగ్లండ్, సౌతాఫ్రికా, భారత్ ఒకటి, మూడు, నాలుగో స్థానాల్లో ఉన్నాయి. న్యూజిలాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్ వరుసగా ఐదు నుంచి ఎనిమిది స్థానాల్లో ఉన్నాయి.

# సుల్తాన్ కప్లో భారత్కు తొలి ఓటమి



మలేసియాలో జరుగుతున్న సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్లో భారత జూనియర్ పురుషుల హాకీ జట్టుకు తొలి పరాజయం ఎదురైంది. నిన్న (అక్టోబర్ 15) ఆస్ట్రేలియాతో జరిగిన పూల్ మ్యాచ్లో భారత్ 2-4 తేడాతో ఓటమి పాలైంది. భారత్ తరఫున కెప్టెన్ రోహిత్ (22వ నిమిషం), అర్ష్దీప్ సింగ్ (60వ నిమిషం) గోల్స్ సాధించగా.. ఆస్ట్రేలియా తరఫున ఆస్కార్ స్ప్రాల్ (39, 42), ఆండ్రూ ప్యాట్రిక్ (40) మరియు కెప్టెన్ డిలన్ డౌనీ (51) గోల్స్ చేశారు. ఈ మ్యాచ్ తొలి క్వార్టర్లో భారత్ అద్భుతంగా ఆడింది. ఆదిలోనే గోల్ కీపర్ ప్రిన్స్ దీప్ సింగ్ చాకచక్యంగా వ్యవహరించి గోల్ను సేవ్ చేశాడు. 17వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్ను అన్మోల్ ఎక్కా గోల్గా మలచలేకపోయాడు. 22వ నిమిషంలో కెప్టెన్ రోహిత్ మ్యాచ్ తొలి గోల్ చేసి భారత్కు ఆధిక్యం అందించాడు. 25వ నిమిషంలో అమీర్ అలీ సోలో రన్తో గోల్కి ప్రయత్నించగా.. ఆస్ట్రేలియా గోల్కీపర్ అద్భుతంగా అడ్డుకున్నాడు. ఆతర్వాత కొద్ది నిమిషాలకే మ్యాచ్ భారత్వైపు నుంచి ఆస్ట్రేలియావైపు మళ్లింది. 39 నుంచి 42 నిమిషాల్లోపు ఆస్ట్రేలియా వరుసగా మూడు గోల్స్ చేసి మ్యాచ్పై పట్టు సాధించింది. ఆఖరి నిమిషంలో (60) అర్షదీప్ సింగ్ అద్భుతమైన డిఫ్లెక్షన్తో గోల్ చేసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. రేపు జరుగబోయే మ్యాచ్లో భారత్ ఆతిథ్య మలేసియాతో తలపడనుంది. ఈ మ్యాచ్ ఫలితంపై భారత సెమీస్ బెర్త్ అవకాశాలు ఆధారపడి ఉంటాయి. ప్రస్తుతం భారత్ 4 మ్యాచ్లో 2 విజయాలు, ఓ డ్రా, ఓ ఓటమితో 7 పాయింట్లు కలిగి ఉండి పట్టికలో రెండో స్థానంలో ఉంది.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
17 అక్టోబర్ 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా



# 'డ్యూడ్' చాలా కొత్తగా, ఎంగేజింగ్‌గా ఉంటుంది బ్యూటిఫుల్ ఎమోషన్స్ ఉంటాయి

లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మొన్న ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ 10 ఏళ్లలో ఇలాంటి సినిమా చేయాలనేది మా డ్రీమ్ అన్నారు. ఈ సినిమాలో ఉన్న అంత స్పెషల్ ఏమిటి?**

ఇలాంటి సినిమా రాలేదు అనే ఉద్దేశంతో చెప్పడం కాదు. అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయంలో ప్రాసెస్ అంతా చాలా హ్యాపీగా జరిగిన సినిమా ఇది. అదే సమయంలో ప్రాఫిటబుల్ వెంచర్. సినిమా బడ్జెట్లో జరిగింది. ప్రాసెస్ జరుగుతున్నప్పుడు ఏ కంటెంట్ చూసిన అద్భుతంగా ఉండేది. తెలుగులో కూడా మేము అనుకున్న సమయంలో అనుకున్న బడ్జెట్ తో తీసిన సినిమాలు ఉన్నాయి. మత్తు వదలరా, చిత్రలహరి, గ్యాంగ్ లీడర్ సినిమాలు అనుకున్న సమయంలోనే అయ్యాయి.



**ఈ సినిమా ఎలా ఉండిపోతుంది?**

ఇది డిఫరెంట్ లవ్ స్టోరీ. చాలా కొత్త కథలాగా అనిపిస్తుంది. చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. బ్యూటిఫుల్ మూమెంట్స్ ఉంటాయి. అలాగే ఎమోషనల్ మూమెంట్స్ కూడా ఉంటాయి. మనం సెకండ్ హాఫ్ గెస్ చేస్తుంటాం. కానీ ఈ సినిమా గెస్సింగ్ కి భిన్నంగా వుంటుంది. మంచి క్వాలిటీ సినిమా చూసిన ఫీలింగ్ ఉంటుంది. డైరెక్టర్‌గారు చెప్పిన కథకంటే 20% అడ్వాన్స్ చేసి తీశారు. సాంగ్స్ బాగా వైరల్ అయ్యాయి. ఈ సినిమా అందరికీ కరెక్ట్ అవుతుందని కాన్ఫిడెన్స్ ఉంది.

**లాస్ట్ 20 మినిట్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుందని వినిపిస్తుంది. అది తమిళనాడుకి బాగా కనెక్ట్ అవుతుందని అంటున్నారు?**

కథ ఎంత కావాలో అంతే మోతాదులో ఇందులో ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. సినిమా అందరికీ నచ్చుతుంది అందరూ ఇష్టపడతారు. డ్యూడ్ ఈ కథకు యాప్ట్ టైటిల్. తమిళ్‌తో సమానంగా తెలుగులో ఈ సినిమా ఆడుతుందని నమ్మకం ఉంది. ఇది మన ఎమోషన్స్ కి తగ్గట్టుగా ఉండే సినిమా.

**తెలుగు, తమిళ్ బిజినెస్ ని కంపేర్ చేసుకుంటే ఎలా ఉంది?**

థియేట్రికల్‌గా తమిళ్లో ఎక్కువ ఉంది. ప్రదీప్ గత చిత్రం తమిళనాడులో దాదాపుగా 31 కోట్లు చేసింది షేర్ చేసింది. ఇప్పుడు దివాళి సీజన్ కూడా యాడ్ అయ్యింది. అంతే రేంజ్ టాక్ వస్తే అంతకంటే మంచి షేర్ కలక్ట్ చేస్తుంది. తమిళ్లో ఏజీఎస్ ద్వారా మేము సొంతగా రిలీజ్ చేస్తున్నాము.

**మీరు హిందీలో జాట్ సినిమా తీశారు.. అది తెలుగులో ఎందుకు ప్రమోట్ చేయలేదు?**

తెలుగు ప్రమోషన్స్‌కి సమయం కుదరలేదు. హిందీలో సినిమానే చాలా అద్భుతంగా ప్రమోట్ చేశారు. మా డైరెక్టర్‌గారు హీరో చాలా కష్టపడే చేశారు. తెలుగులో చేయడానికి సమయం దొరకలేదు. అది మాకు మంచి వెంచర్. పార్ట్ 2 కూడా వుంటుంది.

**తమిళ్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు కదా.. కథల ఎంపిక ఎలా చేస్తున్నారు?**

డీవోపీ నికేత్‌గారు ఈ కథ మా దగ్గరికి తీసుకు వచ్చారు. మాకు కూడా చాలా నచ్చింది. తమిళనాడులో మాకు మంచి ఆఫీసు ఉంది. ఇప్పుడు ఒక కథ విన్నాము. అందరూ కొత్తవాళ్లతో ఆ సినిమా చేస్తున్నాం.

# యూనిక్ అండ్ డిఫరెంట్ కాన్సెప్ట్ 'గోపి గాళ్ల గోవా ట్రిప్'

రాస్తా ఫిల్మ్స్, ఔరాఉలిస్ ఆర్ట్స్, అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్, అవంతి సినిమా సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'గోపి గాళ్ల గోవా ట్రిప్'. ఈ మూవీలో అజిత్ మోహన్, రాజు శివరాత్రి, క్యాంప్ శశి, సాయి కుమార్, పవోన్ రమేష్, మోనిక బుసం వంటి వారు నటించారు. సాయి కుమార్, సీతా రామరాజు, రమణారెడ్డి నిర్మించిన ఈ సినిమాను రోహిత్ అండ్ శశి తెరకెక్కించారు. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను మంగళవారం నాడు నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి సాయి రాజేష్, వెంకటేష్ మహా, రూపక్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ట్రైలర్ లాంఛ్ చేసిన అనంతరం నిర్వహించిన ఈవెంట్‌లో.. సాయి రాజేష్ మాట్లాడుతూ .. 'రోహిత్, శశి చాలా మంచి ఫిల్మ్ మేకర్స్. వాళ్లు సినిమాను తీసిన తీరు చూసి నాకు మైండ్ బ్లాక్ అవుతూ ఉంటుంది. ఈ చిత్రానికి ఎలాంటి సహాయమైనా సరే చేసేందుకు నేను ముందుంటాను. ఇలాంటి మూవీని మీడియా కచ్చితంగా సపోర్ట్ చేయాలి. ఇలాంటి యూనిక్ కాన్సెప్ట్ చిత్రాలను అందరూ ఎంకరేజ్ చేయాలి. ఎప్పటికైనా సరే రోహిత్ అండ్ శశి పేరు చాలా గట్టిగా వినిపిస్తుంది' అని అన్నారు. నిర్మాత సాయి కుమార్ మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన దర్శకులు సాయి రాజేష్, వెంకటేష్ మహా, రూపక్‌లకు థాంక్స్. రోహిత్, శశి మేకింగ్, స్టోరీ టెల్లింగ్ నచ్చి ఈ మూవీని నిర్మించేందుకు ముందుకు వచ్చాను. ఇదొక మంచి అనుభూతినిచ్చే చిత్రం అవుతుంది. ఈ మూవీని చూస్తే గోవాకి వెళ్లి వచ్చినట్టుగా ఉంటుంది. తెలుగు వాళ్లకి ఇదొక కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే చిత్రం అవుతుంది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుంది. మా చిత్రానికి అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# "ప్రభుత్వ సారాయి దుకాణం" పై కంప్లైంట్

జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది రచనా దర్శకత్వంలో ఎస్వీఎస్ ప్రొడక్షన్స్ శ్రీనిధి సినిమాస్ బ్యానర్ పై దైవ నరేష్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మాతలుగా ప్రేక్షకులు ముందుకు రారన్న చిత్రం ప్రభుత్వ సారాయి దుకాణం. ఇటీవల ఈ చిత్ర టీసర్ విడుదల కావడం జరిగింది. అయితే ఆ టీజర్ లోని డైలాగులు కొంత అసభ్యకరంగా ఉన్నాయంటూ చర్చలు వినిపించాయి. అలాగే ఈ చిత్ర టీచర్ లో తెలంగాణ యాసను దుర్వినియోగం చేస్తూ ఆడవారిని అవమానిస్తూ డైలాగులు ఉన్నాయంటూ నేడు




కొంతమంది మహిళలు స్పందించడం జరిగింది. తెలుగు ఫిలిమ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి దామోదర ప్రసాద్ గారిని కలిసి మహిళా సమైక్య ప్రతినిధులు కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సమైక్య ప్రతినిధి దీపా దేవి మాట్లాడుతూ... "ప్రభుత్వ సారాయి దుకాణం అనే చిత్ర టీజర్ లో మహిళలను కించపరుస్తూ డైలాగులు ఉన్నాయి. తెలంగాణలోని మహిళలు ఎంత నీచంగా మాట్లాడుతారా? అంతేకాక ఆడవారితో కూడా అటువంటి బూతులతో కూడిన డైలాగులు చెప్పించారు. భవిష్యత్తును ఎటు తీసుకువెళ్దాం అనుకుంటున్నారు? తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాన్ని ఏం చేద్దాం అనుకుంటున్నారు? ఈ చిత్రం విడుదలయితే మేము ఊరుకోము, ఖబర్దార్. దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత ఇటువంటి చిత్రాలు తీయడం అనేది చాలా తప్పు. మహిళలు మీకు అలా కనిపిస్తున్నారా? రాజకీయాలలోని మహిళల గురించి మీరు ఏమనుకుంటున్నారు? ఈ సినిమాను విడుదల కానివ్వము. అవసరమైతే సంసార్ బోర్డును ముట్టడిస్తాం" అన్నారు.

# 'మన శంకరవర ప్రసాద్ గారు' సెట్స్‌లో తిలక్ వర్మను సత్కరించారు




మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రెస్టీజీయస్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ 'సంబరాల యేటిగట్టు' నుంచి గ్లింప్స్ రిలీజ్ చేశారు. అసుర ఆగమన అంటూ రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ చూస్తే అందరూ ఆశ్చర్యపోవాల్సిందే. దాదాపు 125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ ప్రాజెక్ట్ సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా చిత్రంగా మారనుంది. ఈ మూవీ వరల్డ్‌ని పరిచయం చేసేందుకు తేజ్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ మాత్రం ఇప్పుడు అంతటా హాట్ టాపిక్‌గా మారింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ మీద ఈ మూవీని కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు నిర్మించారు. రోహిత్ కె.పి దర్శకత్వం వహించిన ఈ ప్రాజెక్ట్ గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. 'అసుర సంధ్య వేళ మొదలైంది' అంటూ తేజ్ చివర్లో చెప్పిన డైలాగ్, అంతకు ముందు చూపించిన విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్ నెవ్వర్ బిఫోర్ అనేలా ఉన్నాయి. ఇక తేజ్ ఈ మూవీ కోసం ఎంత కష్టపడ్డాడు.. ఎంతలా తన శరీరాకృతిని మార్చుకున్నాడు.. అందుకోసం ఎంత కష్టపడ్డాడు అన్న విషయాలు అర్థం అవుతున్నాయి. కండలు తిరిగిన ఆ దేహాన్ని చూస్తుంటే సాయి దుర్గ తేజ్ ఎంతలా శ్రమించాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'సంబరాల ఏటి గట్టు' మూవీలో ఓ యోధుడిలా కనిపించేందుకు తేజ్ వ్యాయామం, కఠినమైన డైట్ అంటూ చాలా కష్టపడుతున్నారు. 'అసుర ఆగమనం' అంటూ ఒక్క గ్లింప్స్‌తోనే నేషనల్ వైడ్‌గా మంటలు పుట్టించేశారు. పాన్ ఇండియా స్టాండర్డ్స్‌కి తగ్గట్టుగా విజువల్స్, బీజీఎం, యాక్షన్ సీక్వెన్స్ కనిపిస్తున్నాయి. ఈ మూవీని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దేందుకు టీం శ్రమిస్తోంది. సినిమాటోగ్రాఫర్ వెట్రివేల్ పళనిసామి కెమెరా పనితనం గురించి గ్లింప్స్ చెబుతోంది. యాక్షన్ కొరియోగ్రఫీ మరింత ప్రత్యేక ఆకర్షణీయంగా మారనుందనిపిస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ బీజీఎం అయితే గూస్ బంప్స్‌లా ఉంది.

# ఎమోషనల్ వార్, సైకలాజికల్ వైలెన్స్ ని జనరేట్ చేసే 'తెలుసు కదా'

విరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. చాలా బాధగా ఉంది. ఒక ఏడాదిగా చాలా రాడికల్



అండ్ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాను. ఒక వింత మనిషి బుర్రలో బతుకుతున్నాను. ఎల్లుండి సినిమా రిలీజ్ కాబోతుంది. వరుణ్ అనే క్యారెక్టర్ కి గుడ్ బై చెప్పేయాలి. నేను ఎందుకు ఆ క్యారెక్టర్ గురించి అంత పర్టికులర్‌గా చెప్తున్నాను అంటే సినిమా చూస్తున్నప్పుడు మీకు అర్థం అవుతుంది. వెరీ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. అందుకే లాస్ట్ టైం వరుణ్ లాగా ఉందామనుకుంటున్నాను. అందుకే తన దగ్గరికి వెళ్లి తన షర్ట్ కూడా తీసుకొచ్చాను. వరుణ్ నాకు రెండు కండిషన్స్ పెట్టాడు. ఇక్కడున్న ఆడపిల్లలు అందరితో మాట్లాడమన్నాడు. అమ్మాయిలతోనే సృష్టి మొదలైంది. మేము మీ ముందు చాలా నిమిత్త మాత్రులం. మేము ఏదైనా చిన్న తప్పు చేసినా మీరు పెద్దమనసు చేసి క్షమించేయాలి. మీరు గొప్ప మేము గొప్ప అని డిస్కషన్ లేదు. మీరే గొప్ప. మీ వల్ల మేము గొప్ప. ఇప్పుడు బాయ్స్‌తో మాట్లాడదాం. ఎప్పుడైనా ఒక అమ్మాయి మీ మనసు విరగ్గొట్టి వెళ్లిపోతే వెళ్లిపోనివ్వండి. లేదు అలా కాదు ఆమె వెంట పడితే మాత్రం మీ మీద మీకున్న మర్యాద పోతుంది. అబ్బాయిలకి సెల్ఫ్ రెస్పెక్ట్ ఎవరెస్టులో ఉండాలి. మనసు విరుగుతుంది, బాధేస్తుంది. రానివ్వండి. అసలు కథ అక్కడే మొదలవుతుంది. అప్పుడు వరుణ్ లాంటివాడు మీ నుంచి బయటకు వస్తాడు. మన ఎమోషన్స్ మన కంట్రోల్‌లో ఉండాలని అర్థమవుతుంది. పవర్ కంట్రోల్ మనసులో మెయింటైన్ అవ్వాలి. ఇంకేమైనా డౌట్లు మిగిలిపోయి ఉంటే అక్టోబర్ 17న థియేటర్స్‌కి వచ్చి తెలుసు కదా సినిమా చూడండి. ఈ సినిమాలో వరుణ్ అనే క్యారెక్టర్ ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్, సైకలాజికల్ వైలెన్స్ ని జనరేట్ చేస్తాడు. అది నా ప్రామిస్ .బెర్ముడా ట్రయాంగిల్ మీద నుంచి షిప్ వెళ్లిన ఎయిర్ క్రాఫ్ట్ వెళ్ళినా దానిలోకి లాగేసుకుంటుంది.

# 'డ్యూడ్' మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ - హీరో ప్రదీప్ రంగనాథన్

లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి.



ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. హైదరాబాదు నాకు ఇంకో ఫ్యామిలీ. నా సినిమాలన్నీ గొప్పగా ఆదరించారు. మీ అభిమానానికి కృతజ్ఞతలు. మీ కుటుంబంలో ఒకరిగా చూసినందుకు చాలా థాంక్స్. లవ్ టుడే, డ్రాగన్ మీకు నచ్చినట్లయితే ఖచ్చితంగా డ్యూడ్ కూడా నచ్చుతుంది. అదిరిపోయే సినిమా ఇది. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మైత్రి మూవీ మేకర్స్‌కి థాంక్యూ. నాకు తెలుగులో ఇంకా ఎక్కువగా కనెక్ట్ అవ్వాలని ఉంటుంది. ఇది నాకు మంచి అవకాశం. మైత్రి మూవీ మేకర్స్ చాలా అద్భుతంగా పే చేస్తారు. ఈ సినిమా కోసం చాలా మంచి పేమెంట్స్ తీసుకున్నాను.(నవ్వుతూ)డైరెక్టర్ కీర్తికి థాంక్యూ. చాలా మంచి సినిమా తీశాడు. సినిమా చూసిన తర్వాత అతను ఎంత పెద్ద డైరెక్టర్ అవుతారో మీరే చెప్తారు. సాయి చాలా పెద్ద కంపోజర్ అవుతాడు. ఇప్పటికే తనకి చాలా మంది అభిమానులు ఏర్పడ్డారు. మమితకి థాంక్యూ. తను అద్భుతమైన ఎనర్జీతో పెర్ఫాం చేశాడు. ఇక్కడికి వచ్చిన డైరెక్టర్స్ అందరికి థాంక్యూ. నికేత్ బొమ్మకి థాంక్యూ. డ్యూడ్ అక్టోబర్ 17న రిలీజ్ అవుతుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. తెలుగు ఆడియన్స్.. ఐ లవ్ యు ఫరెవర్. డైరెక్టర్ హను రాఘవపూడి మాట్లాడుతూ.. మైత్రి మూవీ మేకర్స్ లో కీర్తి సినిమా చేయడం తన అదృష్టంగా భావిస్తున్నాను. తనకి చాలా మంచి బ్లెస్సింగ్స్ ఉన్నాయి. ఇందులో బూమ్ బూమ్ సాంగ్ మంచి వైబ్

# జటాధర నుంచి ఫుల్ ఫన్ డ్యాన్స్

నవదళపతి సుధీర్ బాబు మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ యాక్షన్ మూవీ జటాధర నుంచి ప్రమోషనల్ సాంగ్ "ట్రెండ్ సెట్ చెయ్ " రిలీజ్ అయింది. ఇన్స్టంట్ గా ఈ సాంగ్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా



మారింది. ఎంటర్‌టైనింగ్ బీట్స్, కలర్ఫుల్ విజువల్స్, సుధీర్ బాబు ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో పాట మంచి వైబ్ క్రియేట్ చేస్తోంది. రీస్ జైన్ సామ్ కంపోజ్ చేసిన ఈ సాంగ్ యూత్‌ఫుల్ ఎనర్జీతో అదిరిపోయింది. లిరిసిస్ట్ శ్రీమణి తెలుగుతో ఇంగ్లీష్ మిక్స్ చేస్తూ, ఆకట్టుకునే వర్డ్ ప్లేతో సాంగ్‌ను ట్రెండీగా రాశారు. జితేందర్ ,రజీవ్ రాజ్ వోకల్స్‌తో పాటకు మరింత ఎనర్జీ ఇచ్చారు. స్టైలిష్ పబ్ సెట్‌లో తెరకెక్కిన వీడియోలో సుధీర్ బాబు, శ్రేయా శర్మతో కలసి స్టైలిష్ మూవ్స్ చూపిస్తూ అదరగొట్టారు. స్మార్ట్ కొరియోగ్రఫీ, కూల్ వైబ్‌తో ట్రెండ్ సెట్ చెయ్య నిజంగానే టైటిల్‌కి తగ్గట్టే కొత్త ట్రెండ్ సెట్ చేసింది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా నిర్మిస్తున్న ఈ మిథాలజికల్ స్పెక్టాకిల్‌లో బాలీవుడ్ స్టార్ సోనాక్షి సిన్హా తొలిసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# "కె-ర్యాంప్" టీజర్, ట్రైలర్ తో డీజే మిక్స్

తన సినిమాలను ప్రేక్షకులకు రీచ్ చేసేందుకు సాధ్యమైనంత కొత్తగా ప్రయత్నిస్తుంటారు యంగ్ హీరో కిరణ్ అబ్బవరం. ఆయన తన లేటెస్ట్ మూవీ "కె-ర్యాంప్"పై కూడా ఆడియెన్స్ లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు.




గతంలో తన సినిమా "ఎస్ఆర్ కల్యాణమండపం"కు డీజే మిక్స్ చేసి ఆ కంటెంట్ ను వైరల్ చేశారు. ఇప్పుడు "కె-ర్యాంప్" టీజర్, ట్రైలర్ తో డీజే మిక్స్ చేసి యూత్ ఆడియెన్స్ ను అట్రాక్ట్ చేస్తున్నారు. ఈ డీజే మిక్స్ "కె-ర్యాంప్" మీద ఒక వైబ్ క్రియేట్ చేస్తోంది. టీజర్, ట్రైలర్ లో పేలిన డైలాగ్స్ అన్నీ ఈ డీజే మిక్స్ లో యాడ్ చేయడం కొత్త ఫీల్ కలిగిస్తోంది. "కె-ర్యాంప్" సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. "కె-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, **TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**